# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 01-03-2024 | సంపుటి: 16 సంచిక: 345 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నిధుల సమస్యలపై ఫైనాన్స్ కమిషన్‌కు వెళ్లాలి

**ప్రత్యేక దేశం అంటూ విభజన చేస్తారా**

**ఎంపి సురేశ్ తీరుపై మండిపడ్డ నిర్మలాసీతారామన్**



బెంగళూరు,ఫిబ్రవరి29: దేశ విభజన వ్యాఖ్యలు చేసిన కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ ఎంపీ డీకే సురేశ్‌పై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

మిగతా 2లో..

## ఇద్దరు పిల్లల నిబంధన సబబే

**ప్రభుత్వ నియామకాల్లో సుప్రీం కీలక తీర్పు**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి29: ప్రభుత్వ ఉద్యోగాల కోసం రాజస్థాన్ ప్రభుత్వం విధించిన ఇద్దరు పిల్లల అర్హత ప్రమాణాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ఇందులో ఎలాంటి వివక్షతగాని రాజ్యాంగాన్ని

మిగతా 2లో..





మోడీ సర్కార్‌కి గ్యారెంటీ

స్టార్టప్‌ల ద్వారా శ్రేయస్సును నిర్ధారించడం

భారతదేశం ప్రపంచంలోని 3వ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ

మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి

హమారా సంకల్ప్ వికసిత భారత్


# ధరణి ధరఖాస్తులకు మోక్షం..!

**మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం**

**నేటినుంచి 9వరకు ధరణిపై రాష్ట్రవ్యాప్త సదస్సులు**




హైదరాబాద్,ఫిబ్రవరి29: తెలంగాణలో ధరణి పోర్టల్ లో సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం గురువారం మార్గదర్శాలు జారీ చేసింది. ఈ మేరకు తహశీల్దార్, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు,సీసీఎల్ఏ అధికారులను బదలాయించింది. అయితే ఏ స్థాయి వారికి ఎలాంటి మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయంచింది. మార్చి ఒకటి నుంచి మార్చి 9 వరకు ధరణి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో..



# తెలంగాణలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్

## ప్రకటనను విడుదలచేసిన సిఎం రేవంత్ రెడ్డి

## 11వేల 62 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు

## మార్చి 4నుంచి ఎప్రిల్ 2వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్,ఫిబ్రవరి29: నిరుద్యోగులకు తీపి కబురు అందింది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న వారికి తెలంగాణలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. డీఎస్సీ నోటిఫికేషన్ ను సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో విడుదల చేశారు. 11వేల 62 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో స్కూల్ అసిస్టెంట్ 2,629, భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీలు 796 పోస్టులు ఉన్నాయి. గతంలో అప్లై చేసుకున్న

మిగతా 12లో..

**రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలయింది. మొత్తం 11,062 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. వీటిల్లో గత ప్రభుత్వం జారీ చేసిన 5,089 పోస్టులు కూడా ఉన్నాయి. ఈ పోస్టులకు అదనంగా 4,957 టీచర్ పోస్టులు, మరో 1, 016 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు కలిపి మొత్తం 11, 062 పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేసింది. మొత్తం పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్ 2,629 పోస్టులు, భాషా పండితులు 727 పోస్టులు, పీఈటీలు 182 పోస్టులు, ఎస్జీటీలు 6,508 పోస్టులు, స్పెషల్ కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220 పోస్టులు, ఎస్జీటీలు 796 పోస్టులు ఉన్నాయి.**

# 300 యూనిట్ల ఉచిత విద్యుత్

**అన్నదాతలకు ఎరువుల రాయితీ**

**ఐదు రకాల ఎరువులపై రూ.24,420 కోట్ల రాయితీ**

**కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి29: సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆయా వర్గాలకు తాయిలాలు ప్రకటించింది. కోటి కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే సోలార్ పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేబినెట్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే అన్నదాతలకు కూడా శుభవార్త తెలిపింది. ఎరువుల రాయితీకి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024 ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల రాయితీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఐదు రకాల ఎరువులపై రూ.24,420 కోట్ల రాయితీకి ఆమోదం తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఎరువుల రాయితీ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. కేబినెట్ భేటీ తర్వాత

మిగతా 2లో..

## బిఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

**బిజెపిలో చేరిన నాగర్‌కర్నూల్ ఎంపి రాములు**

**కండువాకప్పి ఆహ్వానించిన బిజెపి నేతలు**

**తెలంగాణలో బిఆర్ఎస్ పని అయిపోయిందన్న లక్ష్మణ్**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి29: తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీని వీడిన నాగర్‌కర్నూలు ఎంపీ రాములు బీజేపీలో చేరారు. గురువారం ఢిల్లీ పెద్దల సమక్షంలో కాషాయం కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్, బీజేపీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి తరుణ్ చుగ్, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాల్గొన్నారు.కాగా, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, రాములుకు మధ్య విభేదాలు ముదిరాయి. తానే ఎంపీ అభ్యర్థిని అంటూ బాలరాజు ప్రచారం చేసుకుంటుండటంతో రాములు బీఆర్ఎస్‌ను వీడినట్లు తెలుస్తుంది. తెలంగాణలో అధికారం కోల్పోయి ప్రతిపక్ష స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్ కు వరస షాక్ లు తగులుతున్నాయి. గులాబీ పార్టీ

మిగతా 2లో..

## కొత్తగా 90లక్షల మందికి పీఎం కిసాన్ లబ్ది

**రూ.3 లక్షల కోట్లు పంపిణీ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి29: పీఎం కిసాన్ పథకానికి సంబంధించి కేంద్రం కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ పథకంలోకి కొత్తగా 90 లక్షల మంది లబ్ధి పొందినట్లు కేంద్రం వెల్లడించింది. ఇప్పటివరకు రూ.3 లక్షల కోట్లు పంపిణీ చేసినట్లు పేర్కొంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలోకి 90 లక్షల మంది కొత్త లబ్ధిదారులు చేరినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. వికసిత్ భారత్

మిగతా 12లో..





# మెట్రో రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ పెట్టండి

**భారత్ ఎర్త్ మూవర్స్‌కు భట్టి ఆఫర్**

హైదరాబాద్,ఫిబ్రవరి29: తెలంగాణ రాష్ట్రంలో మెట్రో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ డితే..అవసరమైన భూమి, ఇతర వనరులు, సహకారం ప్రభుత్వ పక్షాన అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సచివాలయంలో భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ కంపెనీ సీఎండి శంతను రాయ్ బృందంతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. కంపెనీ బేస్ ఎక్కడ, ఏ ఏ రంగాల్లో పెట్టుబడులు, ఉత్పత్తులు సృష్టిస్తుందో అడిగి తెలుసుకున్నారు. మెట్రో రైల్ కోచ్ లు, రక్షణ, మైన్స్ వంటి

మిగతా 2లో..

## నిరుద్యోగులను నిరాశపర్చిన మెగా డిఎస్సీ

**4లక్షల మందికి 11,062 పోస్టుల నియామకమా?**

**బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్**

హైదరాబాద్,ఫిబ్రవరి29: మెగా డీఎస్సీ నోటిఫికేషన్ చాలా మంది బీఎడ్ అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. 11,062 పోస్టుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అయితే దాదాపు 4 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులకు కేవలం 2692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించిందని, మీరు ఏటా రెండు సార్లు చేపట్టాలని ప్రవీణ్ కుమార్ కోరారు. నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చిన కొన్ని అంశాలను సీఎం రేవంత్ ముందు ఉంచి, వాటిని పరిశీలించాలని కోరారు. బీఎడ్ చేసిన వారు పాఠశాల విద్యా శాఖలో కేవలం స్కూల్ అసిస్టెంటుకు మాత్రమే అర్హులు. వాళ్ల సంఖ్య దాదాపుగా

మిగతా 2లో..

# దమ్ముంటే రండి.. మల్కాజిగిరిలో తేల్చుకుందాం?

**పదవులకు రాజీనామా చేసి బరిలోకి దిగుదాం**

**కాళేశ్వరంపై నిజాలు చెప్పి గుట్టువిప్పుతాం**

**నీళ్లు ఇవ్వలేని దుస్థితితో సర్కార్**

**డబ్బుల కోసమే బిల్డర్లకు వేధింపులు**

**రేపు వారు రోడ్డెక్కడం ఖాయం**

**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్,ఫిబ్రవరి29: దమ్ముంటే రండి.. మల్కాజిగిరిలో తేల్చుకుందాం.. అంటూ సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్ విసిరారు. తెలంగాణలో ఒక్క ఎంపీ సీటు అయినా గెలిచి చూపించాలని భారాసకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరిన నేపథ్యంలో.. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఘాటుగా స్పందించారు. మీకు ధైర్యముంటే సీఎం, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయండి.. నేను సిరిసిల్ల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేసి తేల్చుకుందాం అని ప్రతి సవాల్ విసిరారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ముందు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్



మిగతా 2లో..

# సంపాదకీయం

## కుడితిలో పడ్డ ఎలుకలా బిఆర్ఎస్ !

సార్వత్రక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగు రాష్ట్రాలలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతు న్నాయి. పొత్తులు పొడుస్తున్నాయి. పొత్తులు లేనిదే ముందుకు కదలలేని పరిస్థితి ఉందన్నది స్పష్టం. అయితే ఇరు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కేవలం లెఫ్ట్ పార్టీలతోనే వెళుతోంది. ఎపిలో కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే ఖరారు అయ్యాయి. బిజెపి పొత్తుల కోసం ఈ రెండు పార్టీలు ఎదురు చూస్తున్నాయి. అయితే బిజెపి చేరితే లెఫ్ట్ పార్టీలు దూరంగా ఉండనున్నాయి. దీంతో అవి అనివార్యంగా కాంగ్రెస్‌తో కలసి వెళతాయి. అలాగే కాంగ్రెస్ కూడా ఎవరో ఒకరు తోడుగా ఉండాలనే కోరుకుంటోంది. మొత్తంగా ఎపిలో వైసిపి ఒంటరి పోరుకు సిద్దం అయ్యింది. మొత్తంగా సమయం దగ్గర పడడంతో పరిణామాలు ఎలా ఉండ బోతున్నాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా భిన్నమైన పరిస్థితి ఏర్పడింది. ఇకపోతే తెలంగాణలో కాలంమారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బిఆర్ఎస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితులలో లోక్‌సభకు ఎన్నికలు జరగనుండడంతో బీఆర్ఎస్ ఇరకాటంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి నెలలు గడవకముందే ఈ ఎన్నికలు రావడం, రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో ఈ రెండు పార్టీలను ఢీకొని నిలదొక్కుకోవడం బీఆర్ఎస్‌కు అంత సులువు కాదు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపలేని పరిస్థితి ఎదురైతే ఆ తర్వాత పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో మున్సిపాలటీలు అన్నీ కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. టపటపా వికెట్లు రాలుతున్నాయి. బిఆర్ఎస్ పట్ల నేతల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఒక్కొక్కరే అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. లోక్‌సభ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎంఎల్‌ఏలలో ఎంతమంది మిగులుతారో తెలియని పరిస్థితి ఉంది. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో మోడీదే హవా అంటూ..బిఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు బిజెపి కూడా పావులు కదుపుతోంది. తెలంగాణలో ప్రతిపక్షపాత్ర పోషించాలని భారతీయ జనతా పార్టీ చూస్తోంది. దీనినుంచి బయటపడడానికి ఎన్డీఎలో చేరాలన్న ప్రతిపాదనలు బిఆర్ఎస్ ముందున్నాయని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా కేంద్రంలో అధికారం పంచుకోవాలన్న ఆలోచన కూడా వీరికి ఉంది. అందుకే ఈ మధ్య బిజెపి, బిఆర్ఎస్ పొత్తులపై విపరీతంగా వార్తలు వస్తున్నాయి. అధికారంలో ఉన్నంత వరకు మజ్లిస్ పార్టీతో దోస్తానా ఉంది. ఇప్పుడు మజ్లిస్ పార్టీ కూడా మెల్లగా కాంగ్రెస్‌కు దగ్గరవుతోంది. ప్రస్తుత పరిస్థితులలో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీని ఎదుర్కొని నిలదొక్కుకుంటూ పార్టీని బతికించుకోవడం ముఖ్యమని అందుకు ఎన్‌డిఎలో చేరడం ద్వారా ఎంపి సీట్లు గెల్చుకోవాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. అప్పుడు మళ్లీ కేంద్రంలో అధికారం లో ఉండవచ్చన్నది కూడా వాదనగా ఉంది. ఒంటరిగా పోటీ చేయడం ద్వారా..లోక్‌సభ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తే దాని ప్రభావం పార్టీ మనుగడపై పడుతుంది. అదే జరిగితే పార్టీ నుంచి వలసలను అపలేమని మరికొందరు భయపడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల గండాన్ని ఎదుర్కోవడం ఇప్పుడు బిఆర్ఎస్ ముందున్న అతి పెద్ద సవాల్‌గా చూడాలి. పార్టీ మనుగడ కోసం విధిలేని పరిస్థితులలో బిజెపితో పొత్తు గురించి ఆలోచిస్తున్నామని పార్టీ నేతలు కొందరు చెప్పుకొచ్చారు. ఇప్పటికైతే విశ్రాంతి తీసుకుంటున్న కేసీఆర్‌కు ఇప్పుడు పార్టీని నిలబెట్టుకోవడం కత్తి మీద సామే అవుతుంది. శాసనసభ సమావేశాల్లో పాల్గొనకుండా ఎంతకాలం ఉండగలరన్నది కూడా ముఖ్యమే. ఏది ఏమైనా బీఆర్ఎస్ నాయకులకు భవిష్యత్తు అగమ్య గోచరంగా కనిపిస్తున్నది. ఈ కారణంగా బీజేపీతో పొత్తు పెట్టుకుంటే... అని ఆలోచన చేస్తున్నారు. మరోవైపు సిఎం రేవంత్ సవాళ్లు విసురుతున్నారు. అవినీతి కేసులు కూడా తరుముకుని వస్తున్నాయి. కాళేశ్వరం గుదిబండగా మారనుంది. అవినీతి చిట్టాల్లో ఒక్కో అవినీతి మెల్లగా బయటకు రాగలదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా జారుకుంటే పార్టీని కాపాడుకోవడం వల్లకాదు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లేచి నిలబడలేదని, దానిని దెబ్బతీస్తే విపక్షంలో తామే ఉంటామని బిజెపి కూడా ఆలోచిస్తోంది. బీజేపీ రాష్ట్ర నాయకులు కూడా బీఆర్ఎస్‌తో పొత్తుకు సుముఖంగా లేరు. మోడీ చరిష్మాతో పోతే కనీసం పది ఎంపి సీట్లు గెలుస్తామన్న ధీమాలో స్థానిక బిజెపి నేతలు ఉన్నారు. కాంగ్రెస్ కూడా కమ్యూనిస్టులతో కలసి పోరాడడం ఖాయంగా ఉంది. మజ్లిస్ కలసివస్తే ఆలోచిస్తామన్న ధోరణిలో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడంకోసమే జాతీయ రాజకీయాలలోకి వెళుతున్నానని ప్రకటించిన కేసీఆర్... తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించి కొంతమంది ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించారు. దీంతో తెలంగాణకు చెందిన ఆ పార్టీ నాయకులు భ్రమల్లోకి వెళ్లారు. ఇక మోడీని ఢీకొట్టేది కెసిఆర్ మాత్రమే అని ప్రచారం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. కాంగ్రెస్ సారథ్యంలో ఇండియా కూటమి ఇప్పుడు మోడీకి వ్యతిరేకంగా అవతరించింది. అందులో కూడా కెసిఆర్‌కు ఛాన్స్ లేదు. ఈ క్రమంలో బిజెపితోనే బలవంతపు సంసారం చేయాలి. అదికూడా బిజెపి ఒప్పుకుంటేనే. లేకుంటే ఒంటరి పోరు తప్పదు. ఈ పోరులో బిఆర్ఎస్ గెలవడం అంత సులభం కాకపోవచ్చు. అలాగే తెలంగాణ ప్రజల తిరస్కరణకు గురైన కేసీఆర్ ఇకపై జాతీయ రాజకీయాల గురించి ఆలోచించే అవకాశం లేకుండా చేసుకున్నారు. రేవంత్ కూడా మెల్లగా అడుగులు వేస్తూ కెసిఆర్ ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతి చిట్టాలను విప్పుతున్నారు. విపరీతమైన అధికార దుర్వినియోగం జరిగిందని, అవన్నీ బట్టబయలు కానున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో కేంద్రం అండ ఉండాలని కెసిఆర్ భావిస్తున్నారు,. అయితే పొత్తులు ఎలా ఉంటాయన్నది మున్ముందు తేలనుంది.

**FORM IV**
**(Rule 8)**

**UNDER THE PRESS AND REGISTRATION OF BOOKS ACT, 1867 STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT NEWSPAPER PRAJA JYOTHI**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Adilabad, Ranga Reddy (Hyderabad), Nizamabad, Warangal |
| 2. Periodicity of its publication | : | DAILY |
| 3. Printer's Name | : | V. SRINIVAS REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S. |
| 4. Publisher's Name | : | V. SRINIVAS REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S. |
| 5. Editor's Name | : | V. SRINIVAS REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S. |
| 6. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one percent of the total capital | : | SAI KRISHNA PUBLICATIONS (Partnership Firm)<br>(1) V SRINIVAS REDDY H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S.<br>(2) V MANJULA REDDY H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S. |

I, V SRINIVAS REDDY, here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
**V SRINIVAS REDDY**
**Publisher**

Date: 29.02.2024

# ధరణి ధరఖాస్తులకు మోక్షం..!

**మొదటిపేజీ తరువాయి..**

ఈ క్రమంలోనే 24వ తారీఖున ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన రివ్యూలో ధరణి అప్లికేషన్లను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించింది. మండలాల్లోనే అధికారులు దరఖాస్తులను పరిష్కరించనున్నారు. ధరణి పోర్టల్ లో సవరింపు కోసం 2,45,037 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. పట్టాదారు పాస్ పుస్తకాల్లో డేటా కరెక్షన్ కోసం లక్షకు పైగా అప్లికేషన్లు ఉన్నాయి. 17 రకాల మాడ్యూల్స్ సవరణకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య 2.45 లక్షలుగా ఉంది. రికార్డుల అప్ డేషన్ పేరుతో నిషేధిత జాబతా పార్ట్ –బీలో 13 లక్షల ఎకరాలు ఉన్నాయి. కారణాలు లేకుండా నిషేధిత జాబితాలో 5.07 లక్షల ఎకరాలు ఉన్నట్లు తెలుస్తోంది. వీటిని పరిష్కరించేందుకు సిద్దమతున్నారు. భూరికార్డుల నిర్వహణకు గత ప్రభుత్వం ఈ ధరణి పోర్టల్ ను తీసుకొచ్చింది. ఈ పోర్టల్ నిర్వహణ సర్వ అధికారాలను కూడా కట్టబెట్టింది. దీని ఫలితంగా చాలా దరఖాస్తులు పెండింగ్ లోనే ఉండిపోయాయి. దీని ద్వారా చాలా మంది భూహక్కుదారులు, తీవ్రంగా ఇబ్బంది పడాల్సి వచ్చింది. అయితే ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ప్రధానంగా ప్రస్తావించింది. తాము అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ ను రద్దు చేసి భూ మాతగా మారుస్తామని ప్రకటించింది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలో ఉండడంతో ధరణి పోర్టల్ సమస్యలపై దృష్టి పెట్టింది. పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని భావిస్తోంది. ఇప్పటికే ఏర్పాటైనా కమిటీ నుంచి మధ్యంతర నివేదికను తీసుకున్న సర్కార్.. తక్షణమే చేయాల్సిన మార్పులపై ఫోకస్ పెట్టింది. అందులో భాగంగానే తాజాగా మార్గదర్శకాలను విడుదల చేసింది. చిన్నచిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని చూస్తోంది ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కన్వీనర్ గా భూ పరిపాలన ప్రధాన కమీషనర్ నవీన్ మిత్తల్ వ్యవహరిస్తున్నారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్ రేమండ్ పీటర్, భూ చట్టాల నిపుణులు మా భూమి సునీల్, విశ్రాంతి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, బి మధుసూదన్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ధరణి పోర్టల్ సమస్యలపై వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. కాగితాల నుంచి కంప్యూటర్లకు ఎక్కిన భూమి/ రెవెన్యూ రికార్డులే ధరణి. అప్పటి 1బి రికార్డే ఇప్పుడున్న ధరణి. 80వ దశకంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సి.ఎల్.ఆర్, ఆ తర్వాత ఎన్.ఎం.పి, ఇప్పుడు అమలులో ఉన్న డి.ఐ.ఎల్.ఆర్.ఎం.పి పథకాలు భూమి రికార్డులను కంప్యూటరీకరించాలని అంటున్నాయి. అయితే భూమి రికార్డులు కాగితాల్లో ఉండొద్దు, కంప్యూటర్ లోనే ఉండాలని ధరణి నిర్దేశిస్తుంది. భూమి రికార్డులన్నీ కంప్యూటర్లోనే ఉండాలి. భూమిపై హక్కులు వచ్చిన వెంటనే రికార్డులు మారాలి. అంతిమంగా భూ రికార్డులకు ప్రభుత్వమే హామీ ఇచ్చే వ్యవస్థ తేవాలి అనేది ఈ పథకాల లక్ష్యాలు.

### నిరుద్యోగులను నిరాశపర్చిన
# మెగా డిఎస్సీ

**మొదటిపేజీ తరువాయి..**

నాలుగు లక్షలు ఉన్నది. కాని కేవలం 2629 పోస్టులే ప్రకటిస్తున్నట్లుగా వార్తలొస్తున్నయి. ఈ పోస్టులు ఎలాగైనా పెంచే విధంగా చూడగలరని అన్నారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించింది. నిజానికి టెట్ సంవత్సరానికి రెండు పర్యాయాలు నిర్వహించాలి. ఈ సారి కూడా టెట్ నిర్వహించి నోటిఫికేషన్ వేయడం చేస్తే బాగుంటుంది. లేదా టెట్, డీఎస్సీ రెండూ ఒకే సారి కూడా చేస్తే చాలా మందికి అర్హత వచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్ కాబట్టి పెద్దగా సమస్య ఉండక పోవచ్చు. ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంటు ప్రమోషన్లలో నిష్పత్తి ప్రస్తుతం 70:30 ఉంది. అంటే 70 శాతం పదోన్నతి, 30 శాతం డైరెక్టు రిక్రూట్‌మెంట్. దీని వల్ల బీఎడ్ అభ్యర్థులకు పోస్టులు తక్కువ కావడమే కాకుండా సంస్థలో లతిబిజ్గీ÷తిబా దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే కొన్ని గురుకులాల్లో లాగా ఈ నిష్పత్తిని 50:50 లాగా సర్వీసు రూల్స్‌ను మారిస్తే అందరికీ లాభమైతది. . చాలా కాలంగా ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లైబ్రేరియన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రిక్రూట్‌మెంట్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆగి పోయింది. వీళ్లను ఎంత అర్జంటుగా రిక్రూట్ చేస్తే (ప్రతి స్కూల్‌కు ఒకరు) అంత మంది తెలంగాణ బిడ్డలు సృజనాత్మకంగా,ఆరోగ్యంగా తయారవుతారు. పాఠశాలల్లో మానసిక నిపుణులను ను నియమిస్తే తప్పకుండా విద్యార్థులపై ఒత్తిడి తగ్గి ఆత్మహత్యలు గణనీయంగా తగ్గే అవకాశముంది. డీఎస్సీ 2008 అభ్యర్థులు న్యాయం కోసం తొక్కని గడప లేదు. వారికి పక్క రాష్ట్రంలో న్యాయం జరిగింది. మన దగ్గర కూడా వాళ్ల కన్నీళ్లను తుడిచే ప్రయత్నం చేయగలరు. గురుకులం ఆశావహులు బ్యాక్ లాగ్ ఖాళీలను ఎలాగైనా నివారించేందుకు 'అవరోహణ క్రమంలో' రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం నుండి శుభవార్త కోసం ఎదురు చూస్తున్నారని ప్రవీణ్ వివరించారు.



### ఇద్దరు పిల్లల
# నిబంధన సబబే

**మొదటిపేజీ తరువాయి..**

ఉల్లంఘనగాని లేదని తెలిపింది. రాజస్థాన్ వివిధ సర్వీస్ (సవరణ) రూల్స్ ప్రకారం.. 2001లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్న అభ్యర్థులను ప్రభుత్వ ఉద్యోగాలు అనర్హులు అని తేల్చింది. ఇద్దరు పిల్లల నిబంధనను సమర్థిస్తూ.. 2017లో మిలటరీ నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత మే 25, 2018న రాజస్థాన్ పోలీస్‌లో కానిస్టేబుల్ ఉద్యోగం కోసం మాజీ సైనికుడు రామ్‌జీ లాల్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉండటంతో ఆయన దరఖాస్తును తిరస్కరించారు. దీంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆయన చేసిన అప్పీల్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం రాజస్థాన్ పోలీస్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1989లోని రూల్ 24(4) ప్రకారం.. జూన్ 1, 2002న లేదా ఆ తర్వాత ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం ఉన్న వారు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు కాదు అని తెలుపుతుంది. ఇందులో ఎలాంటి వివక్షతగాని రాజ్యాంగాన్ని ఉల్లంఘనగాని లేదని కోర్టు పేర్కొంది. ఎందుకంటే ఈ నిబంధన వెనుక ఉన్న లక్ష్యం కుటుంబ నియంత్రణను ప్రోత్సహించడం ఉందని న్యాయమూర్తులు దీపాంకర్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది.

## నిధుల సమస్యలపై ఫైనాన్స్ కమిషన్‌కు వెళ్లాలి

**మొదటిపేజీ తరువాయి..**

మండిపడ్డారు. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీతారామన్ నిధుల కేటాయింపుపై వివరణ ఇచ్చారు. బడ్జెట్ కేటాయింపుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఇదే కొనసాగితే.. దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలనే డిమాండ్ పెరుగుతుందని ఇటీవల సురేశ్ వ్యాఖ్యానించడం దుమారానికి దారి తీసింది. దీనిపై నిర్మలమ్మ స్పందిస్తూ.. నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్‌కు కట్టుబడి ఉంది. దాని పాత్ర అంతవరకే ఉంటుంది. ఒక వేళ నిధులు పొందాలనుకుంటే కమిషన్‌కు రాష్ట్రాలు తమ సమస్యలు చెప్పుకోవాల్సి ఉంటుంది. అప్పుడు నిధులు మంజూరు అవుతాయి. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో బలం ఉంటుంది. కాబట్టి దక్షిణాది రాష్ట్రాలను వేరుగా పరిగణించలేము. వాటన్నింటిని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయడమన్న డిమాండ్ ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఇండెక్స్‌లో మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయి. రాష్ట్రానికి ఎక్కువగా నిధులు కావాలంటే కమిషన్‌ను సంప్రదించాల్సిందే. మీరు ఒక బాధ్యతాయుతమైన పార్లమెంట్ సభ్యుడిగా ఉంటూ దేశ విభజన డిమాండ్ చేస్తున్నారు. మీ వ్యాఖ్యలు తప్పు' అని నిర్మలమ్మ పేర్కొన్నారు. ఈ అంశంపై ఇటీవల పార్లమెంట్ దద్దరిల్లింది. సురేశ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు. అనంతరం హస్తం పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున స్పందిస్తూ.. దేశాన్ని ఒక్కటిగా ఉంచాలనేదే కాంగ్రెస్ సిద్దాంతమని, విభజన కోరే వారికి పార్టీ ఎప్పటికీ మద్దతు తెలపదని స్పష్టం చేశారు.

# ఆరుగురు క్రాస్ ఓటింగ్ ఎమ్మెల్యేలపై చర్య

## అనర్హత వేటువేసిన హిమాచల్ స్పీకర్

సిమ్లా,ఫిబ్రవరి29: హిమాచల్ ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడింది. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పథానియా వారిని ఎమ్మెల్యే సభ్యత్వాల నుంచి తొలగించారు. కాంగ్రెస్ తరపున గెలిచి పార్టీ ఫిరాయింపులకు పాల్పడినం దున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. భాజపాకు అనుకూలంగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఈ ఎమ్మెల్యేలు తిరుగుబావుటా ఎగురవేయడంతో స్పీకర్ ఈ చర్య తీసుకున్నారు. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో మొత్తం 15 రాజ్యసభ స్థానాలకు మంగళవారం రాజ్యసభ ఎన్నికల ఓటింగ్ జరిగిన విషయం తెలిసిందే. హిమాచల్‌లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటంతో ఆ పార్టీ అభ్యర్థికి భాజపా అభ్యర్థికి సరిసమానంగా ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ వేయగా భాజపా అభ్యర్థిని విజయం వరించింది. ఈ క్రమంలోనే మంత్రి విక్రమాదిత్య సింగ్ రాజీనామా చేయడం హస్తం పార్టీకి తలపోటుగా మారింది. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు భాజపా ప్రతినిధివర్గం గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కలిసినట్లు సమాచారం. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఆందోళనకు దిగిన 15 మంది భాజపా ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై తాజాగా అనర్హత వేటు విధించారు.

### మెట్రో రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ
# పెట్టండి

**మొదటిపేజీ తరువాయి..**

రంగాల్లో తమ కంపెనీ పని చేస్తుందని సీఎండీ శంతను రాయ్ డిప్యూటీ సీఎం వివరించారు. బెంగళూరు కేంద్రంగా తమ కంపెనీ పని చేస్తుందని, రక్షణ రంగానికి సంబంధించి కేరళ రాష్ట్రంలోని పాలక్కడ్‌లో, సింగరేణిలో ఎర్త్ మూవర్స్ రంగాల్లో పనిచేస్తున్నట్టు వివరించారు. హైదరాబాద్‌లో ప్రాంతీయ కార్యాలయం ఉన్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున తాము రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నట్టు తెలిపారు. మెట్రో కోచ్ ఫ్యాక్టరీల తయారీలో ఇతర కంపెనీలకు ఉన్న తేడా ఏంటి? ధరలు, నాణ్యత వంటి అంశాల్లో మీకు ఉన్న ప్రత్యేకత ఏంటో కంపెనీ లెటర్ పై వివరించాలని తెలిపారు.సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిప కంపెనీ మెట్రో కోచ్ నమూనాను కంపెనీ సీఎండి శంతను రాయ్ బృందం డిప్యూటీ సీఎంకు అందజేసింది. మూసీ నది పరివాహక ప్రాంతం అంతటిని కమర్షియల్, చిల్డ్రన్ పార్క్, మాల్స్ నిర్మాణం చేసి ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. ఇటీవల జపాన్ కు చెందిన జై కా వారు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్టు చర్చించిన విషయాన్ని సింగపూర్ బృందంతో డిప్యూటీ సీఎం పంచుకున్నారు. వ్యవసాయ ఆధారిత రంగంలో తెలంగాణ బలోపేతంగా ఉందన్న విషయాన్ని వారికి వివరించారు. మీరు పెట్టుబడులు పెట్టేందుకు అవసరమైన భూమి, తెర వనరులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. తెలంగాణ %+ణాఖ్త% బాగా పెరిగింది అన్న విషయాన్ని వివరించారు. ఐటి, ఫార్మా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో ఉంది. సింగపూర్ కు చెందిన కొన్ని కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని ఎడ్గర్ పాంగ్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు వివరించారు. అర్బన్ ప్లానింగ్ విషయంలో తమకు మంచి పట్టు ఉందని వివరించారు. సింగపూర్ కు చెందిన అతిపెద్ద డీబీఎస్ బ్యాంక్ హైదరాబాదులో ఉన్నట్టు తెలిపారు. ఐటీ పార్కులో సింగపూర్ ఆఫీసులు ఉన్న విషయాన్ని వివరించారు. హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతోంది, రెండు రోజులకు ఒకసారి సింగపూర్ ఎయిర్ లైన్స్ ప్రయాణికులతో హైదరాబాద్ రాకపోకలు సాగిస్తోంది, ఎయిర్ ఇండియా సైతం పెద్ద సంఖ్యలో సింగపూర్ కు ఎయిర్ లైన్ సేవలు అందిస్తున్న వివరాన్ని వివరించారు. హైదరాబాద్ బయోటెక్ హబ్ గా స్థిరపడుతుందని పాంగ్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రత్యేకంగా సహకారం తీసుకుంటామని పాంగ్ తెలిపారు.



# 300 యూనిట్ల ఉచిత విద్యుత్

**మొదటిపేజీ తరువాయి..**

కంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాతో మాట్లాడారు. 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో ఆయా కుటుంబాలకు సహాయంగా ఉంటుందని తెలిపారు. ఈ పథకం కింద నివాస పైకప్పు సౌర సంస్థాపనలకు కేంద్ర ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. మిగులు విద్యుత్‌ను డిస్కమ్‌లకు విక్రయించడం ద్వారా గృహాలు తమ విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవచ్చని, అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని ప్రభుత్వం పేర్కొంది. 3 %ఖఔ% వ్యవస్థ ఒక గృహానికి సగటున నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ ఉత్పత్తి చేయగలదని ఆయన పేర్కొన్నారు.



### దమ్ముంటే రండి.. మల్కాజిగిరిలో
# తేల్చుకుందాం?

**మొదటిపేజీ తరువాయి..**

చేశారు. ఆడబిడ్డలకు రూ.2,500 సహా ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని హితవు పలికారు. మాది మేనేజ్‌మెంట్ కోటా అయితే.. రాహుల్, ప్రియాంకా గాంధీది ఏం కోటా రేవంత్‌ది పేమెంట్ కోటానా.. అలా సీటు తెచ్చుకున్నందుకు రేవంత్.. ఢిల్లీకి పేమెంట్ చేయాలి. బ్యాగులు మోయాలి. ఇందుకోసం బిల్డర్లు, వ్యాపారులను బెదిరించాలి. అందుకే భవన నిర్మాణ అనుమతులు ఆపారు. ఇప్పటివరకు ఎన్ని అనుమతులు ఇచ్చారో చెప్పాలి. త్వరలో బిల్డర్లు, వ్యాపారులు రేవంత్ తీరును వ్యతిరేకిస్తూ రోడ్డు ఎక్కుతారు. ఆయనే సీఎం అని ఎన్ని సార్లు చెబుతారు. ఆయనకు తానే సీఎం అన్న నమ్మకం లేదా? మా ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగి ఉండొచ్చు. పాలనలో అన్నీ సీఎం, మంత్రులకు తెలియాలని లేదు. తప్పులు జరిగాయనుకుంటే విచారించి చర్యలు తీసుకోండి' అని చెప్పారు. రాష్ట్రంలో ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం సిల్లీ రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. గురువారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన కేటీఆర్.. మాకుకు సెన్స్ లేదని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారని.. మరి సెన్స్ ఉండి నీళ్లు వృధా పోతుంటే కాంగ్రెస్ వాళ్లు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. రేపు మేడిగడ్డ,అన్నారం పర్యటనకు వెళ్తున్నాం. మేడిగడ్డ దగ్గర కుంగిన పిల్లర్లు, అన్నారం బ్యారేజ్ లను పరిశీలిస్తాం. అన్నారం బ్యారేజ్ దగ్గర మీడియా సమావేశం నిర్వహిస్తాం. కడియం శ్రీహరి, హరీష్ రావు ఇద్దరు రెండు బ్యారేజ్ లపై మాట్లాడుతారు

. ప్రాజెక్టు కుంగడం.. ఇదేం కొత్తది కాదు. ఈ విషయంలో రాజకీయాలు చేయడం తగదు అంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి కేటీఆర్ హితవు పలికారు. డ్యాం సేఫ్టీ అధికారులు ప్రాజెక్టు కుంగిన దగ్గర సాయిల్ టెస్ట్ చేశారా?. కనీసం కింద దిగకుండా పై పైన చూసి పోవటం కాదు. దీన్ని ప్రామాణికంగా చేసుకొని మాట్లాడటం సరికాదు. మార్చి 1 తర్వాత నీళ్ళు ఇచ్చే పరిస్తితి లేదు. సెన్స్ మాకు లేదు అంటున్నారు.. ఉండి మీరు నీళ్లు వృధాగా పోతుంటే మీరేం చేస్తున్నారు?. అందర్నీ తికమక పెడుతున్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో పోటీ చేద్దాం. నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేస్తా. సీఎం పదవికి రాజీనామా చేసి రేవంత్ పోటీ చేయాలి. మల్కాజ్‌గిరిలో తేల్చుకుందాం.. ఇద్దరిలో ఎవరు గెలుస్తారో చూద్దాం' అని సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.



**CHANGE OF NAME**

I, **ELETI LAXMI W/O ELETY GANAPATHI REDDY** (Old name) born on 08-02-1976 at Chincholi (B) hereby changing my name and henceforth in future I would be known as **ELETY LAXMI W/O ELETY GANAPATHI REDDY** (New Name) R/o HNo. 2-36 Chincholi B, Nirmal 504110 Telangana.

DECLARANT
**ELETY LAXMI**
W/O ELETY GANAPATHI REDDY

Place: Nirmal
Date: 01-03-2024

**తెలంగాణ ప్రభుత్వం**
**సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, మిషన్ భగీరథ సర్కిల్, నిజామాబాద్**

**టెండర్ నోటీసు నం. 08/SE/MB/NZBD/Tender Notice/2023-24, తేదీ: 28.02.2024**

నిజామాబాద్ జిల్లా మిషన్ భగీరథ సర్కిల్ నిజామాబాద్ పరిధిలోని కోటగిరి మండలం పాతంగల్ గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు అర్హులైన కాంట్రాక్టర్ల నుంచి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్‌లో బిడ్‌లను ఆహ్వానిస్తున్నారు. షెడ్యూల్‌లు వెబ్‌సైట్ **https://tender.telangana.gov**లో **02.03.3034** నుండి **20.03.2024 మధ్యాహ్నం 3.30 వరకు** మరియు ప్రచురణ తేదీ నుండి 14 రోజుల పాటు అందుబాటులో ఉంటాయి. సాంకేతిక బిడ్ **21.03.2024 సాయంత్రం 4:00 గంటలకు** తెరవబడుతుంది. సుమారు అంచనా వ్యయం: **రూ. 25.00 లక్షలు.** సంప్రదించాల్సిన నం. **SE, MB, NZBD: 9100122209, DY. EE, MB, NZBD - 8886439955.**

**DIPR R.O. No. : 2861-DP/CL/ADVT/1/2023-24, Date: 29-02-2024**

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఎంబి సర్కిల్, నిజామాబాద్

# కదం తొక్కిన గులాబీ దండు..



జైనథ్ జాతీయ రహదారిపై రాస్తారోకో..
మద్దతు ధరతో పంటలు కొనుగోలు చేయాలని డిమాండ్..

జైనథ్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 29

రెండు గంటలపాటు భారీ ట్రాఫిక్ జామ్ ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రం గుండా వెళ్లే జాతీయ రహదారిపై బిఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులు పండించిన సోయా , సెనగ పంటను మద్దతు ధరతో మార్కెట్లో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారిపై బైఠాయించి, సుమారు రెండు గంటల పాటు నిరసనలతో హోరెత్తించారు. దీంతో ఇరువైపుల వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి భారీ ట్రాఫిక్ జామ్ అయింది. ఇటీవలే జైన తులో సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభించింది. కేవలం ఒక్క రోజుకే కొనుగోలు కేంద్రాన్ని ఎత్తివేయ డంతో వారు మండి పడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం రైతుల ఇండ్ల కు వెళ్లి పంటలు కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైం దని రైతుబంధు , రుణమాఫీలను వెంటనే అమలు చేయడంతో సోయ , శనగ పంటలు కొనుగోలు చేయాలని డిమాం చేశారు. రెండు మూడు రోజుల్లో అధికారుల నుండి పంటలు కొను గోలు విషయంలో స్పష్టమైన హామీ రాకపోతే నిరస నలు మరింత ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ నాయకు లు సర్పన్ లింగారెడ్డి , రౌత్ మనోహర్ , మెట్టు ప్రహ్లాద్ , సావపురే విజయ్ కుమార్ , గణేష్ యాదవ్, గంభీర్ ఠాక్రే, మద్దుల ఊసన్న , కోల భోజన్న, కుంచెట్టి కేశవ్ , నిమ్మల రమేష్ రెడ్డి , రోకన్ల రమేష్ రావు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు...

# మాజీ మంత్రి పి నర్సారెడ్డి సంస్మరణ సభలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ మల్లారెడ్డి



నిర్మల్ ఫిబ్రవరి 29 ( ప్రజాజ్యోతి )

గురువారం నిర్మల్ పట్టణంలోని సాగర్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన మాజీ మంత్రివర్యులు, మాజీ పిసిసి అధ్యక్షుడు, దివంగత శ్రీ పి నర్సారెడ్డి సంస్మరణ సభలో పాల్గొని వారి చిత్ర పటానికి ఘననివాళి అర్పించి , నిర్మల్ ప్రాంతానికి వారు చేసిన సేవలు కొనియాడిన మన నిర్మల్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది అల్లూరి మల్లారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు ఏజీపీగా చెన్నూరు వాసి

ప్రజాజ్యోతి ఫిబ్రవరి 29(చెన్నూరు)



చెన్నూరు పట్టణానికి చెందిన అడ్వకేట్ సైదం లక్ష్మీ నారాయణకు హైకోర్టు లో ఉన్నత స్థానం దక్కింది. మంగళవారం హైకోర్టు పదోన్నతుల జాబితా వెలువడగా ఆయన హై కోర్టు ఏజీపీ(సహాయ ప్రభుత్వ న్యాయవా ది)గా నియమితులయ్యారు. లక్ష్మీ నారాయ ణను హైకోర్టు ఏజీపీగా నియ మించడం పట్ల ఆయన కుటుంబ సభ్యులతో పాటు పలువురు పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు. చిన్నతన్నంలోనే తండ్రి మరణించి నప్పటికీ, కష్టపడి లా చదివాడని, సన్నిహితులు, బంధువులు లక్ష్మీ నారాయణకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటర్ విద్యార్థి ప్రాణం తీసిన నిమిషం నిబంధన...

జైనథ్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 29..





అదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం మాంగుర్ల గ్రామా నికి చెందిన టేకం శివకుమార్ అనే ఇంటర్ విద్యార్థి గురువారం సాత్నాల ప్రాజెక్టు డ్యాంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది ఇలా ఉంటే ఆత్మహత్య చేసుకు నే ముందు పరీక్ష రాయలేదని మనో వేదనతో తండ్రికి సూసైడ్ నోటు రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని సాత్నాల బస్టాండ్ సమీ పంలో గల ప్రభు త్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న టేకమ్ శివకుమార్ అనే విద్యార్థికి కలెక్టర్ బంగ్లా సమీపంలో గల టీఎస్ఎస్ డబ్ల్యూఆర్ జే ఆర్ కళాశాలలో సెంటర్ పడింది . బుధవారం ప్రారంభమైన మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు భాగంగా సెంటర్ కి వెళ్ళాడు . పరీక్ష రాసేందుకు సెంటర్కు రాగా 9 నిమిషాలు ఆలస్య మైనట్లు స్థానికులు చెబుతున్నారు. పరీక్ష కేంద్రానికి అనుమతిం చకపోవడంతో సూసైడ్ నోట్ రాసిచని పోయాడు . ప్రస్తుతం విద్యార్థి శవాన్ని ప్రాజెక్టు నుంచి గజ ఈతగాళ్ల సాయంత్రం పోలీసులు బయటకు తీశారు . పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# డాక్టర్ సి. హెచ్. భద్ర రెడ్డి కి ఇండియన్ ఎచివర్స్ అవార్డు ప్రధానం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి)



వైద్యరంగంలో విశిష్ట సేవలను అందిస్తున్నం దుకు గాను మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, మల్లారె డ్డి హెల్త్ సిటీ చైర్మన్ సిహెచ్ భద్ర రెడ్డికి ఇంటర్ ఆక్టివ్ ఫారం ఆన్ ఇండియన్ ఎకానమీ సంస్థ ఇండియన్ ఎచివర్స్ అవార్డు తో సత్కరించింది. ఈ మేరకు గడిచిన 28వ తేదీన న్యూఢిల్లీలోని హయత్ రెజెన్సీలో జరిగిన కార్యక్రమంలో యూనియన్ మినిస్టర్ ఆఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ నితిన్ గడ్కారీ చేతుల మీదుగా ఆయన అవార్డుని అందుకు న్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ... ఈ అవార్డు ను పొందడం చాలా ఆనందకరంగా ఉంది అని అన్నారు. మల్లారెడ్డి గ్రూ ప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్, మల్లారెడ్డి హెల్త్ సిటీ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు విద్యనందిస్తూ అదేవిధంగా ఎంతోమందికి వైద్య సహకారాలు అందిస్తూ ఎనలేని సేవలు చేస్తుందని తెలిపారు. ఈ అవార్డు ఈయనతో పాటు సినీ, క్రీడా రంగాలకు సంబంధించిన ప్రముఖు లతో పాటు సామాజిక సేవ చేస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ్ ఖన్నా, పద్మభూషణ్ అవార్డు గ్రహీత సత్పాల్ సింగ్ లాంటి ప్రముఖులు కూడా ఈ అవార్డును అందుకోవడం జరిగిందని తెలిపారు.

# కొత్తగా 10 షోరూములను ప్రారంభించనున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్

**ప్రపంచ వ్యాప్తంగా షోరూముల సంఖ్యను 350కి చేర్చాలని లక్ష్యం**

ఖైరతాబాద్: ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి)

MALABAR
GOLD & DIAMONDS
CELEBRATE THE BEAUTY OF LIFE

ప్రముఖ బంగారు ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ త్వరలోనే నూతనంగా పది కొత్త షోరూములను ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని ప్రకటనను విడుదల చేసింది. గురువారం విడుదల చేసిన ప్రకటనలో మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎంపి అహమ్మద్ ఇలా పేర్కొన్నారు. మార్చి నెల చివరి వరకు షోరూముల సంఖ్యను మూడు వందల యాభైకి చేర్చాలని లక్ష్యంగా తమ సంస్థ కార్యాచరణను సిద్ధం చేసినట్లు తెలిపారు .ప్రస్తుతం ప్రపంచంలోని ఆరవ అతిపెద్ద ఆభరణాల సంస్థగా గుర్తింపు పొందడమే కాకుండా, డెలాయిట్ లగ్జరీ గూడ్స్ గ్లోబల్ ర్యాంకింగ్లో 19వ స్థానంలో ఉంద న్నారు. మేక్ ఇన్ ఇండియా మార్కెట్ టు ది వరల్డ్ అనే చొరవను ప్రవేశ పెట్టడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గొప్ప పురోగతిని సాధించాము అని పేర్కొన్నారు. ప్రస్తుతం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఉనికి ఉన్న దేశాలతో పాటు న్యూజిలాండ్, ఈజిప్ట్, టర్కీ మరియు దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో కొత్త షోరూములు ప్రారంభించడం ద్వారా అంతర్జాతీయంగా తమ విస్తర ణను మరింతగా పెంచుకుంటోందన్నారు. కొత్తగా ఉద్యోగ అవకాశా లను సృష్టించడం మరియు అద్భు తమైన పని వాతా వరణాన్ని కల్పించడం వంటి అంశాల్లో మలబార్ గ్రూప్ ప్రసిద్ధి చెందిందని తెలిపారు.

# వికలాంగులకు 35 కిలోల బియ్యం ఇవ్వాలి : వినయ్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 29, (ప్రజాజ్యోతి):



అంత్యో దయ కార్డు కింద వికలాంగులకు 35 కిలోల బియ్యం ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్.వినయ్ కోరారు. గురువారం ఆయన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎన్.విజ య లక్ష్మిని కలిసి వినతి పత్రం అందచేశారు. జిల్లాలోని దివ్యాంగ కుటుంబాలకు జి.ఓ నెం.61, 2002 ప్రకారం అంత్యోదయ కార్డు ద్వారా వికలాంగు లకు 35 కిలోల బియ్యం ఇవ్వాలని వినయ్ కోరా రు. అంతకు ముందు ఆయన ఉప్పల్ సివిల్ సప్లయ్ ఆఫీసులో సంబంధిత అధికారిని కలిసి, వికలాంగులకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.తమ విన తికి అధికారులు సానుకూ లంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుం టామన్నారని వినయ్ చెప్పారు. వినతి పత్రం అంద చేసిన వారిలో ఆర్.కృష్ణ నాయక్, జ్యోతి, శోభ, విజయలక్ష్మి, నాగయ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

# గత హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్‌కు ఎంపీ టికెట్ ఇవ్వద్దు



**- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యూనియన్ జేఏసి**

ఖైరతాబాద్: ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ లో పనిచేసిన భద్రాద్రి కొత్తగూడెం హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాస్ రావుకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వవద్దని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యూని యన్ జేఏసి కన్వీనర్ రాజేశ్ నాయక్ డిమాండ్ చేశా రు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ... గత డైరెక్టర్ తన పదవీ కాలంలో డిప్యూటే షన్లు, వర్క్ ఆర్డర్లపై, కరో నా సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులను దుర్విని యోగం చేశారని ఆరోపిం చారు. ఆయన కనుసన్న ల్లోనే ప్రస్తుత అధికారిణి సైతం అనేక అవినీతి అక్రమా లకు పాల్పడు తున్నారని ఆరోపిం చారు. వారు చేసిన అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపించాలని లేనిపక్షంలో హెల్త్ డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఖమ్మం ఎంపీ టికెట్ స్థానం ఎట్టి పరి స్థితుల్లో కేటాయిం చవ ద్దని, ఆయనకు టికెట్ ఇస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మా దిగ చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ, బీసీ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎస్ కె ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని సన్మానించిన ఉపాధ్యాయ బృందం



నేరడిగొండ ఫిబ్రవరి 29( ప్రజా జ్యోతి ):

గురువారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ ఉపాధ్యాయ బృందం నూతన ఎస్సై శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు, అనంతరం ఎస్సై మాట్లాడుతూ, ఎల్లవేళలా మండల శాంతి భద్రతల కోసం అందుబాటులో ఉంటానని, అన్నారు, ఈ కార్యక్రమంలో జెడ్ పి ఎస్ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ,ఉపాధ్యాయులు చంద్రమౌళి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గొర్రెల కాపరులపై రాజకీయ నాయకుడి జులుం



**తన చేనులో మేపారని గొర్రెల కాపారాలపై కాంగ్రెస్ బడా నేత బూతుపూరణం**
**ఆరు గొర్రెలను బంధించి యాభై వేల నష్టపరిహారం డిమాండ్**
**గొర్రెలను వదలమని ఎమ్మెల్యే రిక్వెస్ట్ చేసినా తగ్గని పంతం**
**న్యాయం చేయాలంటూ గొర్రెల కాపారాల వేడుకోలు**

ప్రజాజ్యోతి ఫిబ్రవరి 29(చెన్నూరు)

అధికారంలోకి వచ్చి మూడు నెలలైనా గడవకుండానే పట్టం కట్టిన ప్రజలతోనే అధికార పార్టీ నాయకులు ఆడుకుంటున్నారు. పట్టణంలో మంచి హోదాతో పాటు ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడుగా మంచి గుర్తింపు ఉన్నప్పటికీ అధికార బలంతో పట్టణానికి చెందిన గొర్ల కాపరులపై జులుం చూపిస్తూ, వారి ఉసురు తీస్తున్న ఓ బడా నాయకుడి వ్యవహారం స్థానికంగా చర్చనీయంశంగా మారింది. తన చేనులో మేపారని గొర్రెల కాపరులను బూతులు తిడుతూ, ఆరు గొర్లను బంధించి, యాభై వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నాడని భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం కత్తరశాల గ్రామానికి చెందిన గొర్లను సైతం బంధించి కాపరుల నుండి అట్టి నాయకుడు ఇరవై వేల రూపాయలు వసూలు చేసాడని, తాము మాత్రం ఆయన అడిగినంత ఇవ్వలేని దుస్థితిలో ఉన్నామని, ఎన్నికల వేళ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యేకు సమానంగా కత్తరశాల గ్రామంలోనూ, చెన్నూరులోనూ ఆయనకు ఘన సన్మానాలు నిర్వహించినప్పటికీ, మా లాంటి వారి పట్ల ఇంతలోనే ఇలా చేయడం సబబు కాదని, తమ ఆవేదనను పలువురు నేతల ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లినా ఎమ్మెల్యే మాటను సైతం లెక్కచేయకుండా తమ గొర్లను వదలడం లేదని గొర్ల కాపరులు కన్నీటి పర్యాంతం అయ్యారు. గత ప్రభుత్వం సబ్సిడీ గొర్రెల విషయంలో చేసిన జాప్యం కారణంగా తామంతా కాంగ్రెస్ పార్టీకే ప్రాధాన్యత ఇస్తే, నేడు మా ద్వారా వచ్చిన అధికా రంతోనే మాపై జులుం ప్రదర్శించడం హేయమైన చర్య ని, ఇప్పటికైనా తమ గొర్లను విడిపించి తమకు అప్పగించాలని గొర్ల కాపరులు వేడుకుంటున్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే



మౌలాలి, ఫిబ్రవరి 29, (ప్రజాజ్యోతి):

కాలనీలలో ప్రజలకు ఇబ్బందులు పడ కుండా వారికి అవసర మైన మౌలిక సదుపా యాల కల్పనకు కృషి చేస్తానని మల్కాజిగిరి శాసన సభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శివా నగర్, టెలీకమ్ కాలనీ, కాకతీ యనగర్, దీన్ దయాళ్ నగర్ తదితర కాలనీలలో అధికారులతో కలిసి పర్య టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. శివానగర్ కాలనీలో బాక్స్ డ్రైనేజీ నిర్మాణం పొడిగిం చాలని, అలాగే రోడ్డు, త్రీ ఫేస్ కరెంటు తదితర సమస్యలను పరిష్కరిం చాలని స్థానిక ప్రజలు, 'ఎమ్మెల్యే' ను కోరారు. టెలికమ్ కాలనీలో రోడ్డు, కాకతీయనగర్ లో పెరల్స్ హై స్కూల్ నుంచి నాగ లక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు రోడ్డు వేయించాలని స్థానికులు కోరారు. కాకతీయ నగర్ లో నాలా నిర్మాణ సమయంలో, రోడ్డును తవ్వి అసంపూ ర్తిగా వదిలేసారని, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరారు. దీన్ దయాల్ నగర్ లో గత కొన్నేళ్ళుగా డ్రైనేజీ సమస్య అపరి ష్కృతంగా ఉందని, ఈ సమస్య ను పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు, ఎమ్మెల్యేను కోరారు. సంబంధిత సమస్యలను సాధ్యమై నంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే, మల్కా జిగిరి సర్కిల్ ఉప కమిష నర్ రాజుకు సూచించా రు. దీనికి స్పందించిన డీసీ మాట్లాడుతూ.. స్థానికులు తమకు విన్నవించి న ఆయా సమస్యల పరి ష్కారానికి సత్వర చర్య లు తీసుకుంటామన్నా రు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ ఈఈ లక్ష్మణ్, డిఈలు మహేష్, లౌక్య, సత్యలక్ష్మి, స్వరూ ప, ఎఈ నవీన్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకు డు బద్దం పరుశురాం రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తుల సీ సురేష్, స్థానికులు పాల్గొన్నారు

# నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన బి.దీప రెడ్డి

-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

-ప్రతి ఆడపిల్లను చదివించాలంటున్న దేవసేనారెడ్డి

మానవపాడు,(ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 29.

ఏదైనా సాధించాలనుకుంటే..



పట్టుదల ఉంటే మనల్ని ఎవ్వరూ ఆపలేరు,ఏ పరిస్థితులు అడ్డు రావు అని, అమ్మానాన్నలతో ఉన్నా ,పెళ్ళైన కూడా చదువు కునే వారిని ఎవ్వరూ ఆపలేరు అని దీప నిరూపించింది. వివరాల్లోకి వెళితే దీనికి చక్కటి ఉదాహరణ జోగులంబ గద్వాల జిల్లా,మానవపాడు మండల కేంద్రానికి చెందిన బి.దీప రెడ్డి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు ఉద్యోగాలు సాధించి, తానేంటో నిరూపించింది.ఇటీవలే వెలువడిన ఉద్యోగ ఫలితాల్లో 1.ఏకలవ్య స్కూల్లో టీచర్ , 2.గురుకుల డిగ్రీ ,3 జూనియర్ కాలేజీల్లో లెక్చరర్, 4 గురుకుల పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ వంటి నాలుగు ఉద్యోగాలకు దీప ఎంపికైం ది.అయితే తల్లిదండ్రులు ,భర్త సూచన మేరకు మూడు ఉద్యోగాలు వదు లుకుని డిగ్రీ లెక్చరర్ ఉద్యోగాన్ని ఎంపిక చేసుకునే దిశగా ఉన్నట్లు ఆమె తండ్రి దేవసేనారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా దీప రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ కొలువు సాధించాలంటే కృషి పట్టుదల 24 గంటలు అదే ధ్యాసలో చదివితే గాని సాధించలేని పరిస్థితి మనకు నిరంతరం కనిపి స్తుందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న సమయంలో ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వ ఉద్యోగం సాధించినట్లు ఆమె తెలి పారు. మా నమ్మకాన్ని నిజం చేస్తూ ఆమె సాధించిన ఈ విజయాలు మమ్మల్ని గర్వించేలా చేస్తున్నా యని, ఆడపిల్లలకు చదువులు వద్దంటున్నా వారందరికీ చదివించాలని సంకల్పం అందరికీ ఉండాలని దీప తల్లిదం డ్రులు దేవసేనారెడ్డి హేమలత గురువారం అన్నారు. నా పెద్దనాన్న సుబ్బారెడ్డి, పెద్దమ్మ తులసమ్మ ఆశీస్సులతో, మరియుతల్లి దండ్రులు దేవసేనారెడ్డి, హేమలత, ప్రోత్సాహం తో,భర్త పవన్ కుమార్ రెడ్డి, మరియు అన్నలు నాని రెడ్డి,దినేష్ కుమార్ రెడ్డి,అక్క స్వాతి, చెల్లెలి నీలిమల సహకారంతో తాను ఈ ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. సమయాన్ని వృథా చేసుకోకుండా ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదువుతే ఏదైనా సాధించోచ్చుఅని తెలిపింది. నాలుగు ఉద్యోగాలు సాధించిన దీప .. గ్రామానికి పేరు తీసుకురావడం పట్ల అటు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# పోగొట్టుకున్న ఫోన్అప్పగింత

ఎస్సై చంద్ర కాంత్



మానవపాడు, (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 29.

మానవపాడు మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫోన్లను పోగొట్టుకున్న వ్యక్తులు ఫోన్ ఎక్కడో పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌లను గుర్తించి గురువారం బాధితులకు అందజే శారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్ర కాంత్ మాట్లాడుతూ... ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు.దీని ద్వారా ఫోన్‌ను పొందే అవ కాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రు సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీష్‌స్టేసన్‌లో అప్పగించాలన్నారు. అంతే కాని అలాంటి వస్తువులను తమ దగ్గర ఉంచడం వల్ల నేరం అని ఎస్సై తెలిపారు.

# కవులు,కళాకారులు జాతీయ స్థాయిలో పద్మశ్రీ అవార్డు పొందడం గొప్ప విషయం

జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 29 :





వివిధ కళా రంగాలలో విశిష్ట సేవలందించి జాతీయ స్థాయిలో పద్మశ్రీ అవార్డు పొందడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అన్నారు. గురువారం స్థానిక బాల భవన్ లో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కవులు కళాకారులు జాతీయ స్థాయిలో పద్మశ్రీ అవార్డు పొందడం చాలా గొప్ప విషయమన్నారు. కళారంగాలు చాలా గొప్పవని, ఏదైనా ఒక రంగాన్ని ఎంచుకొని ఆ రంగంలో విశేష కృషిచేసి విజయం సాధించినట్లయితే జీవితం సార్థకం అయినట్లేనన్నారు. నేటి విద్యార్థులందరు వీరిని స్ఫూర్తిగా తీసుకొని వివిధ రంగాలలో విశేష కృషిచేసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కవి, రచయితగా కూరెళ్ల విఠలాచార్య, హరికథ కళాకారినిగా శ్రీమతి ఉమా మహేశ్వరి, బుర్ర వీణ వాయిద్యుడుగా దాసరి కొండప్పలు వారి రంగాలలో ఎనలేని విశిష్ట సేవలందించి జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు అయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు జి. చెన్నకేశవరెడ్డి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ భాష, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం హామీలను గ్యారెంటీలను అమలు చేయాలి : బహుజన

ప్రజాసంఘాలు డిమాండ్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 29:



ప్రజా సంఘాల రాజ్యసమితి నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలి. రాష్ట్రంలో నిరుద్యోగులు ఇప్పటికే ఉద్యోగ నోటిఫికేషన్ల కొరకు ఎదురు చూస్తున్నారు.కాబట్టి తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి. అదేవిధంగా రైతులకు రుణమాఫీని,మరియు రైతుబంధుని వెంటనే అందజేయాలి.ప్రభుత్వము మరియు ప్రతిపక్ష పార్టీలు రోజువారీగా విమర్శలు చేసుకోకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను,గ్యారంటీలను అమలు చేయాలి.ముఖ్యంగా ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో బహుజన వర్గాలు, ఆధిపత్య కార్పొరేట్ ల వల్ల చాలా పెద్ద ఎత్తున నష్టపోయారు.కావున రాజకీయ పార్టీలు విమర్శలను మాని, ప్రజలకు,బహుజన వర్గాలకు న్యాయం చేయాలి. కాబట్టి బహుజన ప్రజలకు మేలు చేయని ప్రభుత్వాలను రాజకీయంగా భూస్థాపితం చేయాల్సి ఉంటుందని గ్రహించాలి.అందుకే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు సాధ్యమైనంతగా మేలు చేయడానికి పూనుకోవాలి.అలా చేయని పక్షంలో బహుజన వర్గాలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేసే అవకాశం ఉన్నది.హామీలను గ్యారెంటీలను తప్పనిసరిగా అమలు చేయాలని బహుజన సంఘాలు,ప్రజా సంఘాల, బహుజన రాజ్యసమితి తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బహుజన రాజ్యసమితి జిల్లా అధ్యక్షుడు వాల్మీకి,ప్రధాన కార్యదర్శి కె వినోద్ కుమార్,బహుజన నాయకులు ప్రేమ్ కుమార్, నాగన్న, శివ పాల్గొన్నారు.

# ధరణి సమస్యలను మార్చి 9 లోగా పరిష్కరించాలి

: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 29 :





నిర్దేశించిన సమయంలో ధరణి దరఖాస్తులను మార్చి, 9 వరకు పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కన్ఫరెన్స్ హాలులో అన్ని మండలాల తహసీల్దారులు, డిప్యూటీ తాసిల్దారు లతో ధరణి పెండింగ్ కేసులపై సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ధరణి సమస్యల సత్వర పరిష్కారం కోసం అధికారాలను బదలాయించి తాసిల్దారులు, ఆర్డీవోలకు బాధ్యతలు అప్పజెప్పినట్లు ఆయన తెలిపారు. సమస్యాత్మక ధరణి కేసులు మాత్రమే జిల్లా కలెక్టర్ పరిశీలిస్తారని అన్నారు. మార్చి, 9వ తేదీ వరకు తహసీల్దార్ లాగిన్ లో ఉన్న అన్ని ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అందుకు అవసరమైన టీమ్ లను ఏర్పాటు చేసుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించారు ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) ముసిని వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయం ఏ ఓ భద్రప్ప, అన్ని మండలాల తహసీల్దార్ లు డిప్యూటీ తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమానికి పాటు పడాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేత

- అంబేద్కర్ యువజన సంఘం మఖ్తల్



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా దళితుల సంక్షేమానికి కృషి చేయాలని మఖ్తల్ అంబేద్కర్ యువజన సంఘం (%REG NO%:717/1978) సంఘం సభ్యులు మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గ వ్యాప్తంగా దళితుల సంక్షేమానికి పాటుపడాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెం కురుమయ్య నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి దళితులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పట్ల కులంకుశంగా శాసనసభ్యులు శ్రీహరికి వివరించడం జరిగిందని అన్ని సామాజిక వర్గ ప్రజలకు కమ్యూనిటీ హాల్స్ కేటాయించినట్లు అన్ని గ్రామాల్లో దళిత వాడాలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణముకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేయడం జరిగింది అని స్థానిక మఖ్తల్ కేంద్రంలో కేశవ నగర్ కమ్యూనిటీ హాల్ శిథిలా వ్యస్థకు చేరుకుంది అని ఆ భవనం మరమ్మతులు చేసి మౌలిక వసతులు కల్పించే విదంగా చొరవ చూపాలని కోరారు,చెన్న కేషవనగర్ లోని కనకమ్ గుంతగా పేర్కొంటున్న కొద్దీ పాటి ప్రభుత్వ భూమిలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి బండారి బాలు,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ద్వారా విన్నవించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్,అంబేద్కర్ సంఘం కోశాధికారి విబిషన్,ఉపాధ్యక్షులు మ్యాతరి రామనందా,డోగి గణేష్,ఎద్దుల లక్ష్మయ్య, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ మండల వివిధ గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే

1) సర్పంచుల పదవీకాలం ముగిసిన అనంతరం స్తంభించిపోయిన గ్రామల పరిపాలన

2) గ్రామాలకు నూతన ప్రత్యేక అధికారుల నియామకం

3) ఇబ్బందులకు గురవుతున్న ఆయా శాఖ అధికారులు

4) గ్రామాల పరిపాలనలో ప్రత్యేక అధికారుల పరిపాలన శూన్యం

5) మండలంలో గ్రామ కార్యదర్శుల బదిలీలతో మరెన్నో సమస్యలు

5) గ్రామలలో త్రాగునీరు,వీధి దీపాలు,మురికి నీటితో ఎక్కడ సమస్యలు అక్కడే

6) ప్రజల సమస్యలు తీర్చేది ఎవరు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చ్01:

నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని 49 గ్రామాల్లో ఆయా గ్రామాల యొక్క గ్రామ సర్పంచుల పదవి కాలం పరిపాల ముగిసిన కొన్ని రోజుల్లోనే వివిధ గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే మిగిలిపోయాయని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామల పరిపాలన శూన్యం



రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించి ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పరిపాలన కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ వారు ఆ గ్రామాలకు నియమించిన అనంతరం ఒకవైపు ఉద్యోగం మరోవైపు గ్రామల పరిపాలన చేయడంలో విఫలమవుతూ, ప్రజల సమస్యలు తీర్చడంలో సతమతమవుతున్నట్టు ఆరోపణలు వెళ్లవెత్తుతున్నాయి.

## గ్రామ కార్యదర్శుల బదిలీలు

మండల పరిధిలోని వివిధ గ్రామాల కార్యదర్శులను జిల్లా శాఖ అధికారుల ఆదేశాలకు అనుగుణంగా ఒక మండలనికు చెందిన కార్యదర్శులను మరో మండలానికి బదిలీ అయ్యారు.

## బదిలీలతో ఎన్నో సమస్యలు

ప్రస్తుతం సర్పంచుల పదవీకాలం అనంతరం గ్రామల సమస్యలు ఆయా గ్రామ కార్యదర్శులకు మాత్రమే తెలిసి ఉండేవి అని,మండలంలో విధులు నిర్వహిస్తున్న గ్రామ కార్యదర్శులను ఇతర మండలాలకు బదిలీ చేయడం వల్ల ప్రస్తుత గ్రామలకు నియమించిన ప్రత్యేక అధికారులకు మరియు నూతనంగా వచ్చిన కార్యదర్శులకు సమస్యలు తెలియక సతమతమవుతూ ఎక్కడ సమస్య లు అక్కడే మిగిలిపోవడం జరుగుతుందని ప్రజలకు గుసగుసలాడుతున్నారు.

## గ్రామాల్లో త్రాగునీరు,వీధి దీపాలు,మురికినీటి సమస్యలు

మండల పరిధిలోని 49 గ్రామాలలో సర్పంచుల పదవి కాలం ముగిసిన అనంతరం గ్రామ కార్యదర్శుల పర్యవేక్షణలో పరిపాల కొనసాగేది కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా గ్రామాలకు నూతనంగా ప్రత్యేక అధికా రులను నియమించబడ్డారు కానీ వారు ఒకవైపు ఉద్యోగం మరోవైపు ప్రత్యేక అధికారిగా నియమించబడ్డ గ్రామానికి సమయ భావంతో హాజరు కాకపో వడం అలాగే ఇక్కడ ఉన్న గ్రామ కార్యదర్శులను జిల్లా శాఖ అధికా రమే ఆదేశాల మేరకు బదిలీ కావడం వల్ల మండలంలో ఉన్న వివిధ గ్రామా లలో త్రాగునీరు వీధి దీపాలు మురికినీటి వంటి సమస్యలు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజల సమస్యలు తీర్చేది ఎవరు

ఎండాకాలం వల్ల ఆయా గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందకపోవడం మరోవైపు వీధి దీపాల సమస్య, అక్కడక్కడ మురికి నీటితో ప్రజలకు అనారోగ్య సమస్యలు రావడం ఇలాంటి వాటి సమస్యలు తీర్చేది ఎవరని...!కావున మండలంలో ఉన్న ఆయా శాఖ అధికారులు మండలంలో ఉన్న ఆయా శాఖ అధికారులు స్పందించి ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని వివిధ గ్రామాల ప్రజలు భావిస్తున్నారు.





## ఆరు గ్యారంటీలు ఖచ్చితం అమలు చేస్తాం



గార్ల, ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం అని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి,పిఏసిఎస్ గార్ల మండల చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. స్థానిక గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించిన గృహలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సోనియా గాంధీ చిత్రపటానికి జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం గార్ల మండలం జడ్పిటిసి జటోత్ ఝాన్సీ లక్ష్మి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పది లక్షల ఆరోగ్య శ్రీ బీమా పథకం మరియు ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరో రెండు పథకాలను నిన్న ప్రారంభించి రాష్ట్ర అభివృద్ధి కి ప్రజలు చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమాలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు కోలా కుమార్ గౌడ్, మాన్ సింగ్ నాయక్, పళ్ళ నర్సయ్య, పిల్లల మర్రి వీరాస్వామి మాలోత్ కిషన్ నాయక్, భూక్యా రామ్ కుమార్, ఏసు మల్ల రాజశేఖర్, మోహన్ నాయక్, చిన్ని, బొడ్డు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమేవేశాన్ని జయప్రదం చేయండి



గార్ల, ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి): గురువారం రోజున సాయంత్రం 5 గంటలకు ఇల్లందు పట్టణంలోని సింగరేణి మైదానంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఇల్లందు నియోజక వర్గ స్థాయి సన్నాహక సమావేశానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు మానుకోట పార్లమెంట్. ఇంచార్జ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,గారు స్థానిక శాసన సభ్యుడు శ్రీ కోరం కనకయ్య , మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ ముఖ్య అతిధులు గా విచ్చేయు చున్నారు. కావున గార్ల మండలంలోని సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, జడ్పీటీసీ, ఎంపీపీ, సొసైటీ ఛైర్మెన్ లు, ఎంపీటీసీ,లు సొసైటీ డైరెక్టర్లు ,సర్పంచులు ,వార్డు సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు.

## ఆస్తి పన్ను బకాయిల వడ్డీ పై 90 శాతం రాయితీ

**మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్**



తొర్రూరు, ఫిబ్రవరి 29 ( ప్రజా జ్యోతి ): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి పన్ను బకాయిదారులు అస్తి పన్ను బకాయిపై విధించే వడ్డీ పై 90 శాతం రాయితీ ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. గురు వారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను చెల్లింపునకు మరో నెల రోజులు గడువు ఉన్నందున ఈ నేప థ్యంలో ప్రజలకు వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని 2022- 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను చెల్లించిన వారికి మాత్రమే ఈ వడ్డీ రాయితీ అమలవుతుందని అన్నారు. పాత బకాయిలపై కేవలం 10 శాతం వడ్డీ ఒకేసారి చెల్లించేలా వన్ టైం స్కీం తీసుకొచ్చినట్లు తెలిపారు. 2023 మార్చినా టికి ఆస్తి పన్ను. వడ్డీ. జరిమానాలు చెల్లించిన వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని వారు చెల్లించిన 90 శాతం వడ్డీ మొత్తాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నులో రాయితీ కల్పించనున్నట్లు తెలిపారు.

## వర్ధమాన గేయ రచయిత దాసరపు నరేష్ పాట విడుదల



చిట్యాల( ప్రజా జ్యోతి ) మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన వర్ధమాన గేయ రచయిత దాసరపు నరేష్ (ఎన్ ఎస్ ఆర్ ఫ్లోక్స్ యూట్యూబ్) లకావత్ రాములు, సత్తమ్మ సారథ్యంలో పిల్ల నిన్ను చూడకుంటే పాట ప్రోమో విడుదలను నేడు విడుదల చేస్తున్నట్లు తెలిపాడు. గతంలోతనను ఆదరించిన పాట మరిచేపోయావా మనసా మారిపోయావా పాటకు చాలా ఆదరాభిమానాలను పొందానని అన్నారు. ఈ సందర్భంగాకవులకు,కళాకారులకు, కాలాభిమానులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కళాభివందనాలు తెలుపుతూ అందరి ఆశీస్సులు ఉండాలని కోరారు.

## ఆశీర్వదించిన జడ్పిటిసి గొర్రె సాగర్

చిట్యాల( ప్రజా జ్యోతి )ఫిబ్రవరి 29, మండలంలోని నైన్ పాక గ్రామనికి చెందిన మహమ్మద్ అంకుష్ సలీమా గార్ల కనిష్ట పుత్రుడు అన్వర్ వెడ్స్ ఆశ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను జడ్పిటిసి గొర్రె సాగర్ ఆశీర్వదించారు.

# ఇసుక క్వారీలో ఆగని అక్రమ దందా



* అడ్డు అదుపు లేదు ఇష్ట రాజ్యాంగ రోడ్లపై లారీలు
* ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ



కాళేశ్వరం ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి...): కాలేశ్వరం మద్దు లపల్లి పలుగుల పరిసర ప్రాంతాల్లో వేలాది ఇసుక లారీలు నియమ నిబంధనలు పాటించకుండా తమ ఇష్టారాజ్యంగా యజమాన్యం లారీలను రోడ్లపై పంపించడం సామాన్య మానవులకు మొదలుకొని ప్రతి ఒక్కరికి చాలా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడ్డాయని గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితి బయటికి వెళ్లాలంటే గంటల తరబడి రోడ్లపై గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇలాంటి తరుణంలో టిఎస్ఎండి అధికారి పిఓ తారక్ సిబ్బంది ని తక్కువ పెట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు. ఇసుక క్వారీలకు లారీలు ఎన్ని వస్తున్నాయో దానికి సరిపడా సి బ్బందిని పెట్టుకోవలని కానీ అధికారులు దీనికి నిర్లక్ష్యం వ్యవహరించడం దేనికి సంకేతమని ఇప్పటికైనా టిఎస్ఎండిసి మేల్కొని ప్రజా జీవనానికి ఇబ్బంది లేకుండా సామాన్య మానవులకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడకుండా సమయ పాలన పాటించాల్సిందిగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని ఇప్పటికైనా అధికారులు స్పందించి సామాన్య మానవులకు ఇబ్బందికరంగా వుండకుండా చూ డాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.

# నేడు తొర్రూరులో విజయసంకల్ప సభ



తొర్రూరు, ఫిబ్రవరి 29 ( ప్రజా జ్యోతి ): భారతీయ జనతాపార్టీ (బీజేపీ) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మరోసారి మోడీ సర్కార్ నినాదం తో చేపట్టిన విజయ సంకల్ప యాత్ర శుక్రవారం తొర్రూరు కు చేరుకుంటున్న సందర్భంగా తొర్రూరు పట్టణంలో విజయసంకల్ప సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బహిరంగసభ లో కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత మంత్రి నారాయణ స్వామి గారు మరియు మాజీ మంత్రి ఈటెల రాజేందర్ గారలు ముఖ్య అతిథులు గా హాజరవుతున్నారు అని, బీజేపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అన్నారం రోడ్డు నందు గల శక్తిస్థల్ లో బహిరంగసభ స్థలిని పరిశీలించి, ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మరోసారి అఖండ విజయం సాధించడం కోసం తెలంగాణ బీజేపీ సర్వ శక్తులను కూడగట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టి కేంద్రం లో ప్రధాని నరేంద్ర మోడీ పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుంది అని,దీనిలో వరంగల్, మానుకోట, ఖమ్మం మూడు పార్లమెంటులను కలిపి కాకతీయ -భద్రాద్రి క్లస్టర్ పేరుతో ఈనెల 25వ న భద్రాచలం రాముల వారి వద్ద ప్రారంభమై శుక్రవారం రాత్రి తొర్రూరు బహిరంగసభ తో ముగుస్తుంది అని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శులు,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,మోడపల్లి సోమన్న, జిల్లా, మండల నాయకులు రంగు రాములు, అలిసేరి రవిబాబు, బొచ్చు సురేష్,పైండ్ల రాజేష్,, పప్పుశెట్టి సంతోష్, నిరంజన్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి పాటుపడాలి



* సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ అభినందనీయం
* టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత

తొర్రూరు, ఫిబ్రవరి 29 ( ప్రజా జ్యోతి ) దేశంలో బాలికా విద్యకు బాటలు పరిచిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి అందరూ కృషి చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత అన్నారు. టి పి టి ఎఫ్ మహబూబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్చి 10 న నిర్వహించనున్న సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ-మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను గురువారం తొర్రూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ శతాబ్దుల్లా కాలానికి ముందే విద్యను పంచడానికి ఎన్నో అవరోధాలను, దాడులను ఎదుర్కొన్న దీరవనిత అని కొనియాడారు. కేవలం విద్య కోసమే కాకుండా ఆనాడు సమాజంలో నెలకొని ఉన్న సాంఘిక దురాచారాలకు గుర్తు చేశారు. అలాంటి గొప్ప వాళ్ళ అధ్యయనం, విగ్రహాలు ఎప్పటికీ స్ఫూర్తినిస్తాయని, పూలే విగ్రహాన్ని నెలకొల్పడం అభినందనీయమని అన్నారు. విగ్రహాన్ని నెలకు కొలపడం కాకుండా వారి ఆశయ సాధనకు ఉపాధ్యాయ లోకం పనిచేయాలని కోరారు. ఈ నెల 10న విగ్రహావిష్కరణమహిళా సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాలు జల లక్ష్మీనారాయణ,టీపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి. వినోద్ రెడ్డి , తోరూర్ మండలం ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు, దంతాలపల్లి మండల అధ్యక్షులు తాళ్లూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, యాకయ్య, స్వామి, ప్రవీణ్,జ్యోతి , షహనా బేగం, రేణుకా దేవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వాజేడు,వెంకటాపురం మండలాలను భద్రాచలం డివిజన్‌లో కలపాలి

**గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం.సత్యనారాయణ.**



వెంకటాపురం ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలం సూరవీడు గ్రామంలో గురువారం నాడు,జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం.సాయి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం. సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. గత ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతాలోని వాజెడు, వెంకటాపురం మండలాలు భద్రాచలంలో కలిసి ఉన్న ఈ రెండు మండలాలను అనాలోచితంగా మండలాలను విభజించి ములుగు జిల్లాలో కలిపి చేతులు దులుపుకున్నారని,ఈ ప్రాంత ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యారని అన్నారు.అటు ములుగు పోతే మీరు ఇటు కాదు భద్రాచలం పోవాలని సూచిస్తూ ప్రజలను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని,రెండు మండల ప్రజలను గందరగోళంలోకి నెట్టేస్తున్నారని ఆరోపించారు.రాజకీయ పార్టీ నాయకులు ఓట్ల కోసం ప్రతి గ్రామంలోకి వచ్చి ఓట్లు అడుగుతున్నారు తప్ప వారి సమస్యలు ఏమాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేస్తున్నారని అన్నారు.త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో ఆదివాసి ప్రజానీకం అంతా రాజకీయ పార్టీ నాయకుల మాయమాటలను గమనిస్తూ ఆదివాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతాల ప్రకారంగా భద్రాచలంలో రెండు మండలాలను కలిపితే వారి సమస్యలు కొంత మేరకైనా పరిష్కారం అయ్యే విధంగా వీలుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈ రెండు మండలాల ప్రజల సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని,అలాగనే ఈ ప్రాంతంలో ఆదివాసి ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే అసెంబ్లీలో ఈ సమస్యను ప్రస్తావించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సున్నం. సూరిబాబు,సున్నం.నరేష్,తాటి.సురేంద్ర,ఏక.వెంకటేష్, సున్నం.నరేష్,కనితి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడి జ్ఞాపకార్థం, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



శాయంపేట ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి: మండల కేంద్రంలోని జెడ్ పి ఎస్ ఎస్ ప్రభుత్వ బాలుర బాలికల ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు సామల వీరేశం జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి గురువారం విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి పరీక్ష ప్యాడు రెండు పెన్నులను బహుకరించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి పరీక్షలలో 10/10 జి పి మార్కులు సాధించాలని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులకు పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి వెంకటేశ్వరరావు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ఉపాధ్యాయులు కే శ్రీనివాస్ జి సదానందం హాజీముద్దీన్ రాజబాబు రావు సత్య ప్రసాద్ ఉదయశ్రీ శేఖర్ బాబు లీలావతి యోగిత కిరణ్మయి దుర్గ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు అల్లం కొండ కుమార్ నియామకం



చిట్యాల ( ప్రజా జ్యోతి) మండల కేంద్రానికి చెందిన అల్లం కొండ కుమార్ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా అల్లం కొండ కుమార్ ను ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ ఎంతో ముఖ్యమని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనేక సేవలు అందించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గెలుపునకు ముఖ్య భూమిక పోషించినందుకు గాను అల్లం కొండకుమాను నియమించినట్లు తెలిపారు. ఎన్నికైన అల్లం కొండ కుమార్ మాట్లాడుతూ తనకు పార్టీలో సముచిత స్థానం కల్పించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు. యూత్ జిల్లా, రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కోసం మరింత కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, ఓ బి సి మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, టౌన్ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, యూత్ నాయకులు గోల్కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం

***రఘునాథపల్లి ఎస్సై దూదిమెట్ల నరేష్**



రఘునాథపల్లి, ఫిబ్రవరి 29( ప్రజాజ్యోతి): రఘునాథపల్లి శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని రఘునాథపల్లి నూతన ఎస్సైగా దూదిమెట్ల నరేష్ అన్నారు గురువారం సాయంత్రం రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు శాంతి పద్ధతులకు విఘాతం కలిగించే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ,



శాయంపేట ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి: మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి సాంబరెడ్డి భార్య చిట్టిరెడ్డి సమ్మక్క అనారోగ్యంతో గురువారం మృతి చెందగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల కష్టసుఖాలలో పాలుపంచుకుంటామని అన్నారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ జిల్లా నాయకులు దుబాసి కృష్ణమూర్తి, పత్తిపాక ఎంపీటీసీ గజ్జి ఐలయ్య, మండల ఉపాధ్యక్షుడు మారెపెల్లి కట్టయ్య, మండల నాయకులు మారపల్లి వరదరాజు, చిట్టి రెడ్డి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బైక్ ర్యాలీ



చిట్యాల( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 29, బిజెపి విజయ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర మంత్రివర్యులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి జయశంకర్ జిల్లాకు వస్తున్న సందర్భంగా గురువారం మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో జండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి చేసిన అభివృద్ధి పథకాలు ప్రతి పేద ప్రజలందరికీ చేరాయని అన్నారు. దేశ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన నరేంద్ర మోడీని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మళ్లీ గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల శక్తి కేంద్ర అధ్యక్షులు వివిధ మూర్ఛాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమంలో పాల్గొన్న సిరికొండ



శాయంపేట ఫిబ్రవరి 29 ప్రజాజ్యోతి: మండలంలోని నేరేడుపల్లి, వసంతాపూర్, అప్పయ్య పల్లి గ్రామాలలో పలు వివాహ గృహప్రవేశ శుభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మాట్లాడుతూ శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు మేడిగడ్డ సందర్శన నిమిత్తం రోడ్డు మార్గాన వెళ్తున్నందున మండలంలోని మాందారపేట స్టేజి వద్ద ఘన స్వాగతం పలకాలని మండల టిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్, పిఏసిఎస్ డైరెక్టర్ భాగ్య రమేష్ బీఆర్ఎస్ నాయకులు ఎస్కె గౌస్, సంజీవరావు, గణేష్, యువజన నాయకులు బేరుగు రాకేష్, సతీష్, విజయ్, రాజేందర్, రవి, పాల్గొన్నారు.

## క్లాస్మేట్‌కు ఆర్థిక సాయం

చిట్యాల( ప్రజా జ్యోతి )ఫిబ్రవరి 29, మండల కేంద్రానికి చెందినకుమ్మరి జితేందర్ తండ్రి కుమ్మరి నరసింహారావులు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా జితేందర్ తో పాటు పదవ తరగతి చదువుకున్న తోటి మిత్రులు 2006-7 వా బ్యాచ్ కి చెందిన స్నేహితులు ఆర్థిక సాయంగా రూ 9500 రూ. అందించి తోటి మిత్రుల మేము ఉన్నామనే భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో బండి రాజు, శ్రీపతి రాజు, గురుకుంట్ల కిరణ్, నేపాలి రాకేష్, జెట్టి రాము, చిలుముల రవికుమార్, దాసరపు సురేష్, వేణు, అనిల్, మహేందర్, షఫీ, రాజ్ కుమార్, డిజె ప్రభు, చిరంజీవి, నరేష్, కిషోర్, కిరణ్ తదితరులు ఉన్నారు.

# ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్టు

## 2.77లక్షల చోరీ సొత్తు, కారు స్వాదీనం, రిమాండ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 29, ( ప్రజా జ్యోతి ): నిలిపి ఉన్న వాహనాలే లక్ష్యంగా అద్దాలు పగలగొట్టినగదు ను దొంగలిస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర దోపిడీ దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు గురువారం మిర్యాలగూడ డి.ఎస్.పి కే.రాజశేఖర్ రాజు తెలిపారు. జిల్లా కేంద్రం లోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితుల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆయన కథనం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా బోగోల్ మండలం కప్రాలతిప్ప గ్రామానికి చెందిన కేబుల్ టీవీ ఆపరేటర్ గా పనిచేస్తున్న పిట్ల మహేష్, సుతారి పని చేసే ఆవుల రాకేష్ లు స్నేహితులు, ఈజీగా డబ్బులు సంపాదించేందుకు దొంగతనాలను అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో జనవరి 30వ తారీఖు నాడుపెద్దవూర మండలం చిన్న గూడెం గ్రామానికి చెందిన రావుల శంకర్ అనే వ్యక్తి తన టాటా ఏస్ వాహనంలో కొన్ని గొర్రెపిల్లలను తీసుకువచ్చి మిర్యాలగూడ మండలం అవంతిపురం సంతలో విక్రయించగా వచ్చిన నగదు 97 వేల రూపాయలను వాహనం క్యాబిన్ లో ఉంచి తిరుగు ప్రయాణంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎఫ్ సి ఐ వద్ద వాహనం నిలిపి సమీపంలోని హోటల్లో భోజనం చేసి వచ్చేసరికి గుర్తుతెలియని



దుండగులు డోర్ అద్దాలు పగలగొట్టి నగదును అపహరించుకుపోయారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టిన రూరల్ పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో గురువారం రూరల్ పోలీసులు బాధలాపురం గ్రామం వద్ద కోదాడ- జడ్చర్ల హైవే పై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎర్టిగా కారులో ఇరువురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతోపాటు, వాహనంలో అద్దాలను పగలగొట్టేందుకు వాడే సామాగ్రి, నగదు కనిపించడంతో వాటిపై ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పారని, వారిని స్టేషన్ కు తరలించి తమదైన రీతిలో విచారించగా కారు అద్దాలు పగలగొట్టి నగదును అపహరించుకు పోయింది తామేనంటూ,దానితోపాటు గతంలో మిర్యాలగూడ వన్ టౌన్, టూటౌన్ పరిధిలో కూడా రెండు చోరీలకుపాల్పడి నగదు అపహరించకపోయినట్లు ఒప్పుకున్నారని డిఎస్పీ



తెలిపారు. నిందితుల వద్ద రూ.2 లక్షల,77వేల నగదు, కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకొని కేసు త్వరితగతిన ఛేదించిన రూరల్ సీఐ వీరబాబు, ఎస్సై గోపతి సతీష్ వర్మ, హెడ్ కానిస్టేబుల్ వి.వి. గిరి, కానిస్టేబుళ్ళు ఏ.ప్రభాకర్ రెడ్డి,కె. సైదులు,శ్రీనివాస్ లను డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అభినందించారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు..

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

మోతె ఫిబ్రవరి 29( ప్రజాజ్యోతి) : స్వపరిపాలన దినోత్సవ వేడుకలను మోతె మండల పరిధిలోని రావిపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఎంచుకున్న ఉపాధ్యాయ, రాజకీయ శాఖలను సమర్థవంతంగా ఒక్కరోజు



పాలనలో కర్తవ్యాన్ని నిర్వర్తించడంలో ఎలాంటి కల్మిషం లేకుండా విద్యను బోధించడం అందరిని కనివిందు చేసింది. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలే కాకుండా రాజకీయ ప్రముఖులుగా, ప్రభుత్వ అధికారులుగా, తోటి విద్యార్థులు ఆకట్టుకొని విద్యాశాఖ మంత్రిగా కె.యశ్వంత్, ఎమ్మెల్యేగా ఎన్.ఆశ్చర్య, కలెక్టర్ గా ఎన్. నిరీక్షణ, డీఈఓ గా సిఎచ్. మనోజ్, హెడ్మాస్టర్ గా ఎ. అజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని చదువుకున్న స్కూలుకు పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.శ్రీధర్ రెడ్డి, ఎన్. వెంకన్న, జి. రమేష్, ఎన్. శ్రీను, ఎన్. శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మోతె ఫిబ్రవరి 29( ప్రజాజ్యోతి ): ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మోతె మండలం పరిధిలోని హుస్సేన్ బాద్ గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట





కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన ను సన్మానించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ....దైవ చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని శ్రీ అభయాంజనేయ స్వామి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నం పర బ్రహ్మస్వరూపమని అన్నని ఎవరూ వృధా చేయకూడదని కొని ఆడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు, ఎంపిటిసి ఉషా సంజీవ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సుధాకర్, దేవుల, లచ్చయ్య, లింగయ్య, బైరపంగు సుధాకర్, ఆల్డాస్ వెంకన్న, హనుమాన్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లు అనుమతి లేదు..**
**విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయానికే చేరుకోవాలి...**
**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు..**

కోదాడ టౌన్ ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) కోదాడ పట్టణంలోని కె ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న ఇంటర్ పరీక్షలు తీరును సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పరిశీలించారు....




కేంద్రాల వద్ద పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకున్న చర్యలు, పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, విద్యార్థుల హాజరు వివరాలు పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ పి. జోష్ ను అడిగితెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ పరీక్ష గదులను పరిశీలించి ,పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోదాడలో ఇంటర్మీడియట్ పరీక్షలలో భాగంగా గురువారం ఇంటర్ రెండవ సంవత్సరం కోదాడలో మొత్తం 1911 విద్యార్థులు గాను1837 హాజరయ్యారని, 74 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ సాయి గౌడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారి ఎమ్మార్వో రవికుమార్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత

నాంపల్లి,ఫిబ్రవరి,29(ప్రజాజ్యోతి): మండలంలోని నరసింహుల గూడెం గ్రామ కంఠ మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి స్థానికుల కోరిక మేరకు నాంపల్లి వైస్ ఎంపీపీ పానగంటి వెంకన్న గౌడ్ రజినీ దంపతులు రూ.2లక్షల 50వేలు విరాళంగా స్థానికులకు అందజేశారు.దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి అడగగానే స్థానికుల కోరిక మేరకు విరాళం అందజేసిన వైస్ ఎంపీపీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ కాటం వెంకటయ్య, నాగరాజు, శివరాజ్ గౌడ్, వెంకటరెడ్డి, స్వామి, మహేష్, లక్ష్మయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రమావత్ దేవి మృతి బాధాకరం.. పార్టీకి తీరని లోటు

-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్..

దేవరకొండ ఫిబ్రవరి 29, ( ప్రజా జ్యోతి) పిఏపల్లి మండలం కేశనేనిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్



పార్టీ గ్రామ అధ్యక్షుడు రమావత్ రవి తల్లి దేవి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం కేశనేనిపల్లి గ్రామంలో ఆమె చిత్ర పటానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేవి మృతి పార్టీకి లోటు అని ఆయన అన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.దేవి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్లుగురి వల్లపు రెడ్డి,తోటకురి పరమేష్,శీలం శేఖర్ రెడ్డి,వడ్లకొండ చంద్ర రెడ్డి,ఎర్ర యాదగిరి,సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రయివేట్ డిగ్రీ కళాశాలల సమస్యలపై మంత్రికి విన్నపం

కోదాడ టౌన్ ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ , పీజీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధి కళాశాలల యాజమాన్య సంఘం సభ్యులు గింజల రమణారెడ్డి , టి శ్రీనివాసరెడ్డి , కెపిబివి కుమార్ లు గురువారం రాష్ట్ర పౌరసరఫరాలు , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు . గడచిన పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రయివేట్ కళాశాలలకు ఫీజ్ రియంబర్స్ మెంట్ సకాలంలో అందకపోవడంతో యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు . గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగులు నడుపుతున్న పలు కళాశాలలు ఆర్థిక ఇబ్బందులతో సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు . ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు కళాశాలలు మూతబడ్డాయన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోని ప్రయివేట్ విద్యాసంస్థలను ఆదుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు . దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ ప్రయివేట్ విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు .



# మహిళా టైలర్స్ కు 10లక్షల రూపాయలు వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 29(ప్రజాజ్యోతి): మహిళా టైలర్స్ వర్కర్స్ కు ప్రభుత్వం పది లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్




చేశారు.గురువారం నాడు సీఐటీయూ జిల్లా కార్యాలయం లో మహిళా టైలర్ కార్మికులకు యూనియన్ రిజిస్ట్రేషన్ చేసిన సంధర్భంగా జరిగిన సమావేశం లో నెమ్మాది ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సంధర్భంగా నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలో మహిళల కృషి ఎనలేనిదని అయన కొనియాడారు.పేద మధ్యతరగతి కుటుంబాల స్త్రీలు అన్నీ రంగాలలో రాణిస్తూ కుటుంబ బాధ్యతలు చూసుకుంటున్నారు అని అలాంటి స్త్రీలకు ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్ లు ఇచ్చి ప్రభుత్వ పాఠశాల,రెసిడెన్షియల్ స్కూల్లో,కాలేజీలలో విద్యార్థిని,విద్యార్థుల యూనిఫామ్స్ టిచ్చింగ్ బాధ్యత మహిళ టైలరింగ్ వర్కర్స్ కు ఇవ్వాలని అన్నారు. దీంతో మహిళలు ఆర్థికంగా నిలబడటానికి ఆసరాగా ఉంటుందని ఆయన తెలిపారు.టైలరింగ్ వృత్తి లేని ఊరు లేదు,పట్టణం లేదని కానీ దర్జీ వాలకంటే పెద్ద పెద్ద కంపెనీలు పీస్ వర్క్ ఇచ్చి కోట్లల్లో లాభాలు సంపాయిస్తున్న వర్కర్స్ కు మిగిలేది ఏమీ లేదన్నారు.త్వరలోనే సూర్యాపేట పట్టణం లో నీ కుట్టు మిషను నడిపే మహిళలను సిఐటీయూ ఆధ్వర్యంలో సమీకరించి వారికి ప్రభుత్వ ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు చేయించేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు.ఈ సమావేశం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి మాట్లాడుతూ గత టి ఆర్ ఎస్ ప్రభుత్వం దళిత బంధు,రైతు బంధు పెట్టిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడ గత ప్రభుత్వ పథకాలు కొనసాగిస్తూ శ్రామిక మహిళా పేరుతో పది లక్షల రూపాయలతో శ్రామిక మహిళా బంధు ను పెట్టీ ఆదుకోవాలని వారు కోరారు.ప్రభుత్వం అందజేసే ఆరు గ్యారెంటీ స్కీమ్ లలో టైలరింగ్ మహిళా కార్మికులకు వర్తింప చేయాలనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములకలపల్లి ఉషా అధ్యక్షత వహించగా సరితా,కవితా, రజియా,మంగ,లక్ష్మి,అరుణ,రోషిణి,అరుణశ్రీ,మాధవి,అమీనా,జ్యోతి,కాంత తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమీక్ష సమావేశం

భువనగిరి,ఫిబ్రవరి 29(ప్రజాజ్యోతి ): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.





ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో మంచినీటి సరఫరా, సమ్మర్ లో ఉపాధి హామీ పథకంలో కూలీలకు కల్పించాల్సిన వస్తువులపై సమీక్ష సమావేశం నిర్వహిం చినట్లు తెలిపారు.పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన కల్పించారు.ఉపాధి కూలీలను ఎలా చేయించాలి,అనే విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహేసిల్దార్ అంజిరెడ్డి,ఉపాధి హామీ ఎపిఓ బాలస్వామి,స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దైవ చింతన తో మానసికప్రశాంత.

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి

మోతె ఫిబ్రవరి 29( ప్రజా జ్యోతి) గురువారం మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామంలో ధ్వజ స్తంభం, శ్రీ సీత రామంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో





కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి తో పాటు రాష్ట్ర మాజీ డిజిపి ప్రస్తుత టీఎస్పీఎస్సి చైర్మన్ మహేందర్ రెడ్డి లు ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధాలతో భగవంతుడు వేడుకొలని అన్నారు.సీత రామంజనేయ కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, వెంకటేష్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం సాయం

రాజపేట ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండల కేంద్రంలోని కొత్త కాలిని లో గౌటే ఫౌండేషన్



అధ్యక్షుడు గౌటె లక్ష్మను గురువారం మృతుడు కోంతం రాజు కుటుంబానికి 50 కిలోల బియ్యం వారి కుటుంబానికి అందజేయగా కుటుంబ సభ్యులు గౌటే లక్ష్మణ్ కు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో రాంగళ్ళ శ్రీనివాసులు, పెద్దోళ్ల ప్రభాకర్, ఎర్రగోకుల జస్వంత్, ఎర్ర గోకుల మల్లయ్య, ఎర్ర గోకుల నాగార్జున, బాల కృష్ణ, కనకయ్య, వరిమడ్ల మల్లేష్, గుర్రం బాబు, పొంటికూర చింటూ, నరసయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో శవపేటిక అందజేత



**రుద్రూర్, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ లయన్ శ్యాంసుందర్ పహడే సహకారంతో రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ విలేజ్ కమిటీ వారికి గురువారం శవపెటికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సావిత్రి లింగం బాపూజీ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ రుద్రూర్ వారు మా యొక్క గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమాలను ఇప్పటివరకు అందించారని అన్నారు. ఇప్పుడు మా విలేజ్ కమిటీ కొరకు శవపేటికను అందించడం ఎంతో గర్వకారణమన్నారు. ఇది ఎంతో విలువైన సేవ అని దీనికి సహకరించిన క్లబ్ అధ్యక్షులు లయన్ శ్యాంసుందర్ పహడే, క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ విలేజ్ కమిటీ కొరకు సహకరించిన సభ్యులు కుర్మాజీ సాయిలు, నందిగామ కృష్ణ కు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ కోశాధికారి లయన్ కేవీ మోహన్, బాపూజీ లింగం, ఎర్రోళ్ల సురేందర్, పట్ల సంతోష్, బుర్కా హన్మాండ్లు, నారోజి లచ్చయ్య, గ్రామ స్పెషల్ ఆఫీసర్ డా|| సంతోష్, పట్ల సురేష్, తెలుగాడం దత్తు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు





**రుద్రూర్, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండల కేంద్రంలోని అంగడి బజార్ లో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో గత మూడు రోజుల నుండి లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.గురువారం మాజీ స్పీకర్, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయం వద్ద ధ్వజ స్థంభం, నంది విగ్రహాలను ప్రతిష్టించారు. హెూమాలు, అభిషేకాలు నిర్వహించి పూజలు చేపట్టారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బద్దం సంజీవ్ రెడ్డి, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, ఆలయ కమిటీ నిర్వాహకులు, సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం అభినందనీయం

– సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**రుద్రూర్, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని అక్బర్ నగర్ గ్రామంలో నూతన వ్యవసాయ డిగ్రీ కళాశాల మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రానున్న కాలంలో ఇంజనీరింగ్ టెక్నాలజీలో వ్యవసాయంలో కూడా ఆధునిక పద్ధతిలో దిగుబడులు, వ్యవసాయంలో మెలుకువలు సాధించడానికి విశ్వవిద్యాలయాలు చాలా అవసరమన్నారు. కావున స్థానిక విద్యార్థుల ఆకాంక్షను నెరవేరుస్తున్నందుకు రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున, తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, పార్టీ ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, ఎంపిటిసి అనీల్ పటేల్, గౌస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి కార్తీక్, పార్వతి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంబాబు, తిగుల్ల గంగామణి వరప్రసాద్, సయ్యద్ ముల్తాని, లాల్ మొహమ్మద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయండి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 29.** గురువారం రోజున బిజెపి భిక్కనూర్ మండల నాయకులు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నేడు శుక్రవారం రోజున కామారెడ్డి జిల్లాలో విజయసంకల్ప (బస్సు) యాత్రను నిర్వహిస్తారని ఈ కార్యక్రమాన్ని గర్గుల్ గ్రామం నుండి కామారెడ్డి జెపిఎన్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ అనంతరం జెపిఎన్ చౌరస్తాలో బహిరంగ సమావేశం ఉంటుందని. కామారెడ్డి జిల్లాలో బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి గెలిచిన మొదటి బహిరంగ సమావేశాన్ని కామారెడ్డి జిల్లా కార్యకర్తలు మరియు ప్రజలు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని. బిజెపి నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గోల్కొండ శ్రీనివాస్ రెడ్డి, భిక్కనూర్ మండల ప్రధాన కార్యదర్శి వల్లకొండ రవీందర్ రెడ్డి, భిక్కనూర్ మండలం ఉపాధ్యక్షుడు అరిగే నర్సింలు, భిక్కనూర్ మండల కార్యవర్గ సభ్యులు నాగర్తి నరేందర్ రెడ్డి, భిక్కనూర్ ఉపాధ్యక్షుడు గంధం రాజు,భిక్కనూర్ ఓబిసి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రకు ఘనస్వాగతం పలుకుదాం



**రాజంపేట్ ఫిబ్రవరి 29(ప్రజాజ్యోతి):** రాజంపేట మండల బిజెపి కార్యకర్తల సమావేశంలో రాజంపేట బిజెపి మండల అధ్యక్షుడు దేవిరెడ్డి గంగారెడ్డి మాట్లాడుతూ.. బిజెపి విజయ సంకల్పయాత్ర కామారెడ్డి నియోజకవర్గంలోకి శుక్రవారం అడుగు పెడుతున్న సందర్భంగా రాజంపేట మండలంలోని అన్ని గ్రామాల బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో రాజంపేట మండలం బిజెపి కాషాయ సైనికులం ఘనస్వాగతం పలుకుదాం అని పిలుపునిచ్చారు.కామారెడ్డి బీజేపీ సత్తా మరో మారు చాటుదాం అని పిలుపును ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవిరెడ్డి గంగారెడ్డి,జనరల్ సెక్రెటరీ పీట్ల శ్రీనివాస్,బీజేవైఎం అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మండల ఓబీసీ అధ్యక్షుడు పందుల చిన్నస్వామి, వివిధ గ్రామాల అధ్యక్షులు గుర్రాలరాము, రమేష్, ప్రవీణ్, నరసింహులు, స్వామి, రాజిరెడ్డి, లక్ష్మణ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలలో సానిటేషన్, తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలి

– పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఎంపీడీఓ రాజేశం



**రాజంపేట్ ఫిబ్రవరి 29(ప్రజాజ్యోతి):** రాజంపేట్ మండలకేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో గ్రామాలలో సానిటేషన్, తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ రాజేశం సూచించారు. యమ్జియన్ఆర్ఈజిఎస్ లేబర్ టర్నవర్ పెంచాలని,మొక్కలకు నీరు పట్టుట అలాగే మార్చ్ మూడో తారీకు నాడు పల్స్ పోలియో కార్యక్రమం ప్రతి గ్రామ పంచాయతీలో జరపాలని తగు సూచనలు పంచాయతీ కార్యదర్శులకు జారీ చేయడమైనది.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఘురాం,ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టిఏలు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయంతో పాటు చేపల పెంపకం చేపట్టి లాభాలు సాధించాలి

– కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 29.** రైతులు వ్యవసాయంతో పాటు చేపల పెంపకం చేపట్టి లాభాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. రామారెడ్డి మండలం పోసానిపేటలో మహిళా రైతులక్ష్మి తన పొలంలో ఫిష్ పాండ్ ఏర్పాటుచేసి చేపల పెంపకం చేపట్టారు. ఫిష్ ఫండ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన పాడి పశువులు, చేపల పెంపకం చేపట్టి ఆదాయాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని కోరారు. రైతులక్ష్మి చేపల పెంపకానికి పెట్టిన పెట్టుబడి వివరాలు, వచ్చిన ఆదాయం వివరాలను తెలియజేశారు. చేపల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ చందర్, ఎంపీడీవో సవిత రెడ్డి, డిపిఎం రమేష్ బాబు, ఏపీఎం ప్రసన్నకుమార్, సమన్వయకర్తలు దుర్గా దాస్, ప్రతాప్, భూమేష్, వివో ఏలు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన కాదేపురం గంగారం

**బాన్సువాడ : ప్రజా జ్యోతి: ఫిబ్రవరి 29** తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా ఎన్నికైన కే. శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగారం హైదరాబాద్ లో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రంలోని ఆయా పత్రికలలో పని చేస్తున్న జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గంగన్న పేర్కొన్నారు.



## శ్రీ ఖండే రాయ మహా దేవత ఏక వింసతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సురేందర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 29** సదాశివనగర్ మండలం ఉత్నూర్ గ్రామంలోని శ్రీ ఖండేరాయ మహాదేవతా ఏక వింసతి(21వ) వార్షికోత్సవంలో పాల్గొని స్వామీ వారిని దర్శించుకొని అనంతరం శ్రీ కండేరాయ మహాదేవుని మండాళమ్మ వారి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమానికి హాజరైన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వెంట మండల నాయకులు మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రావు, సొసైటీ చైర్మన్ కమలాకర్ రావు, శ్రీనివాస్ నాయక్, సాయగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, రవి, ఎంపీటీసీ రామ్ చందర్ రావు, ఉత్తునూర్ గ్రామ సర్పంచ్ సాయవ్వ రాములు, ఉపసర్పంచ్ శివ, వీడీసీ అధ్యక్షుడు నరేందర్ రావు,బిఆర్ఎస్ గ్రామధ్యక్షుడు శ్రీకాంత్, రాజు, శ్రీకాంత్, కార్తీక్, పరమేష్, సతీష్, మోతె రాజు, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహణ

– కలెక్టర్ జితేష్ పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 29.** ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటుచేసిన మౌలిక వసతులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హేమచంద్ర, ఎమ్మార్వో మహేందర్, అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ మొరం తవ్వకాలను అడ్డుకున్న ఎమ్మార్వో లత



**బాన్సువాడ: ప్రజా జ్యోతి: ఫిబ్రవరి 29** బీర్కూర్ మండలం అన్నారం శివారులో అనుమతులు లేకుండా అక్రమ మొరం రవాణా ను అడ్డుకున్న ఎమ్మార్వో లత. ఒక జెసిబి, టిప్పర్ పట్టుకొని, పోలీస్ శాఖకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో లతా మాట్లాడుతూ... అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ ఇసుక, మొరం తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవిన్యూ, మైనింగ్ శాఖ అనుమతి లేనిది అక్రమ ఇసుక, మొరం తవ్వకాలు జరపరాదన్నారు. ఎవరికైనా ఇసుక, మొరం అవసరం ఉంటే పర్మిషన్ తీసుకొని, తీసుకుపోవచ్చు అన్నారు. ఎవరైనా చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలతో పాటు, సంబంధించిన వాహనాలను జప్తు చేస్తామని హెచ్చరించారు. అక్రమ తవ్వకాలపై పోలీస్ శాఖ నియంత్రించాలని ఆదేశించారు .ఎవరైనా అక్రమ ఇసుక, మొరం తవ్వకాలు జరిపితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు కోరారు.

## ఆరు నెలల్లో నేను దళితుడిని కాదని నిరూపించకపోతే హన్మంతు షిండే జైలుకెళ్లడం ఖాయం

– దళిత బందు పథకంలో దళితులను దోచుకున్న దళిత ద్రోహి హన్మంతు షిండే

– మాదిగ దండోరా నియోజకవర్గ సభలో

జుక్కల్ శాసనసభ సభ్యులు తోట లక్ష్మీకాంతరావు ఘాటు వ్యాఖ్యలు



**బిచ్కుంద ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం శేకపుర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జుక్కల్ నియోజకవర్గ స్థాయి దళిత దండోరా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జుక్కల్ శాసనసభ సభ్యులు తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంతు షిండే పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు నియోజక వర్గంలోని నిజాంసాగర్ మండలంలో దళిత బంధు పథకంలో దళితుల వద్ద కమిషన్లపై కక్కుర్తి పడ్డ దళిత ద్రోహి హనుమంతు షిండే అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉంటూ దళితుల కోసమై ఏనాడు పాటుపడని దళిత ద్రోహి మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే అని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల ద్వారా ఎన్నికైన నన్ను అసలు నేను దళితుడినే కాదని ఆరు నెలలలో తనను ఎమ్మెల్యే పదవి నుంచి దించేస్తాననడం హాస్యాస్పదమన్నారు. చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఆరు నెలలలో తనను ఎమ్మెల్యే పదవి నుంచి దించ లేనట్లయితే మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఘాటుగా వ్యాఖ్యానించారు. 15 సంవత్సరాల హనుమంత్ షిండే పరిపాలనలో మాదిగ జాతి సమూల నాశనానికి గురైందని అంటూనే రానున్న రోజులలో మాదిగ జాతి సంక్షేమానికై అన్ని విధాలుగా తాను సిద్ధంగా ఉన్నానని పుట్టిన జాతి కోసమై సేవ చేయడానికి తాను ఎప్పుడు సిద్ధమేనని తన జాతి బిడ్డలైన మాదిగలు ఏ అవసరమొచ్చిన అర్ధరాత్రి అయినా తనను సంప్రదించవచ్చని సభాముఖంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ స్థాయి దండోరా నాయకులు శేకపూర్ తుకారం, నాగేశ్వర్, సాయి కర్ణ, దేవిదాస్, హనుమంతు బోడికే తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

– జిల్లా ఎస్పీ, సీహెచ్ సింధు శర్మా



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 29.** కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని మార్చ్ 1వ తేది నుండి 07 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్.పి. సిహెచ్.సింధు శర్మా ఐ.పి.ఎస్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదు అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదు అని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

## విజయ సంకల్ప యాత్రకు తరలిన పేట బిజెపి శ్రేణులు



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి: నారాయణఖేడ్‌లో నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రకు పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో గురువారం ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు నాయకులు సభకు తరలి వెళ్లారు.. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు కూడా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.. మోడీ నేతృత్వంలో భారత్ ప్రపంచ దేశాల్లోనే నెంబర్ వన్ గా గుర్తింపు పొందుతుంది అన్నారు.. మూడోసారి కేంద్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేందుకు బిజెపి నీ గెలిపించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ అనిల్ సంగమేశ్వర్ బుగుడాల కృష్ణ.. ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు.

## భరత్ నగర్ శివ మందిరంలో ఘనంగా శివ స్వాముల పడిపూజ



జహీరాబాద్, ఫిబ్రవరి 29( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణంలో మున్సిపల్ పరిధిలోని భారత్ నగర్(తమ్మడ్ పల్లి) లో శివాలయం మందిర అధ్వర్యంలో శివ స్వాముల మహా పడి పూజా కార్యక్రమం శివ స్వాములు ఘనంగా నిర్వహించారు. శివ స్వాములు భక్తి శ్రద్ధలతో మహా పడి పుజ్యా కార్యక్రమం నిర్వహించారు.ముందుగా గురు స్వామి మైపాల్ రెడ్డి పూజ్య కార్యక్రమం నిర్వహించి, అనంతరం శివ స్వాములు పనెండు మెట్ల కోపూజ్య కార్యక్రమం నిర్వహించి భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ పూజ్య కార్యక్రమా నికి శివ స్వాములు జహీరాబాద్ శివ స్వాములు, చుట్టు ప్రక్కల గ్రామ శివ స్వాములు పాల్గొని భక్తితో భజన కార్యక్రమాలు నిర్వహించారు. శివ స్వాముల పడి పూజ్య కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు శివ స్వాముల భజనలో నిమగ్నమయ్యారు. భారత్ నగర్ శివాలయం మందిరంలో శివనామ స్మరణతో మారుమోగింది. పూజా కార్యక్రమం అనంతరం శివ స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ముదిరాజ్ శ్రీకాంత్, విక్రమ్ స్వామి, కృష్ణా రెడ్డీ, నాని, సీ హెచ్ మైపాల్, సంతోష రెడ్డీ, మల్లేష్ యాదవ్, కాలనీ వాసులు ముదిరాజ్ పండు, గొల్ల చంద్రప్ప, సిద్ధ రెడ్డీ, పండు రంగా రెడ్డీ, గోపాల్ రెడ్డీ, నర్సింహా రెడ్డీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఫలితాలను బయటకు చాటుతాం

* కేసీఆర్ చొరవతో స్వ రాష్ట్రంలో అభివృద్ధి
* దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

తొగుట ఫిబ్రవరి29 (ప్రజా జ్యోతి ): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం.జరిగిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తొగుటలో వ్యవసాయ మార్కెట్ లో గురువారం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో ఆకుపచ్చ తెలంగాణ కోసం ప్రాజెక్టు ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు..ఉత్తర తెలంగాణకు గుండెకాయ లాంటి ప్రాజెక్టు మీద కాంగ్రెస్ నాయకులు అవినీతి ఆరోపణలు చేయడం హేయనీయమన్నారు.నేడు యాసంగి పంట పొలాలు ఎండిపోతున్నాయని, రాజకీయాలు పక్కన పెట్టి సాగునీళ్లు అందించి రైతులను ఆదుకునే ప్రయత్నం చేయాలన్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో వాస్తవాలను ప్రజలకు వివరించడానికే మేడిగడ్డ. పర్యటన చేయడం జరుగుతుందన్నారు.దేశానికి పట్టుకొమ్మలు పల్లె సీమలని ఆనాడు మహాత్మా గాంధీ చెప్పిన నినాదాన్ని నేడు కేసీఆర్ నిజం చేశారన్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన పంచాయతీ రాజ్ చట్టం తీసుకువొచ్చిన కేసీఆర్ వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి వాటి బలోపేతం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ ద్వారా చెరువు కుంటలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సాగునీటి సౌకర్యం, 24గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా పథకాలతో గ్రామాల్లో పచ్చని పంట పొలాలతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడిందన్నారు. పొద్దు తిరుగుడు ధాన్యం ను తొగుట వ్యవసాయ మార్కెట్ కు తీసుకువొచ్చి మద్దతు ధర రూ.6760 పొందాలని రైతులకు సూచించారు.. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మార్కుపెడ్ డీఎం క్రాంతి,సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, కుర్మ యాదగిరి, తహసీల్దార్ శ్రీకాంత్, మార్కెట్ కార్యదర్శి స్వామి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కో అప్షన్ సభ్యులు ఎండీ కలీమొద్దీన్, ఎంపీటీసీలు సుతారి లలిత రమేష్, వేల్పుల స్వామి, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, ఎం చంద్రారెడ్డి, బక్క కనకయ్య, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, బోధనం కనకయ్య, మంగ నర్సింహులు, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పోచయ్య, భిక్షపతి, అనిల్, అశోక్, వెంకట్, సుభాష్, బాలరాజు, బైరా గౌడ్, ఎల్లం, పులి రాజు, రమేష్ గౌడ్, నర్సింహులు గౌడ్, పాల్గొన్నారు.



# సిద్దిపేటను చార్మినార్ జోన్‌లో కలపాలి

* మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పించిన టిఎన్జీవో సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్ కోమండ్ల విక్రం రెడ్డి



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గురువారం రాష్ట్ర సచివాలయం లో సిద్దిపేట జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయంలో అన్ని విషయాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రిదృష్టికితీకెళ్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లా చార్మినార్ జోన్లో మెదక్ సిద్దిపేట రాజన్న సిరిసిల్ల జోన్ లో కలపడం వల్ల ఉద్యోగులు ప్రమోషన్లలో గాని మిగతా విషయాలలో గాని నష్టపోయారని 317 మీద ఉపసంఘం లో సభ్యులైన మంత్రి పొన్నం ప్రభాకర్ వినతి పత్రం సమర్పించడం జరిగిందని దీనికి మంత్రి సానుకూలంగా స్పందించడంతో టీఎన్జీవోస్ సిద్దిపేట జిల్లా పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ దీనిద్వారా నిరుద్యోగులకు కూడా మంచి అవకాశం ఉంటుందని హైదరాబాద్ అతి సమీపంలో ఉన్న సిద్దిపేట జిల్లాను రాజన్న సిరిసిల్ల జోన్ లో కలపడం ఏరకంగా సహేతుకం కాదని అలాగే మల్టిజోన్లో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ఉద్యోగులు వెళ్లాల్సి రావడం జరిగిందని చార్మినార్ జోన్ లో కలపడం ద్వారా ఉద్యోగులకు నిరుద్యోగులకు ఎంతో ఉపయోగ కలుగుతుందని దీని మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కూడా కోరడం జరిగిందని తెలియజేశారు.

# ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదు

* అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు రుణాలు ఇవ్వాలి
* వెంటనే పట్టాలు ఇవ్వకుంటే ప్రభుత్వ భూముల్లో మేమే జెండాలు పాతి ఆక్రమిస్తాం



జహీరాబాద్, ఫిబ్రవరి 29( ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నేడు స్థానిక ఈద్గా ఎడ్ల బజార్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ప్రజా నాట్యమండలి కళా కారులతో ఆటపాటలతో ఎర్రజెండా లతో జహీరాబాద్ ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి ఎర్రజెండాలతో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సీనియర్ అసిస్టెంట్ సుభాష్ కి వినతి పత్రం మరియు 2500 దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈ టి నరసింహ మాట్లాడుతూ.... గతంలో 10 సంవత్సరాల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని ఆశలు చూపి నామమాత్రంగా కొందరికి మాత్రమే ఇచ్చి అర్హులైన పేదలందరికీ విస్మరించిందని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్నటువంటి ఆరు వారంటీలను సమర్థిస్తూనే ఉచిత బస్సు 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు మాదిరిగానే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించు కోవడానికి రుణాలు ఇస్తే ఇల్లు ఉంటే 200 యూనిట్ల కరెంటు 500 రూపాయలకే సిలిండర్ పెట్టుకోవ డానికి వీలుంటుందని ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి కొద్దిరోజులు అయినప్పటికీ పలు హామీలు నెరవేర్చినటువంటి తీరును సిపిఐ హర్షిస్తుంది అన్నారు. అదే విధంగా ఇంటి అద్దెలు చెల్లించలేక పెరిగిన ధరలతో నిత్యవసర వస్తువులు కొనలేక అద్దె ఇళ్లలో దుర్భర జీవితాన్ని సాగిస్తున్న అరువైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి రుణాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కుటుంబాలు పెరిగి చిన్న చిన్న ఇండ్లలో నాలుగు ఐదు కుటుంబాలు నివసిస్తున్న పరిస్థితి ఉందని ప్రభుత్వం సంబంధిత మంత్రి జిల్లా అధికారులు వెంటనే స్పందించి జహీరాబాద్ నియోజకవర్గం లో అర్హులందరికీ పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాల్లో జెండాలు పాతి స్థలాలను ఆక్రమించు కుంటామని ఆయన తెలిపారు. ఇప్పటికే ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్ ఆర్డీవో జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే సంబంధిత మంత్రులకు ప్రభుత్వానికి అర్హులైన వారి జాబి తాను దరఖాస్తులను అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, సిపిఐ జిల్లా నాయకులు అజారుద్దీన్, ఆనంద్, మహబూబ్ ఖాన్, అశోక్, రుబీనా బేగం, చిరంజీవి, సయ్యద్, తాజుద్దీన్, నర్సింలు, కాజా, సయ్యద్ లతీఫ్, ఆసిన్, అజీజ్, అశ్వ రాజు, శంకర్, షహీన్ బేగం, మధుమాల, లక్ష్మి లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించబడతాయి

* మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: ఫిబ్రవరి.29: తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా కే.శ్రీనివాస్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలియజేసిన టి యుడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ,టియుడబ్ల్యూజే సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి, టియుడబ్ల్యూజే. ఉమ్మడి మెదక్ జిల్లా హెల్త్ కమిటీ మెంబర్. మెంగర్తి సుధాకర్. సిద్దిపేట జిల్లా నాయకులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు,మధుకర్, ఈ కార్యక్రమం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి వరకు జర్నలిస్టుల సమస్యల గురించి ఎంతోమంది యూనియన్ నాయకులు అకాడమీ చైర్మన్ పోరాడారు కానీ అందరి భాగస్వామ్యంతో, పోరాటంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కూడా మీడియా అకాడమీ చైర్మన్ అనుకున్న స్థాయిలో పనిచేయలేకపోయారు నిధులు కూడా 100 కోట్లు కేటాయించి 42 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు.ఇక గత ప్రభుత్వాలకు మీడియా వాళ్ళ సమస్యలు గానీ వారి యొక్క జీవన విధానంలో వారు ఎదుర్కొనే సవాళ్ళపై గానీ అవగాహన లేకపోవడం వల్ల జర్నలిస్టులు ఆర్థికంగ,సామాజికంగా వెనుకబడిపోయారని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యల మీద ఎంతో క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉన్నారని వారితో ప్రత్యేకంగా మాట్లాడితే గానీ తెలియలేదని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధి కోసం వారు చేసిన సూచనల మేరకు జర్నలిస్టుల ప్రతి సమస్యలు పరిష్కారం చేసే విధంగా తాను కృషి చేస్తానని ఆ నమ్మకం తనకు ఏర్పడిందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రమాదకర బీజేపీని వచ్చే ఎన్నికల్లో ఓడిద్దాం



సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: కుల,మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తూ,ప్రజా అభివృద్ధిని గాలికి వొదిలేసిన బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు.సంస్కారం లేకుండా నోటికి ఏది వస్తే అది మాట్లాడుతూ తల్లులందరిని అవమానపరిచేలా మాట్లాడిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపీ బండి సంజయ్ వెంటనే తల్లులందరికి సమాధానం చెప్పాలని పవన్ డిమాండ్ చేశారు.గురువారం రోజున సిద్దిపేట లోని ఎడ్ల గురువారెడ్డిభవన్ లో ఆయన సీపీఐ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి రాక ముందు విదేశాల్లో ఉన్న నల్ల ధనాన్ని వెనక్కి తీసుకొచ్చి దేశంలో ప్రతి పేదవాడి అకౌంట్ లో 15 లక్షల రూపాయలు జమ చేస్తా అని ప్రజలను మభ్యపెట్టారని, యువతకు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు..మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 247 ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడ్డాయని,నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడంతో యువతరాన్ని ఉత్పత్తి లేని కూలీలుగా మారుస్తున్నారని అన్నారు..వ్యవసాయ రంగంలో మూడు నల్లచట్టాలని తీసుకొచ్చి రైతులని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కార్మికులు అనేక పోరాటాలు,త్యాగాలు చేసి సాధించుకున్న 44 లేబర్ చట్టాలను 4 కోడ్ లాగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని,శాస్త్రీయ పరిజ్ఞానం లేని విద్యా విధానాన్ని అమలు చేయడానికి నూతన విద్య విధానం-2020 తోసుకొచ్చి విద్యార్థి రంగాన్ని కూడా నిర్వీర్యం చేసే విధంగా ఈ భాజపా ప్రభుత్వం పూర్తిగా ప్రజా,విద్యార్థి, యువజన, మహిళ,రైతు,కార్మిక,ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆయన మండిపడ్డారు. బీజేపీ నాయకులు ప్రజా హిత యాత్ర పేరుతో గ్రామాల్లో తిరుగుతూ నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజల్లో కుల,మత విద్వేషాలు రెచ్చగొడుతూ అయోధ్య రాముడిని,కృష్ణుడి పేరుతో రాజకీయలు చేస్తూ ఒళ్ళు మరిచి మాట్లాడుతున్నారని,బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ రాజకీయంగా మాట్లాడల్సింది పోయి స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని తల్లిని అవమానించారని ఈ మాటలకు బదులుగా బండి సంజయ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు..వచ్చే ఎన్నికల్లో ఈ ప్రమాదకరమైన బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే దేశ ప్రజలు దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఓడించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్,జిల్లా కౌన్సిల్ సభ్యు లు గజాభీ ముకార్ బన్సీలాల్, జేరిపోతుల జనార్ధన్, నాయకు లు బెక్కంటి సంపత్ లు ఉన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలి

ఎస్ఎస్ఎఫ్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్



హుస్నాబాద్, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి ): విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలని సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ నాయకుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. సిద్దిపేట్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఎస్సై తోట మహేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు వ్యక్తిత్వ వికాసం, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి నరేష్ హాజరై మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదృష్టకరమని విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా మోసం చేస్తున్నారని అన్నారు. దయ్యాలు, భూతాలు, మంత్రాలు బూటకమని సైన్స్ ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలని తెలిపారు. విద్యార్థి దశలోని ఉన్నత చదువులతో మీతల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతి పై కిరోసిన్ తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచిని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం, లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మనెమ్మ, ప్రిన్సిపల్ మమత, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల మున్సిపల్ అభివృద్ధికి కృషి

చేర్యాల ప్రజాజ్యోతి : చేర్యాల మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా.. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పాలన చేపట్టాలి.. అప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.గురువారం చేర్యాల పట్టణ మున్సిపాలిటీ 2024-25 ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూప రాణి అధ్యక్షతన, ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కమిషనర్, సిబ్బందితో కలిసి పట్టణానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల గురించి ఈ బడ్జెట్ సమావేశంలో చర్చించారు..ఈ సందర్భంగా కౌన్సిలర్లు వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలు తెలుపుతూ..పట్టణాభివృద్ధికి సలహాలు, సూచనలు చేశారు.

### కౌన్సిల్ తీర్మానం పొందితేనే పనులు చేపట్టాలి

కౌన్సిల్ తీర్మానం పొందిన తరువాతనే అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే పల్లా సూచించారు. పన్నులు కొంత మంది చెల్లించిన కూడా చెల్లించలేదని నోటీసులు వస్తున్నాయని తమ దృష్టికి వచ్చింది..వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలి..మున్సిపల్ అభివృద్ధికి, ప్రజా సమస్యలను నెరవేర్చడానికి ఏమి చేయాలో ఆలోచించాలన్నారు..మధ్యలో నిలిచి పోయిన అభివృద్ధి పనులను సవ్యంగా సాగేందుకు సహకరించాలని కోరారు. కౌన్సిలర్లు ప్రజల్లో ఉంటు వార్డుల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారించాలన్నారు. అనంతరం అధికారులు కూడా నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో విధులు నిర్వర్థించాలన్నారు.అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ. అందరం ఐక్యంగా ఉంటూ చేర్యాల మున్సిపల్ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు.



# శివరాత్రి నేపథ్యంలో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలి

పొన్నం ప్రభాకర్ కు లేఖ

హుస్నాబాద్, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి): పాలకవర్గం లేక ఈవో సరిగా ఉండకుండా దేవస్థాన అభివృద్ధి గురించి పట్టించుకోక పోవడంతో పొట్లపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభు రాజరాజేశ్వర దేవాలయం అభివృద్ధికి నోచుకోవడం లేదని భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా ఉపాధ్యక్షులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. జిల్లాలో ఎన్నో ఆలయాలు అభివృద్ధి చెందుతుంటే హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో వెలిసిన స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయము ఎందుకు అభివృద్ధి అవుతలేదో గత పాలకులు గానీ ఇప్పటి పాలకులు గాని తెలుసుకోవాలని దేవస్థాన అభివృద్ధి సమస్యలు తొలగాలంటే వెంటనే ఆలయ కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే పొన్నం పొన్నం ప్రభాకర్ కు లేఖ రాసినట్లు వెల్లడించారు. గతంలో కూడా గత పాలకులు నిర్లక్ష్యంతోనే అభివృద్ధి కమిటీ, పాలకవర్గం గానీ ఏర్పాటు చేయకపోవడంతోనే పొట్లపల్లి దేవస్థానము నిర్లక్ష్యానికి గురి కావాల్సి వచ్చింది కాబట్టి ఇప్పటికైనా కొత్త ప్రభుత్వంలో మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ వెంటనే పట్టించుకోని పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. శివరాత్రి ఏర్పాట్ల గురించి అధికారుల సమావేశం ఏర్పాటుచేసి అధికారులను ఎలాంటి లోటు లేకుండా చూసుకోవడం చెప్పడం కాదు దేవస్థాన అభివృద్ధి, దేవస్థానం యొక్క లోటుపాట్లు తెలియజేస్తూ అభివృద్ధి దిశలో జిల్లాలో అగ్రగామి దేవస్థానం కావాలంటే మీకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ ఆపద మొక్కుల వాడు స్వయం భూ రాజరాజేశ్వర స్వామి నిర్లక్ష్యం కాకూడదని తెలిపారు. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలోనే కొత్తకొండ తర్వాత హుస్నాబాద్ పొట్లపల్లి స్వయం భూ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానము కాబట్టి అభివృద్ధికి కూడా ఎండోమెంట్ ద్వారా నిధులు కేటాయించాలని శాశ్వత పరిష్కారాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కలిసిన టియుడబ్ల్యూజె నాయకులు

వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 29(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డిని గురువారం పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా వికారాబాద్ టి.యు.డబ్ల్యూ.జే(ఐజేయు) యూనియన్ జర్నలిస్ట్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో నెలకొన్న జర్నలిస్ట్ ల



సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఇటీవల చౌడపూర్ మండల సూర్య దినపత్రిక విలేఖరి ఉదయ్ శంకర్ గుండెపోటుతో మృతి చెందిన విషయం చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అకాడమీ తరపున వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ఆయన స్పందిస్తూ మార్చి 5వ తేదీ తర్వాత ప్రెస్ అకాడమీ కార్యాలయంలో అన్ని విషయాలు సమగ్రంగా చర్చించి తగిన న్యాయం చేద్దామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, జిల్లా కోశాధికారి కే.రాఘవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పీ.చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## వింటేజ్ సెంట్రల్ స్కూల్ లో సైన్స్ ఫేర్ ప్రారంభం

### చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

మోమిన్ పెట్ ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) మోమిన్ పెట్ మేజర్ న్యూస్ వికారాబాద్ జిల్లా మోమి న్ పేట్ మండల కేంద్రంలోని గురువారంవింటేజ్ సెంట్రల్ స్కూల్ లో సైన్స్ ఫేర్ కు ముఖ్య



అతిథి గా చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర రెడ్డి. హాజరై వెంటేజ్ సెంట్రల్ స్కూల్లో సైన్స్ పేర్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల చదువుతో పాటు ఆరోగ్యం మరియు పరిశుభ్రత చాలా ముఖ్యం అని అన్నారు. ప్రతి యొక్క విధ్యార్థి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారుభారతదేశంలో విద్యారంగం అభివృద్ధి చెందాలంటే ప్రధాన మంత్రి మోడి వల్లనే సాధ్యం అవుతుందని అన్నారు. కాబట్టి ఈసారి మోడి ని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉన్నదనీ తెలిపారు. ఈ సందర్భంగా మోమీన్ పేట లోని ప్రభుత్వ పాఠశాలలో పలువురు ప్రతిభ కనబరిచిన విధ్యార్థులకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ తరపున స్కాలర్షిప్ లను మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారుఈకార్యక్రమం లో మండల బిజెపి పార్టీ అధ్యక్షులులక్ష్మారెడ్డి స్కూల్ కరెస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి, శ్రీమతి అనిత శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జున్, మాజీ ఉపాధ్యాయుడు మల్లయ్య, ఉపాధ్యాయులుతో పాటు పలువురు గ్రామ పెద్దలు నాయకులు నరసింహారెడ్డి మైపాల్ శేఖర్ బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా.

### - స్పెషల్ ఆఫీసర్ రత్న ప్రసాద్.

ధారూర్ ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని స్పెషల్ ఆఫీసర్ రత్న ప్రసాద్





అన్నారు.మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో గురువారం నాడు పర్యటించి సమస్యలను గుర్తించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ... వికారాబాద్ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు ఒక్క కోటి రూపాయల నిధుల మంజూరు కోసం ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన తెలిపారు.గ్రామంలో మురుగు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రం చేయాలని గ్రామపంచాయతీ వర్కర్ లకు సూచించారు.గ్రామంలో 60 వీధిలైట్లు పాడైనట్లు తమ దృష్టికి వచ్చిందని వీధిలైట్లను బాగు చేయించి వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తామని అలాగే గ్రామంలో మేజర్ సమస్యలను గుర్తించినట్లు వీటికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను బాగు చేస్తామని ఆయన అన్నారు.గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని మీ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా వచ్చా గ్రామాన్ని సమస్యలు లేకుండా పై అధికారుల సహకారంతో తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు.ఆయన వెంబడి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల్లి వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు కే,రమేష్ ఉన్నారు.

# అదనపు సంపాదన కోసం బైకుల చోరీ

- 12 ద్విచక్ర వాహనాల స్వాధీనం
- నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ కు తరలింపు
- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి

తాండూర్ ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి: అధిక సంపాదన చేయాలనే అత్యాశతో ఓ




ద్విచక్ర వాహన మెకానిక్ వాహనాలు అపహరించుకొని సంపాదించు కోవచ్చానే ఉద్దేశంతో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్నట్లు తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి, రూరల్ సిఐ అశోక్,స్థానిక ఎస్సై విఠల్ రెడ్డి, లు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ లోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ గురువారం తెల్లవారుజామున




టీఎస్ 07 ఈడీ 1012 గల వాహనపై వెళుండగా అనుమానించిన పోలీసులు తనిఖీలో భాగంగా వాహనాన్ని నిలిపివేసి వాహన పత్రాలు లైసెన్సు వంటి వాటిని పరిశీలించేందుకు అడిగిన పోలీసులకు అసలు నిజం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. చోరీకి పాల్పడిన నిఖిల్ అనే వ్యక్తి వృత్తిరీత్యా బైక్ మెకానిక్ కర్ణాటక రాష్ట్రం సేయడం తాలూకా కురుకుంటా గ్రామానికి చెందిన వాడుగ గుర్తించినట్లు తెలిపారు. తనిఖీ చేసిన సమయంలో గౌతాపూర్ గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనం టిఎస్ 07 ఈడి 1012 ద్విచక్ర వాహనాన్ని గౌతాపూర్ ఎక్స్ రోడ్ వద్ద దొంగిలించి ఆ వాహనంపై వెళుతున్నట్లు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు నిజం చెప్పినట్లు విలేకరుల ముందు వివరించారు. వాహనాలను దొంగిలించి అట్టి ద్విచక్ర వాహనాలను తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ శివారులోని ఓ పాడుబడిన షెడ్డులో దాచి ఉంచినట్లు తెలియడంతో హెడ్ కానిస్టేబుల్ దస్తప్ప, మరో ముగ్గురు కానిస్టేబులు అశోక్,ప్రతాప్ సింగ్, శ్రీ వాసవ లు దాచి ఉంచిన 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. దీంతో హెడ్ కానిస్టేబుల్ దస్తప్ప కానిస్టేబుళ్లను అభినందించిన డి.ఎస్.పి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఇట్టి సమావేశంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చెరువు శిఖములోకి ప్రవేశిస్తే చర్యలు తప్పవు

- కబ్జా చేస్తే ప్రభుత్వాన్ని నిబంధనలకు విరుద్ధం
- భూ నిర్వాహుకుడి నోటీసులు జారీ చేస్తాం
- చిట్టి ఘనపూర్ చెరువు శిఖం భూమి సర్వే పూర్తి
- రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారుల హెచ్చరిక

తాండూరు ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి : సరిహద్దు ప్రాంతాలను చెందిన భూ నిర్వాసితులు చెరువు సీకం భూమిలోకి ప్రవేశించి కబ్జాకు పాలు పడితే చర్యలు తప్పవని రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కంచ ఏర్పాటు చేసిన చెరువు భూమికి విముక్తి లభించింది . వివరాల్లోకి వెళితే. తాండూర్ మండలం చిట్టిఘనాపూర్ గ్రామ శివారులోని చెరువును కొందరు ఆక్రమించుకుంటున్నారని వచ్చిన ఫిర్యాదుల మేరకు గ్రామస్తులతో కలిసి తాండూర్ డివిజనల్ సర్వే అధికారి శ్రీహరి, రెవెన్యూ అధికారులతో కలిసి సర్వే నిర్వహించారు. చెరువు నీటి నిలువ ఉండే శిఖం భూమి 30 ఎకరాల విస్తీర్ణంలో ఉందని సర్వే అధికారులు గుర్తించారు. నిబంధనల ప్రకారం 25 ఎకరాలపై విస్తీర్ణంలో ఉన్న చెరువు అంచు బాగాన సుమారు 30 మీటర్ల వరకు కంచ కాని కట్టడాలు కానీ ఏర్పాటు చెయ్యొద్దని భూనిర్వాసితుడికి సూచించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారి శ్రీహరి మాట్లాడుతూ సెరువు అంచు భాగములో హద్దులు నిర్మించడం మూలంగా భూ యజమానికి నోటీస్ ఇస్తామని చెప్పారు , చెరువు అంచు నుండి 30 మీటర్ల వరకు ఏర్పాటుచేసిన కంచని తొలగించాలని హెచ్చరించారు . లేనిచో పై అధికారుల ఆదేశానుసాం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సుమారు 2ఎకరాల మేరకు కంచతో హద్దులు పెట్టిన భూమిని విముక్తి కలిగింది. దీంతో రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ.. దిశ



యజమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సర్వేలో రెవెన్యూ సిబ్బంది, ఇరిగేషన్ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

## హైదరాబాద్‌లో మన యాత్రి యాప్ ప్రారంభం

### తొలిసారిగా నగరంలో జీరో–కమీషన్ ఆధారిత ఆటో/క్యాబ్ యాప్

### 25వేల మందికి పైగా డ్రైవర్లతో హైదరాబాద్ రవాణా మరింత సుఖవంతం

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి29(ప్రజాజ్యోతి): ఆటోలు, క్యాబ్ ల కోసం హైదరాబాద్ సొంత కమ్యూనిటీ ఆధారిత బుకింగ్ యాప్ మన యాత్రి'ని గురువారం టి హబ్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధులు, డ్రైవర్ల యూనియన్ల సభ్యులు, సాంకేతిక నిపుణులు పలువురు పాల్గొన్నారు. ఓఎన్‌డీసీ నెట్ వర్క్ లో భాగమైన ఈ యాప్ కు బెంగళూరులోని నమ్మ యాత్ర విజయం సాధించిన స్ఫూర్తితో టీ–హబ్ లోని హైదరాబాద్ బృందం నుంచి ఇన్ పుట్స్, సపోర్ట్ తో అదే సంస్థ ఈ యాప్ ను రూపొందించింది. హైదరాబాద్ ప్రజలకు సరసమైన, సౌకర్యవంతమైన రవాణాను అందించడంతో పాటు డ్రైవర్ల సంపాదనను మరింతగా పెంచడానికి సాధికారత కల్పించడం ద్వారా హైదరాబాద్ నగర రవాణాలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని మన యాత్రి యాప్ లక్ష్యంగా పెట్టుకుంది. నగరంలోని జనాభా అవసరాలకు తగినట్లు సామాజిక ప్రభావం చూపేలా మనయాత్రి యాప్ సాంకేతికతను ఎలా ఉ




పయోగించుకుంటుందో టీ హబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాసరావు చెప్పారు.టీజీపీడబ్ల్యు యూనియన్ అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ మన యాత్రి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది గిగ్ వర్క్‌లో సరికొత్త ప్రమాణాలను ఏర్పరుస్తుందని చెప్పారు. సమాజాన్ని, ప్రభుత్వాన్ని, బజారును ఒకేతాటి మీదకు తెచ్చి ప్రజల రవాణా అవసరాలు తీరుస్తున్నందుకు మనయాత్రిని ఐఎస్‌బీ డీన్ మదన్ పిల్లుట్ల అభినందించారు. ఓఎన్డీసీ (ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్)లో భాగమైన మన యాత్రి జస్‌పే టెక్నాలజీస్ నిర్మించిన నమ్మ యాత్రి మొబిలిటీ యాప్స్ కుటుంబానికి చెందినది. ఈ యాప్‌ల ద్వారా 2.1 లక్షల మందికి పైగా డ్రైవర్లు, 50 లక్షల మందికిపైగా కస్టమర్లకు 2.7 కోట్ల ట్రిప్పులతో సేవలు అందించారు. డ్రైవర్లు ఇప్పటి వరకు రూ.420 కోట్లకు పైగా కమీషన్ ఇవ్వక్కర్లేకుండా సంపాదించారు. మన యాత్రి కుటుంబపు అత్యుత్తమ యాప్ లను తీసుకొచ్చి హైదరాబాద్ ప్రజల అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసేందుకు టీ–హబ్ తో కలిసి పనిచేస్తోంది.ఈ సందర్భంగా ఓఎన్‌డీసీ సీఈఓ టి. కోషి మాట్లాడుతూ, “హైదరాబాద్ సంస్కృతి, ఇక్కడి సాకేంతిక నిపుణులకు మన యాత్రి సరిగ్గా సరిపోతుంది. దీనికి మద్దతు ఇస్తున్నందుకు మేమెంతో ఆనందిస్తున్నాం. ఇది సమీకృత డిజిటల్ ఆర్థికవ్యవస్థకు దోహదపడుతుంది. ఓఎన్‌డీసీ నెట్‌వర్క్‌లో ఉన్న మనయాత్రి నగర రవాణా వ్యవస్థను సమూలంగా మార్చడంలో ఓపెన్ నెట్‌వర్కుల శక్తికి ఉదాహరణగా నిలుస్తుంది” అన్నారు. జస్ పే సంస్థలో చీఫ్ గ్రోత్ ఆఫీసర్ ఎంఎస్ షాన్ మాట్లాడుతూ, “మనయాత్రి అనేది కేవలం ఒక యాప్ మాత్రమే కాదు. ఇది హైదరాబాదీ డ్రైవర్లు, పౌరుల జీవితాలను మెరుగుపరిచే ఒక ఉద్యమం. టెక్నాలజీని వాడుకోవడం ద్వారా హైదరాబాద్ రవాణాను మరింత సమర్థంగా చేయడమే మా లక్ష్యం” అని చెప్పారు. మనయాత్రి ఇప్పటికే హైదరాబాద్‌లో 25వేల మందికి పైగా డ్రైవర్లను చేర్చుకుంది. మరో లక్ష మందిని రాబోయే మూడు నెలల్లో చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## పాడిరైతుల సమస్యలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయండి

### షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డికి వినతి పత్రం సమర్పణ

కొత్తూరు ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) పాడి రైతుల సమస్యల సాధన కోసం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విజయ డైరీని మూసి వేయించాలనే కుట్రతో ప్రైవేటు రంగ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డైరీ సంస్థలు ఏకమై ఇతర రాష్ట్రాల నుంచి పాలను దిగుమతి చేసుకొని రాష్ట్రంలోని పాడి రైతులకు నష్టాన్ని కలిగించే విధంగా తక్కువ ధరకు పాలను



కొనుగోలు చేయడం జరుగుతుంది తద్వారా తెలంగాణ విజయ డైరీ ఎక్కువ ధర చెల్లించి పాలను సేకరించలేక పోతుందనీ, పాడి రైతుల సమస్యలను పరిష్కరించేందుకై వెంటనే తెలంగాణ ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి వాటిని పరిష్కరించే ప్రయత్నం చేయాలని కోరారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సంస్థలలో తెలంగాణ విజయ డైరీ పాల ఉత్పత్తులను మాత్రమే ఉపయోగించాలని తద్వారా తెలంగాణ విజయ డైరీని కాపాడుకోవడానికి అవకాశం ఉంటుందని, విజయ డైరీ గత కొంతకాలంగా పాడి రైతులకు చెల్లించినటువంటి డబ్బులను వెంటనే చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రైతులకు అందించే ఇన్సెంటివ్ బోనస్ 4 రూపాయలు చెల్లించకుండా వాయిదా వేస్తున్నారు వాటిని వెంటనే రైతులకు అందే విధంగా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరారు.

## దేవాలయ అభివృద్ధికి దాతలు చేయూత అందించాలి

### పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి

### హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి విరాళాలు

చేవెళ్ల ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి): దేవాలయ అభివృద్ధికి దాతలు చేయూత అందించాలని చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డికాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు వెంకటేష్ బాబు అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు అను బంద గ్రామమైన వెంకన్న గూడ గ్రామంలో హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారుహౌఆగిరెడ్డి లక్ష రూపాయలు, మండల కాంగ్రెస్ నాయకుడు కావలి వెంకటేశ్ బాబు లక్ష రూపాయలు, ఆలూరు మాజీ వార్డు సభ్యులు కవ్వగుడెం శ్రీకాంత్ లక్ష రూపాయలు హనుమాన్ దేవాలయం అభివృద్ధికి తన వంతు సహకారంగా దేవాలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండన్నోల రాంరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హనుమాన్ దేవాలయానికి ఎంతో ప్రతిష్ట ఉందని, దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని సూచించారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# దళితుల పట్ల వివక్షత చూపితే చట్టరీత్య నేరం

## - తాసిల్దార్ జాహేద్ ఫాష హెచ్చరిక



**కాల్వశ్రీరాంపూర్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 29:** దళితులను చిన్న కులం అనే వివక్షత చూపుతే చట్టరీత్య నేరమని అలాంటి వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తాసిల్దార్ జాహెద్ ఫాష అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామంలో గురువారం రోజున అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామంలోని దళితవాడలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఎవరైనా వివక్షత చూపుతున్నారని దళితులను అడిగి తెలుసుకున్నారు ఎవరైనా వివక్షత చూపినట్లయితే నేరుగా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలికోట రామ్మోహన్ చారి ఎస్సై ఓంకార్ యాదవ్ ఇన్చార్జి ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య మండల వ్యవసాయ శాఖ అధికారి నాగార్జున ఆర్ ఐ ఉదయశ్రీ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ దుర్గం మల్లేష్, మాజీ సర్పంచ్ ఖలీమొద్దీన్, సిపిఎం పార్టీ నాయకుడు మంద రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న కోర్టు సిబ్బందికి ఘన సన్మానం



**మెట్‌పల్లి ప్రతినిధి,ఫిబ్రవరి 29 ( ప్రజా జ్యోతి) :** బదిలీపై వెళ్తున్న కోర్టు సిబ్బందికి గురువారం మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో కోర్టు సిబ్బంది విశ్వాస్, భాస్కర్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మెట్ ప ల్లి మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ శ్రీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగరీత్యా ఉద్యోగస్తులు బదిలీ కావడం తప్పనిసరని కోర్టు సిబ్బంది విశ్వాస్ భాస్కర్ లు న్యాయవాదులకు, బెంచ్ కు మధ్య చాలా సహకారం, మంచిపనిని నిర్వర్తించారన్నారు. ఉద్యోగస్తులు భవిష్యత్తులో ప్రమోషన్లు పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ,ఉపాధ్యక్షుడు ఒజ్జెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తెడ్డు ఆనంద్, న్యాయవాదులు వెంకట నరసయ్య, వడ్డేపల్లి శ్రీనివాస్, రాజ్ మహమ్మద్, వెంకటస్వామి, జిల్లా వెంకటేశ్వర్లు, స్రవంతి, శంకర్ రెడ్డి, అశోక్, ప్రవీణ్ రావు, స్వప్న, నర్సాగౌడ్, సుధాకర్, మోహన్ రెడ్డి, లక్ష్మణ్ రాందాస్, రాజేందర్, శంకర్, నరసయ్య, రాజారెడ్డి, వర్మ, మహేష్ సత్యనారాయణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మంథని కాంగ్రెస్ నాయకులలో ఆధిపత్య పోరు

## - మంత్రి ఇలాకాలో అంతర్గత కుమ్ములాటలు



**మంథని,ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి)** మంథని నియోజక వర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో అంతర్గత కుమ్ములాటలు ఒక్కొక్కటిగా బహిర్గతమై చర్చకు దారి తీస్తున్నాయి.ఒక మండల ప్రజా ప్రతినిధి,ఒక పార్టీ మండల నాయకుని మధ్య ఈ జీ ఎస్ పనుల కేటాయింపు విషయంలో పంతాలు, పట్టింపులు ఎక్కువయ్యాయని బయట బహిరంగ చర్చ జరుగుతోంది.తాను సూచించిన గ్రామ పంచాయతీలకు మాత్రమే ఈజీఎస్ పనుల జాబితాను సిద్ధం చేయాలని మంత్రి క్యాంప్ కార్యాలయం సిబ్బందిపై ఈ ఇరువురు నేతలు ఒత్తిడి తెస్తున్నారని విశ్వసనీయ సమాచారం.మంథని మండలానికి సంభందించి తమ మాటే నెగ్గాలనే ధోరణిలో ఇరువురు నేతలు పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది.మంత్రి తర్వాత నేనే అని కొందరు నాయకులు, ప్రజాప్రతినిధులు చెప్పుకోవడం విస్మయం కలిగిస్తోంది.మంథని మున్సిపల్ అవిశ్వాసానికి ముందు ఒక మాజీ ప్రజా ప్రతినిధి ఒక కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరే విషయంలో అడ్డు తగలడంతో సదరు కౌన్సిలర్ అడ్డు వచ్చిన అతనికి మరో రూపంలో షాక్ ఇవ్వడంతో మిన్నకుండి పోయాడని తెలిసింది.మంథని కాంగ్రెస్ నాయకులలో పైకి కనిపించిన ఐక్యత అంతర్గతంగా లేదని అంతా డొల్లతనమే ఉందనే టాక్ నడుస్తోంది.ఒకరి విషయంలో ఒకరు జోక్యం చేసుకొని తమ బలం నిరూపించుకోవాలని ఉవ్విల్లూరుతున్నారని ప్రచారం జరుగుతోంది. తరుముకొస్తున్న పార్లమెంటు ఎన్నికల వేళ ఈ ద్వితీయ శ్రేణి నాయకులు, ప్రజాప్రతినిధుల తీరువల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందనే గుస గుసలు వినిపిస్తున్నాయి.వీరి ప్రవర్తనలో మార్పు రాని పక్షంలో ప్రత్యర్థి పార్టీ పుంజుకునే అవకాశం ఉన్నది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులు




**సుల్తానాబాద్ ఫిబ్రవరి 29( ప్రజా జ్యోతి)** లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ స్కూల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులకు జిల్లా 320జి అదనపు కార్యదర్శి, రిటైర్డ్ ప్రిన్సిపల్ లయన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి గారిచే వ్యక్తిత్వ వికాస తరగతులు మరియు రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థిని, విద్యార్థులు తీసుకునే మెలకువల గురించి అవగాహన కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు తనవంతు ప్రోత్సాహకరంగా నగదు పారితోషికం అందజేస్తానని లయన్ వలస నీలయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అదనపు కార్యదర్శి వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, సభ్యులు తమ్మనవేని సతీష్, పూసాల సాంబమూర్తి, పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, డైరెక్టర్ క్రిష్ణప్రియ మరియు ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి సీసీరోడ్డు నిర్మాణ పనులు అడ్డుకున్న వ్యక్తి



**శంకరపట్నం, ఫిబ్రవరి 29:** మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టె మధు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఆరు లక్షల రూపాయలతో గ్రామంలోని పోచమ్మ గుడికి 180 మీటర్ల పొడవు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లుగా తెలిపారు. కాగా ఈ రోడ్డు నిర్మాణ పనులను గ్రామానికి చెందిన భాషవేణి సంపత్ అనే వ్యక్తి ఆలయానికి రోడ్డు లేదని అడ్డుకున్నాడని తెలిపారు. గతంలో క్వారీ యాజమాన్యం వేస్టేజి కోసం కొంత పొలం కొనుగోలు చేసి తమ కోసం రోడ్డు నిర్మించుకున్నారు. గ్రామస్థులు క్వారీ యాజమాన్యం అనుమతితో గుడికి ఆ రోడ్డునే తోవగా చేసుకుని పోచమ్మ గుడి నిర్మాణం చేశారు. క్వారీ పనులు నిలిచిపోయి యాజమాన్యం వెళుతూ ఆలయ నిర్మాణానంతరం వారి యంత్రాలతో రోడ్డు చదును చేసి గుడికి ఇచ్చింది. కాగా వారి దగ్గర పని చేసిన వ్యక్తి మిగులు భూమిని దున్నుకుంటూ తోవని కూడా ఆక్రమించి ఆలయానికి తోవ లేదంటూ తన వద్ద ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండానే వాదోపవాదం చేసి నిర్మాణ పనులను అడ్డుకున్నాడని నాయకుడు గొట్టె మధు, గ్రామస్తులు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నారు. మాజీ ఉప సర్పంచులు తోట సంపత్, కాసుగంటి ఎల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ అంతడుపుల సంపత్, మందాడి శ్రీనివాసరెడ్డి, భువనగిరి ఐలయ్య, దర్శనాల ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలోని ఫెర్రి పాయింట్స్, పోలీస్‌స్టేషన్స్‌ను సందర్శించిన సీపీ

## - తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు, ప్రాణహిత పరివాహక ప్రాంతంలో డ్రోన్‌తో ప్రత్యేక నిఘా








**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 29**రామగుండం పోలీస్ కమీషనరెట్ మంచిర్యాల జోన్ నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంచపల్లి ఫెర్రీ పాయింట్, నీల్వాయి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు ఐపీఎస్ (ఐజి ) మంచిర్యాల డిసిపి సుదీర్ కేకెన్ ఐపీఎస్., ఇతర పోలీసు అధికారులతో కలిసి సందర్శించి, పడవలు నడిపెవారితొ, చేపలు పట్టే వారితో మాట్లాడి అక్కడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతం గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా, మావోయిస్టులకు సంభందించి ,వారి కదలికలు ఈ ప్రాంతంలో ఉన్నాయా అని ఆరా తీశారు. పోలీస్లు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, యువత మంచిగా చదువుకొని ప్రభుత్వం ఉద్యోగం, ఇతర ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలని, సంఘవిద్రోహక శక్తులకు సహకరించవద్దని యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు.మీ భద్రత మా బాధ్యత అని వారికీ చెప్పడం జరిగింది. అనంతరం నీల్వాయి నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం పనులను పరిశీలించి, నిర్మాణం పనులు ఎప్పటికి పూర్తి కావడం జరుగుతుంది. త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని మావోయిస్టు ప్రభావిత గ్రామాల వివరాలు, ఇక్కడి అటవీ ప్రాంతం పరిస్థితి, ప్రస్తుత పరిస్థితుల గురించి, పడవలు నడిపెవారి సమాచారం వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రాంత లోని సానుభూతి పరులు, మిలిటెంట్స్, మావోయిస్టులకు సంభందించి మరియు వారి కదలికలు ఈ ప్రాంతంలో ఉన్నాయా అని అడగడం జరిగింది. ఎల్లపుడు అప్రమత్తం గా ఉండాలని మారుమూల ప్రాంతాల్లో సందర్శించి ప్రజల అవసరాలు, సమస్యలు తెలుసుకోవాలని చట్టపరిధిలో పరిష్కరించాలని,పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..యాంటీ ఎక్సమిస్ట్స్ ఆపరేషన్ లో భాగంగా తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ప్రాణహిత పరివాహక ప్రాంతంలో ప్రత్యేక నిఘా లో భాగంగా మావోయిస్టుల కదలికలు, వారు ఏదైనా సంఘటనలకు పాల్పడే సమాచారం ముందస్తుగా తెలుసుకోవడం కోసం సాంకేతిక పరిజ్ఞానం ను ఉపయోగించి డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అని ఈ ప్రాంతం లో ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా సరిహద్దు ప్రాంత ప్రజలకు ఒక సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణం లో ప్రజలు తమ అమూల్యమైన ఓటు ను స్వేచ్ఛ వాతావరణం లో వినియోగించు కోనేలా చూడవలసిన బాధ్యత పోలీస్ శాఖ పై ఉందన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికలు ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలు జరిగే విధంగా పోలీస్ అధికారులు సిబ్బంది పనిచేయడం జరుగుతుంది అని తెలిపారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు హోం గార్డ్ స్థాయి అధికారి నుండి సీపీ స్థాయి అధికారుల ద్వారా జన జీవన స్రవంతి లో కలిసి కుటుంబ సభ్యులతో ఆనందం గా ఉండవచ్చు అని అన్నారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున వచ్చే అన్ని లాభాలు అందేలాగా పోలీస్ శాఖ తరుపున అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు , చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, చెన్నూర్ ఇన్స్పెక్టర్ రవీందర్, నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు, కోటపల్లి ఎస్ఐ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేటు స్కూళ్లతోపాటు స్కూల్ బస్సులను తనిఖీచేయని అధికార యంత్రాంగం

## - ఫీజులు కట్టలంటూ విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న యాజమాన్యం
## - వెంటనే అధికారులు ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలను అరికట్టాలి
## - యువజన సంఘాల రాష్ట్రనాయకుడు సంపతి ఉదయ్ కుమార్ డిమాండ్






**గన్నేరువరం ఫిబ్రవరి 29 ( ప్రజా జ్యోతి) :** గన్నేరువరం మండలంలోని వివిధ ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయని యువజన సంఘాల రాష్ట్ర నాయకుడు సంపతి ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలను సంబంధిత అధికారులు వెంటనే సీజ్ చేయాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు. స్కూల్ లో చేరినప్పటినుండి ఎల్ కె జి నుండి 10. తరగతి వరకు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. స్కూల్ యూనిఫామ్, టెస్ట్ బుక్స్, ఎగ్జామ్ ఫీజు, ఫేర్వెల్ పార్టీ విహారయాత్రల ముసుగులో ఇలా అనేక డబ్బులు వసూలు చేస్తూ పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేటు విద్య సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. పాఠశాలలు ఏర్పాటు చేయాలంటే ముందుగా విద్యశాఖ అనుమతితోపాటు ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, పాఠశాలలో పనిచేసే టీచర్లు అందరూ బీఈడీ విద్యార్హత కలిగి ఉండాలన్నారు. ప్రతి ప్రైవేటు స్కూల్లో అనువైన ఆటస్థలం పీఈటి ఉండేలా పాఠశాలకు అనువుగా బిల్డింగ్ ఫ్రీడమ్ మైదానం గాలి నీరు అన్ని వసతులు కలిగి ఉన్నాకే విద్యాశాఖ అనుమతిస్తుంది. అలాగే ప్రమాదాల నివారణకు అన్ని రకాల గ్యాస్ పైపులు ఫిట్ చేసి ఉంటేనే అగ్నిమాపక శాఖ ఎన్ఓసి సర్టిఫికెట్ ఇస్తుందని దాని ఆధారంగానే విద్యశాఖ ప్రైవేటు స్కూళ్లకు అనుమతి కొరకు దరఖాస్తు చేసుకుంటారన్నారు. అగ్నిమాపక శాఖ ఏమి చూసి ఎన్ఓసి ఇస్తుందో కానీ ప్రమాదాల నివారణకు ఏ ఒక్క స్కూల్లో ఫైర్ సేఫ్టీ పైపులు బిగించి లేవు మండలంలో ఏ స్కూల్ కి వెళ్ళిన ఇటువంటి నిబంధనలు పాటించిన దాఖలాలు లేవు అకాడమిక్ ఇయర్ ప్రారంభించడానికి ఇప్పటినుండి హోల్డింగ్ లతో పాలు స్కూళ్లు సిద్ధమయ్యాయి. వచ్చే సంవత్సరానికి కూడా ఇప్పటికీ అడ్మిషన్లు ప్రారంభించారు. కొన్ని స్కూళ్లలో అడ్మిషన్లు కంప్లీట్ చేసేసారు. విద్య సంస్థలలో ప్రతి సంవత్సరం ఫీజులు నిర్ణయించడానికి తల్లిదండ్రు తో పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలి కానీ అవేమీ పట్టించుకోకుండా యాజమాన్యం తమ ఇష్టం వచ్చినట్లు రీతిలో ఫీజులు పెంచుకుంటూ పోతున్నామన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు చేస్తున్న వ్యాపారాన్ని మండల విద్యాధికారి జిల్లా విద్యాశాఖ పట్టించుకోని అధిక ఫీజులుకు కళ్లెం వెయ్యాలని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ స్కూళ్లను వెంటనే సందర్శించి సీజ్ చేయాలని యువజన సంఘాల రాష్ట్ర నాయకుడు సంపతి ఉదయ్ కుమార్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా

## - మున్సిపల్ కమీషనర్ లావణ్య- నూతన కమీషన్‌కు పాలకవర్గం శుభాకాంక్షలు



**సిరిసిల్ల, ఫిబ్రవరి 29, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల పురపాలక సంఘం నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన డి లావణ్యకు చైర్ పర్సన్ జిందం కళా ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు గురువారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమీషనర్ లావణ్యను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ జిందం కళ మాట్లాడుత పురపాలక సంఘం తరఫున ప్రజలకు అందించాల్సిన శానిటేషన్ వీధి దీపాల నిర్వహణ మంచినీటి సరఫరా వంటి మొదలగు విషయాలలో ఉత్తమ సేవలు అందించేలా పట్టణ అభివృద్ధికి పాటుపడేలా కమిషనర్ లావణ్యకి సిరిసిల్ల పురపాలక సంఘ పాలకవర్గ సభ్యులందరి పూర్తి సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ డి లావణ్య సిరిసిల్ల ప్రజలకు సానిటేషన్ కానీ, మంచినీటి సరఫరా కానీ, వీధి దీపాల నిర్వహణ కానీ పార్కుల నిర్వహణ మొదలగు పురపాలక సంఘ సేవలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా కృషి చేస్తామని తెలిపారు. పురపాలక సంఘ సేవలలో ఏమైనా నిర్లక్ష్యం జరిగినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే, వెంటనే స్పందించి చైర్ పర్సన్ సహకారంతో అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ప్రతి వార్షిక సంవత్సరం మార్చి నాటికి సిరిసిల్ల ప్రజలు పురపాలక సంఘానికి చెందించాల్సిన ఇంటి పన్ను నీటి పన్ను, వాణిజ్య పరమైన పన్నులు వంటి మొదలగునవి 100 శాతం చెల్లిస్తూ సిరిసిల్ల పురపాలక సంఘాన్ని ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా నిలిపారని అన్నారు. అదే స్ఫూర్తితో ఇప్పటివరకు 80 శాతం వరకు మున్సిపల్ టాక్స్ లు చెల్లించడం జరిగిందన్నారు. కాబట్టి మరో 15 రోజులు లోపే ఇంకా మున్సిపల్ పన్నులు కట్టని మిగతా ప్రజలు పూర్తిస్థాయిలో పురపాలక సంఘానికి చెల్లించవలసిన ట్యాక్స్ లు చెల్లించి, అభివృద్ధిలో భాగ్యమవ్వాలన్నారు. ఈ సంవత్సరం కూడా 100 శాతం పన్నులు వసూలు చేసిన మున్సిపాలిటీగా సిరిసిల్లకు రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని, అందుకు పాలకవర్గ సభ్యులందరి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. సానిటేషన్ విభాగంలో ప్రజలందరూ తమ ఇంటి నుండి దుకాణాల నుండి వెలువడే చెత్తను తడి, పొడి హానికరమైన చెత్తలుగా వేరుచేసి పురపాలక సంఘ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదని, పట్టణాన్నిపరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజాలందరిపై ఉందన్నారు. ప్రజలందరూ సానిటేషన్ నిబంధనలు పాటించాలని కోరారు. చైర్ పర్సన్ పాలనలో పాలకవర్గ సభ్యుల సహకారంతో అత్యుత్తమ సేవలందిస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వుల అందజేత

ఇల్లందు, ఫిబ్రవరి 29, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఎన్సిడబ్ల్యూఏ ఉద్యోగులకు గురువారం ఏరియా జియం జాన్ ఆనంద్ పదోన్నతుల ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ మార్చి 1 2024 నాటికీ అర్హత కలిగిన వారికి కేడర్ స్కీం, టైమ్ బౌండ్ ప్రమోషన్స్ లో భాగంగా అర్హత




కలిగిన 6గురు ఉద్యోగులకు ఉత్తర్వులను అందజేశామన్నారు. ప్రతి సంవత్సరం మార్చి, సెప్టెంబర్ నెలలో కేడర్ స్కీం ప్రమోషన్స్ అందజేస్తున్నామని పేర్కొన్నారు. వీరికి రావాల్సిన ప్రయోజనాలను మార్చి నెల జీతం నుండి అందుతాయని, ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలని, తమ విధుల నందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. రక్షణను దృష్టిలో ఉంచుకొని పని చేయాలని సంస్థకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ధనుంజయ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వైద్య కళాశాల రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా ఉండాలి

నిర్మాణ సంస్థను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 29 ప్రజాజ్యోతి.
గురువారం ఖమ్మం మెడికల్ కాలేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు ద్రుమతారు కన్సల్టెన్సీ వారు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావుని కలిసి, ఖమ్మం జిల్లాలో చేపట్టే మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణాల గురించి వివరించడం జరిగింది.
ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటికే మెడికల్ కళాశాలలో మొదటి విద్యా సంవత్సరము ఆరంభించబడినందున, ఈ నిర్మాణాలు త్వరితగతిన



పూర్తిచేయాలని, అదే విధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం మెడికల్ కళాశాల నిర్వహణకు పాత కలెక్టరేట్ భవనాన్ని వాడుతున్నరని, కొత్త భవన నిర్మాణానికి 5 ఎకరాల స్థలం అందుబాటులో ఉన్నదని మెడికల్ కళాశాల భవనము వసతి గృహము, ప్రిన్సిపాల్ క్వార్టర్స్ నిర్మాణాలు చేపట్టుచున్నామని సంస్థ ప్రతినిధులు తెలుపగా, జిల్లా కలెక్టర్, ఖమ్మంని సంప్రదించి, భవిష్యత్తు అవసరాలకు సరిపడ నిర్మాణాలు అనగా రెసిడెంట్ డాక్టర్స్ భోధన సిబ్బంది వసతి గృహాలు, మెడికల్ కాలేజీ అనుబంధ భవన నిర్మాణాలు, వీటన్ని%శీ%టినీ పరిగాణలోనికి తీసుకొని అందుబాటులో ఉన్న స్థల వైశాల్యమును బట్టి పుర ప్రముఖుల అభిప్రాయాలను సేకరించి నిర్ణయం తీసుకొని ఆధునిక హంగులతో విశాల ప్రదేశంలో నిర్మాణం జరగాలని, రాష్ట్రంలోని ఒక ప్రముఖ వైద్య కళాశాలగా ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను రూపొందించాలని నిర్మాణ సంస్థ ని ఆదేశించడం జరిగింది

## కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి :అదనపు కలెక్టర్ డి మధుసూదన్


ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి:
కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో పెండింగ్ కోర్టు కేసులపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోర్టు కేసుల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ శాఖలకు సంబంధించి టైం బాండ్ కేసులు, డైరెక్షన్స్, ధిక్కార, రిట్ పిటిషన్స్ ఉన్నట్లు ఆయన తెలిపారు. రిట్ పిటిషన్లపై సరైన కౌంటర్లు ఫైల్ చేయాలన్నారు. ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. టైం బాండ్ కేసులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, డైరెక్షన్ మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసుల పరిష్కారం పై వారం వారం సమీక్ష చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.
ఈ సమావేశంలో డిపివో హరికిషన్, డిఇఓ సోమశేఖరశర్మ, మత్స్య శాఖ ఏడి ఆంజనేయ స్వామి, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశిష్ట స్పందన

ఖమ్మం ఫిబ్రవరి 29 ప్రజాజ్యోతి.
ఖమ్మం గాంధీచౌక్ వర్తక సంఘం భవనంలో ఐఎన్టియుసి డిస్టిక్ సెక్రెటరీ గజ్జి సూర్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిఎస్సి హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో



నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యానికి దృష్టిలో పెట్టుకుని రిజిస్టర్డు చేసుకున్న నిర్మాణ రంగ కార్మికులందరికీ సంపూర్ణ ఆరోగ్య సంక్షేమం కల్పిస్తున్న గౌరవనీయులైన శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు . కావున ప్రతి ఒక్క కార్మికులు ఉపయోగించుకోవాలని కోరారు . ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వల్ల ఊపిరితిత్తుల , గుండె పనితీరు మరియు వ్యాధిని ముందుగానే కనిపెట్టవచ్చు అని అన్నారు . ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు . షుగర్ , థైరాయిడ్ , విటమిన్ డి , ఊపిరి తిత్తులు , కిడ్నీ , లివర్ , గుండె , బ్లడ్ గ్రూపింగ్ , క్యాన్సర్ , ఎలర్జీ వీటితోపాటు 54 రకాల పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ సాయి కిరణ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి అమాలి సంఘం పట్టణ అధ్యక్షులు కలవెల్లి వీరభద్రం , ఎల్లయ్య , గురవయ్య , బాబు , నాగేశ్వ రావు , రాంప్రసాద్ , క్యాంపు కోటేటర్ అశోక్ కుమార్ , గోపి , పద్మ , ప్రసన్న , సీమ , శ్రీలత , రిజ్వాన , లావణ్య , మాధవి , ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రజల దీవేనలతో ప్రజా ప్రభుత్వం

**-తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్**
**- ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం**
**-గత ప్రభుత్వాన్ని మరిచేలా పథకాలు అమలు**
**-కారు కూతలు కూస్తున్న వాళ్ళ నోళ్లు ముపిస్తాం**
**-రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం**
**-పార్లమెంట్ ఎన్నికల్లో 75 వేల మెజార్టీ ఇవ్వాలి**
**- సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేది లేదు: రాష్ట్రమంత్రి పొంగులేటి**

ఇల్లందు, ఫిబ్రవరి 29, ప్రజాజ్యోతి:
రాష్ట్ర ప్రజల దీవేనలతో ప్రజా ప్రభుత్వం కొలువుతిరిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం స్థానిక సింగరేణి క్రీడా మైదానంలో జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లందు నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఆరు దశాబ్దాల కళ, అమరుల ఆత్మ బలిదానాలకు చెలించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరిచేలా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. ఇస్తానుసారంగా కారు కూతలు కూస్తున్న వాళ్ళ నోళ్లుముపిస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మనందరి లక్ష్యమని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుంచి 75 వేల మెజార్టీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2 పర్యాయలు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ప్రజలు పట్టం కట్టారని, ఇక ఆ కుటుంబం కనుమరుగు కావడం ఖాయమన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటల్లో 2 పథకాలు అమలు చేసిన



ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు పేదలకు వైద్య ఖర్చులకు రూ. 10 లక్షలు ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సోనియాగాంధీ ప్రభుత్వంలో రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులలో తమ పేరు లేదని ఎవరు నిరుత్సాహపడవద్దని, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ కార్యాలయాల్లో మరల దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గత ప్రభుత్వం పేదలు దరఖాస్తు చేసుకోవడానికి 2 రోజులు గడువు ఇవ్వలేదని, మద్యం దుకాణాలకు మాత్రం నెలల గడువు ఇచ్చారని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను ఒప్పుకోవడం లేదని, వాటన్నిటినీ ప్రజలకు తెలియజేస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కల్వకుంట్ల కుటుంబానికి ఆదాయ వనరుగా మార్చుకున్నారని ఆరోపించారు. రూ లక్షల కోట్ల ప్రధతనాన్ని కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దుర్వినియోగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుపోతా అంటే కేసీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల రక్తం జలగలా పీల్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందని ఆరోపించారు. ధరణిని అడ్డు పెట్టుకొని గత ప్రభుత్వం వేల కోట్ల భూములను కల్వకుంట్ల కుటుంబం దోచుకున్నారని విమర్శించారు. గడిచిన 9 ఏళ్ళు ముఖ్యమంత్రి మంత్రులు, యంపిలు, ఎమ్మెల్యేలకే దర్శనం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రజాప్రతినిధులకే



అపాయింట్మెంట్ ఇవ్వని మాజీ ముఖ్యమంత్రి ప్రజలకు ఏమి న్యాయం చేశారని ప్రశ్నించారు. నిత్యం ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పేద ప్రజలకు సరిపడా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని, గృహ నిర్మాణ శాఖ తన పరిధిలోనే ఉన్నందున ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోడు భూముల సమస్యను త్వరత్వరన పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 75 రోజులు కాకముందే ఇప్పటివరకు సుమారుగా 25 వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ కేటాయించినప్పటికీ సమిష్టిగా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మువ్వా విజయ్ బాబు, తేజావత్ బెల్లయ్య నాయక్, నాయకులు విజయా బాయి, బానోత్ విజయ, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓవరాల్ ఛాంపియన్ గా ఇల్లందు సింగరేణి పాఠశాల

ఇల్లందు, ఫిబ్రవరి 29, ప్రజాజ్యోతి:
సింగరేణి వ్యాప్తంగా గోదావరిఖనిలో నిర్వహించిన సింగరేణి పాఠశాల స్పోర్ట్స్ మీట్ 2023-24 ఆటల పోటీలలో ఇల్లందు సింగరేణి పాఠశాల ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచింది. గురువారం ఏరియా జియం జాన్ ఆనంద్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఇల్లందు సింగరేణి పాఠశాల నుండి 25 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. స్పోర్ట్స్ పోటీలలో నిర్వహించిన క్రీడల్లో ప్రథమ 8 స్థానాలు, ద్వితీయ 7 స్థానాలు, తృతీయ 4 స్థానాల్లో ప్రైజులు, మెడల్స్, క్యారీ బ్యాగులు, ట్రాక్స్ షూ, మెమొంటోలు సాధించడం జరిగిందన్నారు. ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీని గత 4 ఏళ్లుగా సింగరేణి 9 పాఠశాలలపై పోటి పడి ఈ సారి సైతం ఇల్లందు సింగరేణి ఉన్నత పాఠశాల సాధించిందని తెలిపారు. పట్టుదలతో మొత్తం 27 బహుమతులను సాధించడం ఇల్లందు ఏరియాకు గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం సీనియర్ పిఇటి శ్రీరామ్ వీరభద్రయ్యను జియం జాన్ ఆనంద్ అభినందిస్తూ సన్మానం చేశారు. అదేవిదంగా అన్నపురెడ్డి పల్లిలో జిల్లా సైన్స్ ఫెస్టివల్ లో స్మార్ట్ అగ్రి రోబో అనే ప్రదర్శనలో ప్రథమ బహుమతి, రూ. 3 వేల నగదు బహుమతి సాదించిన వరుణ్ కోమల్, గైడ్ టీచర్ విష్ణు ప్రియ, వ్యర్థంలో అర్థం అనే ప్రదర్శనలో 2వ బహుమతి సాదించిన భవిష్య, గైడ్ టీచర్ ధనలక్ష్మి, జిల్లా సైన్సు ఆఫీసర్ చలపతి రాజులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ధనుంజయ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. సాయి స్వరూప్, ప్రధానోపాధ్యాయులు తిప్పర్తి వెంకటేశ్వర్లు, సీనియర్ ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాసరావు, ఎస్. సుధాకర్, యం. విష్ణు




ప్రియ, డి. మేరీ, ఎస్. వీరభద్రయ్య, ఏ. శ్రీనివాసరావు, క్రీడాకారులు డి. పండు, బి. ఉదయశ్రీ, ఈ. నితిన్, ఎం. వికాస్, కె. సాయిరాం, ఎల్. హిందు, జశ్విత, కె. వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఆదివాసి అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలి

గుండాల, ఫిబ్రవరి 29, ప్రజాజ్యోతి
పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాద్ పార్లమెంటు స్థానంలో అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసులకి టికెట్ కేటాయించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ పోలిట్ బూర్యో సభ్యులు కోడెం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.
గతంలో భద్రాచలం పార్లమెంటుని ఆదివాసి ఎంపీలుగా ఎన్నికైన దుంప మేరీ విజయ్, కర్రెద్దుల కమల కుమారి, సోడా రామయ్య, మీడియం బాబురావు సభ్యులుగా ఎన్నికైన ఆ ప్రాంత అభివృద్ధికి అక్కడున్న ఆదివాసులకి అండదండగా నిలిచి పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేశారన్నారు. త్రాగునీరు, సాగునీరు, మౌలిక అభివృద్ధిని చూసి గిరిజనేతర్ల రాజకీయ కబంధహస్తాల్లో తీసుకొని కుట్రలు కుతంత్రతో ఆదివాసీల మనుగడ లేకుండా చేసిన రాజకీయాల కుట్రలో భాగంగా డిలిమిటేషన్ పేరుతో మహబూబాద్ పార్లమెంట్ నీ 2009 నుండి ఏర్పడిన నుండి అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసీల జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ సుమారు 6 లక్షల జనాభున్న మహబూబాబాద్ ఆదివాసీల్ని గుర్తించకుండా టికెట్ కేటాయించకుండా పార్లమెంటులో ఒక లంబాడి తెగ టిక్కెట్ ఇవ్వటాన్ని తుడుం దెబ్బ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. లంబాడి జనాభా 3 లక్షల మాత్రమే అని వారన్నారు ఇది ఎంత మాత్రానికి తగదని ఈసారి ఎన్నికల్లో ఆదివాసీలను గుర్తించి ఆదివాసి టికెట్ కేటాయించాలని ఆదివాసి తెగలపైన ఏమాత్రం కనికరం లేనటువంటి ఈ రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా ఆదివాసి తెగకు మాత్రమే గుర్తింపు నివ్వాలని రాజకీయ పార్టీలు ఆదివాసి 9 తెగల వారికే టికెట్ కేటాయించాలని కేటాయించలేని పరిస్థితిలో ఆదివాసులు అర్థం చేసుకోవాలని అట్టి పరిస్థితులు ఈసారి జరగబోయే పార్లమెంట్ స్థానాలకి ఈ విధ రాజకీయ పార్టీలు ఆదివాసి తెగలకే ఇవ్వాలని లేని పక్షాన ఏ రాజకీయ పార్టీల అయినా ఆదివాసి టికెట్ కేటాయిస్తే ఆ పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న ఆదివాసి కార్యకర్త నుండి రాష్ట్ర నాయకులు వరకు అందరూ కలిసిగ ఆదివాసి అభ్యర్థిని గెలిపించుకోవాలని అదేవిధంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం న్యూ డెమోక్రసీ, ప్రజాపంద తదితర పార్టీలో ఉన్న ఆదివాసిలు జాతి పక్షాన నిలవాలని ఆయన కోరారు. ఆదివాసి అభ్యర్థిని పార్లమెంటుకి మన గలాన్ని వినిపించాలంటే ఆదివాసి అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ చేస్తున్నా అలాగే వివిధ రాజకీయాల్లో ఉన్న ఆదివాసి కార్యకర్తలకి నాయకులు ను అందర్నీ కోరుచున్నాము లేని పక్షాన ఆదివాసి ప్రజలు రాజకీయ పార్టీలను గ్రామాలకు రాకుండా బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం పాత కమిటీని రద్దుచేసి నూతనంగా ఎన్నికలు పెట్టాలి.

సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు బోయినపల్లి రామారావు గౌడ్

ఖమ్మం ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి.
ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు బోయినపల్లి రామారావు గౌడ్ మాట్లాడుతూ యం.డి.అబ్దుల్ హాకీం తన ఉద్యోగ బాధ్యతల నుండి సస్పెండు అయినా కూడా సంఘ సభ్యులకు తెలియకుండా తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షులుగా కొనసాగినారని ప్రధాన కార్యదర్శి అయిన డి. వేణుగోపాల్ ను తనకు తానుగా రాజీనామా చేసే విధముగా ఒత్తిడి చేసి జిల్లా కార్యవర్గ సభ్యులకు తెలియకుండా తనకు అనుకూలమైన వ్యక్తి అయిన టి.పంతులు ను ప్రధాన కార్యదర్శిగా నియమించారని , జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి, పంతులు నియమించటంలో అబ్దుల్ హాకీం తప్పు చేసారని ప్రశ్నించిన కారణంగా బి. రామారావు ను అసోసియేట్ అధ్యక్షులను పదవి నుండి మరియు సాధారణ సభ్యత్వం నుండి తొలగించారని , ప్రశ్నించిన ప్రతి కార్యవర్గ సభ్యులను తొలగిస్తూ వారి స్థానములలో క్రొత్త వారిని నియమించటం సంఘ బైలాలకు వ్యతిరేకముగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు . దీనిని మేము పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘములోని ముఖ్య సభ్యులను అనధికారికముగా తొలగించి క్రొత్త వారిని ఏకపక్షముగా నియమించుట మరియు సంఘ సభ్యులు కాని వారిని సంఘ భవనములోనికి అనుమతించి సంఘ సభ్యులకు స్వేచ్ఛ లేకుండా చేయుట మరియు సంఘము యొక్క ధనమును దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు . యం.డి.అబ్దుల్ హాకీం చేసే సంఘ వ్యతిరేక కార్యక్రమాలను ఖండిస్తూ ఉమ్మడి జిల్లాలో సమావేశములు అనగా ది: 18-02-2024న కొత్తగూడెం మరియు భద్రాచలంలో మరియు ది 25-02-2024న ఖమ్మం డివిజన్లలో




మీటింగులు పెట్టి సంఘ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్న యం.డి. అబ్దుల్ హాకీం ను సంఘం నుండి తొలగించుటకు అవిశ్వాస తీర్మానములు పెట్టి (జనరల్ బాడీ) సాధారన సభ్యుల యొక్క అభిప్రాయములతో కూడిన సంతకాలు సేకరించి రాష్ట్ర సంఘ అధ్యక్షుల వారికి సమర్పించి ప్రస్తుతము ఉన్న జిల్లా అధ్యక్షులను తొలగించి అతి త్వరలో జిల్లా సంఘమునకు బైలాను అనుసరించి ఎన్నికలు జరిపించేందుకు తీర్మానాలు చేయడమైనదని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు విజీకే మూర్తి , గౌరవ అధ్యక్షు కే వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు గద్దం రాములు , ప్రధాన కార్యదర్శి దాసరి వేణుగోపాల్ , కోశాధికారి ఎస్పీ ప్రసాద్ , టౌన్ ప్రెసిడెంట్ ఎల్ గంగన్న లు పాల్గొన్నారు .

## ప్రెస్ క్లబ్ రోడ్డుకు సూచికలు ఏర్పాటు చేయండి :అధ్యక్షులు గుద్దేటి రమేష్

ఖమ్మం ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి.
ఖమ్మం ప్రెస్ క్లబ్ రోడ్డుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ మిత్రుల బృందం ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పూనుకోలు నీరజ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ రోడ్డుకు ఇరువైపులా సూచిక బోర్డులు ఏర్పాటు చేయటం వల్ల ప్రెస్ క్లబ్ కు వచ్చే బాధితులకు, %×హీూ%



హాలుకు వచ్చే అతిధులకు, అదేవిధంగా ప్రాథమిక పాఠశాల మామిళ్ళ గూడెం స్కూల్ లో పబ్లిక్ పరీక్షలు రాసే అభ్యర్థుల కు సులువుగా అడ్రస్ తెలిసేందుకు సూచిక బోర్డులు ఎంత ప్రయోజనకరంగా ఉంటాయని మేయర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దీనికి ఆమె వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే ప్రెస్ క్లబ్ రోడ్డుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆమె ఇచ్చారు.

## బీఆర్ఎస్ కు వరుస షాక్‌లు

**- తాజాగా 59వ డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ లోకి :**
**- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిన లలితా రాణి :**

ఖమ్మం ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి.
ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతూ వస్తున్నాయి. తాజాగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 59వ డివిజన్ కార్పొరేటర్ బట్టపోతుల లలితా రాణి మంత్రి



పొంగులేటి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. దానవాయిగూడెం పర్యటన సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన ఓ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు మరో వంద కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరాయి. వీరికి మంత్రి పొంగులేటి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

## నిత్యం ప్రజల కోసమే...రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించిన కొండా గోపి.

చింతకాని... ఫిబ్రవరి 29( ప్రజా జ్యోతి )
ఖమ్మం టూ బోనకల్ ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువకుడు గుంటలు గుంటలుగా ఏర్పడిన రోడ్డు వలన ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయాల పాలయ్యాడు. అటువైపుగా వెళుతున్న చింతకాని మండల బిజెపి యువమోర్చా అధ్యక్షుడు కొండా గోపి గాయాల పాలైన యువకుని దగ్గరొండి అంబులెన్స్ ఎక్కించి ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ కు



తరలించి, చింతకాని మండలం సబ్ ఇన్స్పెక్టర్ నాగులు మీరా గారికి సమాచారం అందించడం జరిగింది. గాయాలు పాలైన యువకుడు విజయవాడ నుండి ఖమ్మం కు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. వారి తల్లిదండ్రులు మరొక ద్విచక్ర వాహనంపై ముందు వెళ్తుండగా, కొడుకు మరొక ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై కొండా గోపి స్పందిస్తూ ఈ సమస్యపై పలు విధాలుగా ఎన్నోసార్లు గత ప్రభుత్వానికి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని, ఇలాంటి ప్రమాదాలు ఇంకా ఎన్నో చూడాల్సి వస్తుందని ఇకనైనా అధికారులు స్పందించి త్వరగా ప్యాచ్ వర్క్ లు కాకుండా, 4లైన్లు వేయాలని సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

# రాష్ట్ర జర్నలిస్టుల సమస్యలపై సీఎంతో చర్చించా

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి29: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి జర్నలిస్టుల అవసరాలు, వారికి అందాల్సిన సంక్షేమం గురించి పూర్తిగా అవగాహన ఉందని, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నేడు పదవి బాధ్యతలు తీసుకున్న, కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో జరిగిన



కార్యక్రమంలో మాట్లాడుతూ, తనను చైర్మన్గా నియమించిన ముఖ్యమంత్రిని రెండు రోజుల క్రితం కలిసి ధన్యవాదాలు తెలిపిన సందర్భంలో రాష్ట్ర జర్నలిస్టుల సమస్యల గురించి క్షుణ్ణంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వ స్థలాలను గుర్తించవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇస్తున్న దని తెలిపారు. హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యులు ఒక్కొక్కరు తమకు రావలిసిన ఇళ్ల స్థలాల కోసం 17 సంవత్సరాల క్రితం రెండున్నర లక్షల రూపాయలు కట్టారని, వారికి ఇవ్వాల్సిన ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వడానికి కృషి చేస్తానని అన్నారు. గత 17 సంవత్సరాల లో దాదాపు 60 మంది జర్నలిస్టులు ఇంటి స్థలాలు అందకుండానే చనిపోయారని గుర్తు చేశారు. హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఒకే చోట కాకుండా నగరానికి నాలుగు వైపుల



గుర్తించి ఎవరికి ఎక్కడ ఇష్టముంటే అక్కడనే ఇస్తే బాగుంటుందని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో పనిచేసే విధంగా ఆదేశాలు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. లేదా జర్నలిస్ట్ కూడా కొంత సొమ్మును హెల్త్ కార్డు కోసం కట్టి మంచి చికిత్స అన్ని ఆసుపత్రులలో పొందే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్, ఇంటి స్థలం, హెల్త్ కార్డు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి గారి ముఖ్య పౌర సంబంధాల అధికారి, అయోధ్య రెడ్డి, జర్నలిస్ట్ పక్షపాతి అని, ఆయన సహకారంతో జర్నలిస్టులకున్న సమస్యలను అధిగమించడానికి కృషి చేస్తానని అన్నారు. పత్రిక యాజమాన్యాలను పక్కనపెట్టి పత్రికా విలేకరులు జర్నలిజం ప్రమాణాలను పెంచడానికి కృషి చేయాలని అన్నారు. ప్రజల నుండి వ్యతిరేకత వస్తున్నది కనుక విలేకరులు జాగ్రత్తగా రిపోర్టింగ్ చేసి ప్రజా పక్షపాతిగా పనిచేయాలన్నారు. ఇండ్ల స్థలాల విషయంలో న్యాయపరమైన ఇబ్బందులు ఉంటే అడ్వకేట్ జనరల్ సలహా తో పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారని అన్నారు. మీడియా అకాడమీ కి కావాల్సిన బడ్జెట్, కార్యాలయానికి కావాల్సిన భవనం, అవసరమైన సిబ్బంది, అన్ని సౌకర్యాలు అందించే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి తన ముఖ్య కార్యదర్శిని ఆదేశించారని తెలిపారు. ముఖ్యమంత్రి గారి ముఖ్య పౌర సంబంధాల అధికారి, అయోధ్య రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో కొంత కాలయాపన జరిగిన విషయం వాస్తవమని, వారికి గౌరవప్రదంగా రావలసిన ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని అన్నారు, త్వరలోనే దీనిని పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ, ప్రత్యేక కమిషనర్, హనుమంతరావు మాట్లాడుతూ జర్నలిజం లో పుట్టి, పెరిగి వారి అవసరాల గురించి క్షణం క్షణం ఆలోచించే వ్యక్తి శ్రీనివాసరెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ గా రావడం జర్నలిస్టుల అదృష్టమని అన్నారు. సమాజంకోసం తపించే వ్యక్తి జర్నలిస్ట్ అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మానవీయ కథనాలు ఎన్నో రాసి ప్రభుత్వం దృష్టికి, సమాజం ఉన్న లోటుపాట్లను తెచ్చేవాడు జర్నలిస్టు, అట్టి సమాజసేవకుడికి సదుపాయాలు కల్పించడానికి, అధికారిగా తన బాధ్యతలు నిర్వర్తి స్తానని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సంపాదకులు రామచంద్ర మూర్తి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ఆంధ్రజ్యోతి సంపాదకులు, శ్రీనివాస్, సియాసత్ ఉర్దూ దిన పత్రిక సంపాదకులు, ఆమెర్ అలీ ఖాన్, అకాడమీ సెక్రటరీ, నాగులపల్లి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. యూనియన్ నాయకుడు విరాహత్ అలీ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహారించారు.

## స్నూకర్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత...

కోదాడ టౌన్ ఫిబ్రవరి 29 ( ప్రజాజ్యోతి)

కోదాడ పట్టణంలో స్నూకర్ టోర్నమెంట్ గురువారం నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో గెలిచిన విజేతలకు బహుమతులను స్నూకర్ పార్లర్



నిర్వాహకులు అబ్దుల్ మాలిక్ చేతుల మీదుగా అందజేశారు. టోర్నమెంట్లో మొదటి బహుమతి మ్యాగీ గోపి, రెండవ బహుమతి చింతల సీతారామరాజు గెలుపొందారు. మంచి క్రీడలను ప్రోత్సహిస్తూ మొదటి బహుమతి అందజేసిన దొరకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చౌడ హనుమంతరావు, రెండవ బహుమతి అందజేసిన దొరకుంట గద్దె నరేందర్ కు స్నూకర్ క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ నాయుడు, రచ్చ సుందర్ ,చిన్న గోపయ్య ,జావిద్, డిఆర్ రెడీమేడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర జిల్లా పెద్దలకు ఘన సన్మానం

రాజాపేట, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి )

బిజెపి పార్టీలో రాష్ట్ర, జిల్లా కార్యవర్గంలో ముఖ్యమైన పదవులకు నియమితులైన రాజపేట మండల పెద్దలకు గురువారం ఘనంగా



సత్కరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఊట్కూరు అశోక్ గౌడ్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన భూక్య శ్రీనివాసులు, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం అధ్యక్షులుగా నియమితులైన బుల్లెట్ మాధురి చంద్ర లను శాలువాలు, పూల మాల, ప్రత్యేక జ్ఞాపకాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్ధేశ్వర్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్ , 99వ బూత్ అధ్యక్షులు బిర్రు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణంలో జరుగుతున్నఅవకతవకలపైసమగ్ర విచారణ జరపాలి

### సిపిఎం పట్టణ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్

సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 29(ప్రజాజ్యోతి):

సూర్యాపేట పట్టణంలో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణం లో జరుగుతున్న నాసిరకం పనులపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్య తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వల్లపుదాసు



సాయికుమార్ డిమాండ్ చేశారు.గురువారం 9వ వార్డులో జరిగిన సిపిఎం శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో వేసిన సిసి రోడ్లు,తారు రోడ్లుల నిర్మాణం నాసిరకంగా చేపట్టారని విమర్శించారు.సరే అయిన పద్ధతులలో సిమెంటు,ఇసుక,కంకర వాడలేదన్నారు.రోడ్లు వేసి వారం రోజులు తిరగక ముందే రోడ్లు ఖరాబై పెచ్చులు ఊడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్ పై చర్య తీసుకొని అతని లైసెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సూర్యాపేట పట్టణంలో జరిగిన రోడ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ అధికారుల ద్వారా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యురాలు గండమల్ల భాగ్యమ్మ, శశిరేఖ,దొంతుల చంద్రయ్య,భాగ్యమ్మ, సైదమ్మ,ప్రమీల,జ్యోతి,బాచి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ వాటర్‌వార్

మొదటిపేజీ తరువాయి..

ఆయుధంగా చేసుకొని హస్తం పార్టీపై బిఆర్ఎస్ కౌంటర్ అటాక్ ప్రారంభించింది. ఇందులో భాగంగా మార్చి 1 నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బీఆర్ఎస్.. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది. శుక్రవారం ఏడు బస్సుల్లో 150 మంది నేతలు మేడిగడ్డకు వెళ్లనున్నారు. అదేరోజు సాయంత్రం మేడిగడ్డ వద్ద కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంను ప్రభుత్వం విఫల ప్రాజెక్ట్‌గా చూపే కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అంతేకాకుండా.. రాజకీయంగా కూడా సవాల్ విసురుతోంది.. అయితే, కాళేశ్వరంపై వచ్చిన విమర్శలకు సమాధానంగా బీఆర్ఎస్ చేపట్టిన మేడిగడ్డ పర్యటనకు కౌంటర్‌గా అధికారంలోని కాంగ్రెస్ పార్టీ మరో పర్యటనకు సిద్ధమైంది. పాలమూరు- రంగారెడ్డి పర్యటనకు పిలుపునిచ్చింది కాంగ్రెస్. రేపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటనకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. అక్కడ పర్యటించి.. ప్రెస్ మీట్ లు కూడా పెట్టనున్నారు. మేడిగడ్డ.. పాలమూరు రంగారెడ్డి.. ఇలా ఇటు బీఆర్ఎస్.. అటు కాంగ్రెస్.. ఇరు వర్గాలు ఒకే రోజు రెండు దారుల్లో ప్రాజెక్టుల బాట పట్టాయి. ఇరు పార్టీల నేతల మధ్య మాటలు అదే స్థాయిలో మంటలు రేపుతున్నాయి.. ఈ క్రమంలో మార్చ్ 1.. మరింత హీట్ ఖాయమని అర్థమవుతోంది. రేపు.. మాటల వార్.. మరింత తీవ్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందని .. రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఆసక్తికరంగా సాగిన పరిగి పురపాలక సంఘం బడ్జెట్ సమావేశం ...

పరిగి, ఫిబ్రవరి 29: (ప్రజా జ్యోతి)

వికారాబాద్ జిల్లా, పరిగి పురపాలక కార్యాలయంలో గురువారం పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అధ్యక్షతన 2024-2025 సంవత్సరమునకు బడ్జెట్, 2023 -2024 సవరణ బడ్జెట్ మరియు 2024- 25 సంవత్సరమునకు బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అంచనా అలాగే సవరించిన బడ్జెట్ వివరాలు..ప్రారంభ నిల్వ తేది 1 ఏప్రిల్ 2023 నాటికి రూ.49. 68 లక్షల ఉండగా, సంవత్సరము 2023-24 లో రూ. 513.50 లక్షల సాధారణ సవరణ ఆదాయం వస్తుందని అంచనా వేశారు. మొత్తం రూ. 563.18 లక్షలు కాగా, వ్యయం రూ. 490.36 లక్షల వుంటుందని, ఈ సంవత్సరము మార్చి 31 నిల్వ మొత్తం రూ. 72.82 లక్షల అని పేర్కొన్నారు. అదేవిధంగా సంవత్సరము 2024-25లో అంచనా సాధారణ ఆదాయం రూ. 616.35 లక్షలుగా, అంచనా ప్రారంభపు నిల్వతో కలిపి మొత్తం రూ. 689.17 లక్షలు అని తెలిపారు. సంవత్సరములో 2024-25 లో సాధారణ అంచనా వ్యయము రూ.685. 56, మార్చి 31 2025 నాటికి ఉండబడు సాధారణ అంచనా మిగులు బడ్జెట్ రూ.3.61 లక్షలు. సంవత్సరము 2024-25 లో అంచనా ప్రభుత్వం నుండి వచ్చు క్యాపిటల్ ఆదాయం రూ. 997.59 లక్షలు. అలాగే సంవత్సరము 2023- 24 లో అంచనా క్యాపిటల్ 997.59 లక్షల ప్రకారము తయారు చేయబడిన 2024-24 సంవత్సరపు బడ్జెట్ అంచనాలు అలాగే 2023-24 సంవత్సరపు సవరణ బడ్జెట్ అంచనా అంశమును కౌన్సిల్ సభ్యుల ముందు ఆమోదం కొరకు సమర్పించారు. ఈ




కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటయ్య, వైస్ చైర్ పర్సన్ కల్లు ప్రసన్న లక్ష్మీ, కౌన్సిలర్స్ వాసియా తబస్సుమ్ మౌలానా, అర్చన రవి కుమార్, బొంబాయి నాగేశ్వర్, తంగడపల్లి వెంకటేష్, గొల్ల రాములమ్మ, ఎదిరే కృష్ణ, ఖాజా బరోద్దీన్ ( మునీర్ ), ఎర్రగడ్డ పల్లి అనసూయ కృష్ణ, సమీనా బేగం మీర్ తహెర్ అలీ, కో ఆప్షన్ సభ్యులు ముకుంద శేఖర్, ముజామిల్, పురపాలక అధికారులు సంపత్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 4 నుంచి తెలంగాణలో ప్రధాని ఎన్నికల శంఖారావం

ఉత్తర తెలంగాణ బ్యూరో చీఫ్ బంగ్లా రాజశేఖర్
ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 29

రాష్ట్రంలో బిజెపి అగ్రనేతలు వరుస ఎన్నికల పర్యటనలు సిద్ధమవుతున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో డబుల్ డిజిట్ ఎంపి సీట్లు లక్ష్యంగా ముందుస్తు ప్రచారానికి నడుం బిగించారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ కంటే ముందుగా ప్రచారం చేపట్టి ప్రజలను ఆకట్టుకునేందుకు ఆపార్టీ నేతలు వ్యూహాలు రచిస్తు న్నారు. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందు



ఆదిలాబాద్, సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన సభలకు ప్రధాని మోడీ హాజరై ఎన్నికల ప్రచారం ప్రారంభించ నున్నారు. మార్చి 4, 5 తేదీల్లో బహిరంగసభలతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని పార్టీ సీనియర్లు వెల్లడించారు. వచ్చే నెల 4న హైదరా బాద్‌లో అమిత్ షా లోక్ సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్న సభ రద్దు అయినట్లు చెప్పారు.

ప్రధాని మోడీ షెడ్యూల్

**4వ తేదీన అదిలాబాద్, 5వ తేదీన సంగారెడ్డిలో పర్యటన**
**4వ తేదీ ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు అదిలాబాద్ లో పలు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ లకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం.**
**ఉదయం 11.15 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అదిలాబా ద్‌లో బహిరంగ సభ**
**రాత్రి హైదరాబాద్ రాజ్ భవన్‌లో బస.**
**5వ తేదీన సంగారెడ్డిలో**
**ఉదయం 10 గంటలకు రాజ్ భవన్ నుండి బయలు దేరనున్న మోడీ**
**ఉదయం 10. 45 నుండి 11.15 వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**
**ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 12.15 వరకు బహిరంగ సభ తరువాత ఒడిషాకు వెళ్లనున్న మోడీ**

## తెలంగాణలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి..

మార్చి 4వ తేదీ నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు అన్ లైన్ లో స్వీకరిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 చోట్ల ఆన్ లైన్ లో డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష తేదీలను త్వరలో ప్రభుత్వం ప్రకటించనుంది. అభ్యర్థుల వయోపరిమితిని 18 ఏళ్ల నుంచి 46గా నిర్ధారించారు. కాగా గతేడాది సెప్టెంబరు 6న 5 వేల 89 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటనను ఫిబ్రవరి 28 బుధవారం రాత్రి రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా పోస్టులను అదనంగా పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది. వీటిల్లో గత కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన 5,089 పోస్టులు కూడా ఉన్నాయి. ఈ పోస్టులకు అదనంగా 4,957 టీచర్ పోస్టులు, మరో 1, 016 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు కలిపి మొత్తం 11, 062 పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీచేసింది. డీఎస్ డీఎస్సీ-2024 ఆన్‌లైన్ దరఖాస్తు పక్రియ మార్చి 4 నుంచి ప్రారంభంకానుంది. ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అభ్యర్థులు దరఖాస్తు ఫీజు కింద రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచిన నేపథ్యంలో 46 సంవత్సరాల వయసు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే పరీక్షల తేదీలను ప్రభుత్వం ఇంకా వెల్లడించలేదు. త్వరలోనే తెలియజేస్తామని ప్రకటించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. గతేడాది సెప్టెంబరు 6న 5,089 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటన రద్దుకు ప్రభుత్వం ఫిబ్రవరి 28న రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. పాతపోస్టులకు కొత్తగా ఖాళీలను జతచేస్తూ తాజాగా కొత్త నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే పాత దరఖాస్తులు చెల్లుబాటులో ఉంటాయని.. కొత్త డీఎస్సీకి వాటిని పరిగణనలోనికి తీసుకుంటామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇప్పటిచే ప్రకటించారు. అంటే పాత అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. గతేడాది విడుదల చేసిన డీఎస్సీకి 1.77 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించారు. గత దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొనేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. అప్పట్లో దరఖాస్తు చేసుకున్న వారు తాజాగా మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. మే నెలలో డీఎస్సీ రాత పరీక్షలను కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించే అవకాశం ఉన్నది. మొత్తం 10 రోజుల పాటు ఈ పరీక్షలు జరుగుతాయి. ఒకే అభ్యర్థి సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్‌లో గణితం, ఫిజిక్స్ వంటి వివిధ సబ్జెక్టులకు పోటీపడనున్న నేపథ్యంలో పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్‌పై భారీగా ఆశలు పెట్టుకున్నారు. దాదాపు 4 లక్షల మంది ఇప్పటికే ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉత్తీర్ణులయ్యారు. వాళ్లంతా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రశ్నపత్రాలు మొదలుకొని ఫలితాల వరకూ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఇందులో భాగంగా సాఫ్ట్‌వేర్ రూపకల్పనపై మరింతగా దృష్టి పెట్టారు. పాస్‌వర్డ్స్, ఆన్‌లైన్ వ్యవస్థ భద్రతాంశాలను ఉన్నతాధికారులు సమీక్షించారు. సాంకేతిక విభాగంలో ప్రైవేటు సంస్థల పాత్ర ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు విద్యాశాఖ సిబ్బందిని ఆదేశించారు. కీలకపాత్ర పోషించే అధికారులు ప్రతి అంశాన్నీ పరిశీలించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి.

## ఆరుగురు క్రాస్ ఓటింగ్ ఎమ్మెల్యేలపై చర్య

### అనర్హత వేటువేసిన హిమాచల్ స్పీకర్

సిమ్లా,ఫిబ్రవరి29: హిమాచల్ ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడింది. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పథానియా వారిని ఎమ్మెల్యే సభ్యత్వాల నుంచి తొలగించారు. కాంగ్రెస్ తరపున గెలిచి పార్టీ ఫిరాయింపులకు పాల్పడినం దున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. భాజపాకు అనుకూలంగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఈ ఎమ్మెల్యేలు తిరుగుబావుటా ఎగురవేయడంతో స్పీకర్ ఈ చర్య తీసుకున్నారు. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో మొత్తం 15 రాజ్యసభ స్థానాలకు మంగళవారం రాజ్యసభ ఎన్నికల ఓటింగ్ జరిగిన విషయం తెలిసిందే. హిమాచల్‌లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటంతో ఆ పార్టీ అభ్యర్థికి భాజపా అభ్యర్థికి సరిసమానంగా ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ వేయగా భాజపా అభ్యర్థిని విజయం వరించింది. ఈ క్రమంలోనే మంత్రి విక్రమాదిత్య సింగ్ రాజీనామా చేయడం హస్తం పార్టీకి తలపోటుగా మారింది. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు భాజపా ప్రతినిధివర్గం గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కలిసినట్లు సమాచారం. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఆందోళనకు దిగిన 15 మంది భాజపా ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై తాజాగా అనర్హత వేటు విధించారు.

## కొత్తగా 90లక్షల మందికి పీఎం కిసాన్ లబ్ది

మొదటిపేజీ తరువాయి..



వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా గత మూడున్నర నెలల్లో ఈ లబ్ధిదారులు కొత్తగా పథకంలో భాగమైనట్లు తెలిపింది. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో గతేడాది నవంబర్ 15న వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్రకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 2.60 లక్షల గ్రామ పంచాయతీల పరిధిలో 90 లక్షల మంది కొత్త లబ్ధిదారులు చేరినట్లు కేంద్రం తెలిపింది. 2019 ఫిబ్రవరి 2న కేంద్ర ప్రభుత్వం పీఎం-కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఏటా రూ.6వేలు చొప్పున మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. 16వ విడత నిధులను ప్రధాని మోడీ ఇటీవల విడుదల చేశారు. 11 కోట్ల మంది ఖాతాల్లో ఈ నగదు జమైంది. పథకం ప్రారంభం అయినప్పటినుంచి ఇప్పటివరకు రూ.3 లక్షల కోట్ల నగదు పంపిణీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఇకపోతే ఈ కిసాన్ మిత్ర ఇప్పుడు ఇంగ్లీష్, హిందీ, ఒడియా, తమిళం, బంగ్లా, మలయాళం, గుజరాతీ, పంజాబీ, తెలుగు, మరాఠీ వంటి 10 భాషల్లో అందుబాటులో ఉంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967